PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం | కొత్త సీరియల్స్‌తో వ్యంగ్య చిత్రాలతో తాజాసినివార్తలతో వెలువడుచున్నది. | తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No. H/HD 231—Licenced to Post Without Prepayment. — హైదరాబాదు — శుక్రవారం — 11-6-1982 — సంపుటం: 65 — సంచిక: 70 — పుటలు: 8 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

రాష్ట్రపతి ఎన్నిక

ప్రతిపక్షాల సూచనను కాంగ్రెస్-ఐ తిరస్కృతి

న్యూఢిల్లీ, జూన్ 10:

అన్ని పార్టీలకూ ఆమోద యోగ్యుడైన వ్యక్తిని రాష్ట్రపతిగా ఎన్నుకోవాలంటూ ప్రతిపక్షాలు చేసిన ప్రతిపాదనను కాంగ్రెస్ (ఐ) ఒప్పుకునే అవకాశాలేదు.

ఏకాభిప్రాయంతో ఒక అభ్యర్థిని ఎంపిక చేయడం సాధ్యపడే పనికాదని ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కె. మూప్పనార్ తెలియజేశారు.

ఏకాభిప్రాయం ద్వారా ఎంపిక చేయదగినంత గొప్ప వ్యక్తి ఎవరూ తనకు కనిపించడంలేదని ఆయన అన్నారు.

ఇది ఇలా వుండగా రాష్ట్రపతి పదవికి పోటీచేసే ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు అనే విషయంపై కేంద్ర వాయుకూల సంప్రదింపులు ప్రారంభించారు.

రాష్ట్రపతి ఎన్నిక వచ్చే నెలలో జరుగుతుంది.

పార్టీ అభ్యర్థిగురించి నిర్ణయించడానికి కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ బోర్డు వచ్చే వారంలో సమావేశమవుతుంది.

ఇది ఇలా వుండగా రాష్ట్రపతి ఎన్నికకు నామినేషన్‌లు స్వీకరించేతేదీ బుధవారంనాడు ప్రారంభమైంది. గురువారంనాడు బీహార్‌లోని కతిహారుకు చెందిన డా. జె. పి. నెహ్రూత్ నామినేషన్‌ను రిటర్నింగ్ ఆఫీసరుకుఇచ్చారు. అయితే ఆయన నిబంధనలేవీ బొత్తిగా పాటించక పోవడంతో నామినేషన్ త్రోసిపుచ్చారు. డా. నెహ్రూత్ కట్టవలసిన 2500 రూపాయల డిపాజిట్టు కట్టలేదు. తాను తన పార్లమెంటరీ వియోజక వర్గంలో వోటర్ని రజుతు చేసుకునే పత్రాన్ని దాఖలు చేయలేదు.

ఆయన పేరును 10 మంది పార్లమెంటు సభ్యులో తాన సభ్యులో ప్రతిపాదించలేదు. బలపరచనూ లేదు. ఏ నిబంధనా పాటించని ఈనామినేషన్‌కు రిటర్నింగ్ అధికారి తక్షణం త్రోసిపుచ్చారు.

బుధవారంనాడు గ్వాలియర్‌కు చెందిన మరో అభ్యర్థి నామినేషన్ చేశారు.

నామినేషన్ల దాఖలుకు ఈ నెల 23 వ తేదీ ఆఖరురోజు. అవసరమైతే పోలింగ్ జూలై 12 న జరుగుతుంది.

శ్రీ సంజీవరెడ్డి ఐదేళ్ళ పదవీకాలం జూలై 24 న ముగుస్తుంది.

భజన్‌లాల్‌పై పోరాటానికి 8 పార్టీల సంఘర్ష సమితి

న్యూఢిల్లీ, జూన్ 10:

హర్యానాలో భజన్‌లాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమ నిర్మాణానికి ఎనిమిది ప్రతిపక్ష పార్టీలు "సంఘర్ష సమితి" ఏర్పాటు చేశాయి. 23 మంది సభ్యులున్న ఈ సమితిలో లోక్‌దళ్ నాయకులు శ్రీ దేవీలాల్, బి. జె. పి. నాయకుడు శ్రీ మంగళ్‌సేన్, జనతా పార్టీ నాయకురాలు శ్రీమతి సుశీలా స్వరాజ్, కాంగ్రెస్(జె) నాయకుడు శ్రీ మహరాజ్ సింగ్, కాంగ్రెస్ (యస్), శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటి, సి. పి. ఐ., సి. పి. ఐ. (యం) నాయకులు వున్నారు.

కులతత్వం రెచ్చగొట్టి, హింసాకాండ వ్యాప్తికి లోక్‌దళ్ ప్రయత్నిస్తున్నదని దేవీలాల్ తమ ప్రభుత్వం సహించబోదని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భజన్‌లాల్ న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ స్పష్టం చేశారు.

రాష్ట్ర అసెంబ్లీ సమావేశం తొలి రోజున చండీఘర్‌లో శాంతి భద్రతల రక్షణకు అదనపు దళాలు కావాలని కేంద్ర హోం మంత్రిని కోరామని, ఆయన అందుకు అంగీకరించారని శ్రీ భజన్‌లాల్ తెలిపారు. ఈ నెల ఆఖరు వారంలో అసెంబ్లీ సమావేశం జరుగుతుందని ఆయన చెప్పారు.

తగ్రలు, ఈటెలు, లాఠీలు అన్ని రకాల ఆయుధాలతో అసెంబ్లీకి రావలసిందిగా లోక్‌దళ్ నాయకుడు శ్రీ దేవీలాల్ తన అనుచరులను కోరారని, హింసాకాండ ప్రజ్వలనానికి తాము సహించబోమని శ్రీ భజన్‌లాల్ అన్నారు.

కులతత్వంలో తమకు నమ్మకం లేదని, తమ మంత్రివర్గంలో అరుగురు జాట్ మంత్రులున్నారని ఆయన చెప్పారు.

పార్టీల బలాబలాలు అసెంబ్లీలోనే తేలతాయనికూడా ఆయన అన్నారు.

కర్నాటకలో వర్షం: 15 మంది మృతి

మంగుళూరు, జూన్ 10:

దక్షిణ కన్నడ జిల్లాలో నిన్న రాత్రి భారీ వర్షాలు కురిసి అకస్మాత్తుగా వరదలు రావడంతో కనీసం 15 గురు మరణించినట్లు ఇక్కడికి అందిన అధికార వర్తమానం తెల్పుతున్నది.

మరికొందరు నీళ్ళలో కొట్టుకుపోయి ఉండవచ్చు నని కుంటున్నారు.

ఉడిపి లోను చుట్టుపక్కల భారీ వర్షాలకు కనీసం 50 ఇళ్ళు కూలిపోయాయి.

మాల్పే చేపల రేవు సమీపంలోని కొడవూరు, ప్రాంతంలో ఒకహరిజన మహిళ, ఆమె ఇద్దరు పిల్లల శవాలు కనబడ్డాయి. ఉడిపి పట్టణంలోని కల్యాంకా ప్రాంతంలో ఒక ముస్లిమ్ కుటుంబానికి చెందిన నలుగురి శవాలు దొరికాయి.

ఒరిస్సా తుఫాను

కటక్, పూరి జిల్లాలలో మంగళవారం 68 శవాలు దొరకడంతో క్రిందటివారం ఒరిస్సాలో తుఫాను తాకిడికి మరణించిన వారి సంఖ్య 250 కి పెరిగినట్లు ఇక్కడి అధికార వర్గాలు తెల్పాయి. ఒక్క కటక్ జిల్లాలోనే 207 మంది మరణించారు.

జనతా అధ్యక్ష పదవినుంచి రాజీనామాకు శేఖర్ సంసిద్ధత

న్యూఢిల్లీ, జూన్ 10:

జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ పార్టీ పేలుకోరి రాజీనామా చేయడానికి తమ సంసిద్ధత వ్యక్తం చేశారు. పార్టీ వ్యవహారాలు పడుతున్న తీరువల్ల ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. పార్టీ జాతీయ కార్యవర్గం శుక్రవారం ఇక్కడ సమావేశం కాబోతోంది.

అయితే కార్యవర్గ సభ్యులు చాలా మందికి శ్రీ చంద్రశేఖర్ రాజీనామా చేయడం ఇష్టం లేదని పార్టీ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. వచ్చే సంవత్సరారంభంలో మరికొన్ని రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఆయన అలా చేయడం మంచిదికాదనివారు భావిస్తున్నారన్నారు.

వారు శ్రీ చంద్రశేఖరిని కలిసి తమ ఈభావాన్ని అప్పుడే తెలియచేశారు కూడా. శ్రీ చంద్రశేఖర్ రాజీనామా చేయాలని పార్టీ సభ్యులెవరూ కోరనేలేదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణహెగ్డే అన్నారు.

శ్రీ చంద్రశేఖర్‌కు వివరీతంగా బాధ కలిగించిన విషయాలు రెండు ప్రతిపక్షాలను కూడగట్టడానికి ఆయన పూనుకోవడం, హరియాణా ఎన్నికలకు సంబంధించి శ్రీ శేఖర్ శ్రీ దేవీలాల్‌పై ఆశ పెట్టుకున్నారు. అయితే శ్రీ దేవీలాల్ ఆఖరు క్షణంలో ప్లేటు ఫిరాయించి లోక్‌దళ్‌లో తిరిగి చేరారు. లోక్‌దళ్-బి. జె. పి. పొత్తుతో పోటీకి దిగింది. అందులో చండీఘర్ సదస్సు విఫలం అయింది. ఈ వైఫల్యానికి పూర్తి బాధ్యతను తానే స్వీకరించాలని శ్రీ చంద్రశేఖర్ అనుకుంటున్నారు.

ఇటీవల మిని సార్వత్రిక ఎన్నికలలో కొన్ని రాష్ట్ర పార్టీలు పార్టీ పార్లమెంటరీ బోర్డు నిరయాలను ధిక్కరించటం కూడా శ్రీ చంద్రశేఖర్‌కు చాల బాధ కలిగించింది. ఉదాహరణకు చెప్పాలంటే పశ్చిమ బెంగాల్ జనతా విభాగం పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆదేశాలను ధిక్కరించి ఇందిరా కాంగ్రెస్‌తో పొత్తుకు విఫలయత్నం చేయటం.

ఈ పరిస్థితులలో ఎన్నికల్లో పార్టీ వైఫల్యాలను గురించి కొన్ని పత్రికలు చేసిన విమర్శలు శ్రీ చంద్రశేఖర్‌కు బాధ కలిగించాయని, అందువల్ల రాజీనామా చేయటం మంచిదేమోనన్న అభిప్రాయాన్ని ఆయన బహిరంగంగా వ్యక్తం చేశారే కాని యింకా ఒక నిర్ణయానికి రాలేదనీ పార్టీ ప్రతినిధి పత్రికలవారికి వివరించారు.

ఇదిలావుండగా జనతా పార్టీ ప్రముఖ నాయకుడు, మాజీ ప్రధానమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ యిక్కడికి వచ్చారు. శ్రీ చంద్రశేఖర్ అయనను కలుసుకున్నారు. వారు ఏమి మాటాడిందీ యిదమిద్ధంగా తెలియరాలేదు.

రెండు రోజులపాటు జరిగే పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం యిటీవల మినీ సార్వత్రిక ఎన్నికలలో పార్టీకి ఎదురైన తీవ్ర నష్టాలను గురించి సమీక్షించగలదు. ఎన్నికల అనంతరం సంభవించిన పరిణామాలను కూడ సమీక్షించగలదు.

ప్రతిపక్షాల మధ్య సమైక్యతను సాధించటానికి జరిగిన ప్రయత్నం ఎలాగూ విఫలమైంది కాబట్టి పార్టీని అట్టడుగు నాయి మండీ పటిష్టం చేసే కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత యివ్వ వలగలదని అనుకుంటున్నారు.

పదుగురి అభిప్రాయాన్నిబట్టి రాష్ట్రపతి పదవికి అభ్యర్థిని ఎంపికచేయాలనే ప్రతిపక్షాల డిమాండ్ విషయంలో పాలక పక్షం అనుకూల వైఖరిని వ్యక్తంచేయక పోతే ఎన్నికలో పాల్గొనటంవల ప్రయోజనం పుట్టుందా అన్న విషయాన్నికూడా చండీఘర్ సదస్సు నిర్ణయించగలదు.

సెన్సార్ బోర్డు బహిష్కరణ ప్రారంభం

మద్రాసు, జూన్ 10:

దక్షిణ భారత చలనచిత్ర నాణ్యత పండితశాఖ ఇక్కడి ప్రాంతీయ సెన్సార్ బోర్డును బహిష్కరించే కార్యక్రమాన్ని ప్రారంభించాయి. సెన్సార్ నిబంధనలు అనుకూలం చాలా కఠినంగా జరుగుతున్నందుకు, కొందరి విషయంలో ఒక పద్ధతి, మరికొందరి విషయంలో మరో పద్ధతి అనుసరిస్తున్నందుకు నిరసనగా ఈ బహిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

గురువారంనాడు ఏ చిత్రాన్నీ సెన్సార్ కోసం పంపరాదన్న పిలుపు ఇచ్చిన తీర్పుపై మహారాష్ట్ర ప్రభుత్వం, శ్రీ అంతూలే పెట్టుకున్న అప్పీలును డివిజన్ బెంచి త్రోసిపుచ్చింది. ముఖ్యమంత్రితోనే శ్రీ అంతూలే తాను ఏర్పాటు చేసిన ట్రస్టులకు విరాళాలిచ్చిన కవనాలు కిడ్నీ సంహరించుకోమని కోరినట్లు చెప్పారు.

అయితే గురువారంనాడు బాలల చలనచిత్ర సంఘం నిమాలు, విదేశ సినిమాలు కొన్నింటిని చూసినట్లు సెన్సార్ బోర్డు వర్గాలు తెలిపాయి. ఒక చిత్ర నిర్మాత దరిభాన్ను ఇచ్చినట్లుకూడా చెప్పారు. మరో నిర్మాత ప్రింటులను ఇచ్చారని ఈ వర్గాలు తెలియజేశాయి.

ఇది ఇలా వుండగా ఈ సమస్య పరిష్కారానికి తమిళనాడు సమాచార మంత్రి శ్రీ ఆర్. ఎం. వీరప్పన్ శుక్రవారంనాడొక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఇంగ్లాండ్ 278/6

లండన్, జూన్ 10:

ఇక్కడి లార్డ్స్ క్రికెట్ మైదానంలో భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య నేడు ప్రారంభమైన మొదటి క్రికెట్ టెస్ట్‌లో నేడు ఆట ముగిసే సమయానికి, ఇంగ్లండ్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 278 పరుగులు చేసింది.

టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లండ్ జట్టు కేవలం 37 పరుగులకే 3 వికెట్లు నష్టపోయింది. కాని ఆ తరువాత వచ్చిన బాతం, గొవర్‌లు విలకడగా ఆడి లంచ్ సమయానికి ఇంగ్లండ్ జట్టు స్కోరును మూడు వికెట్ల నష్టానికి 92 పరుగులకు పెంచారు.

ఇంగండ్ జట్టులో బాబ్‌విల్లిస్, టామ్‌కుక్, క్రిస్‌టవరే, అలనలాంబ్, డేవిడ్‌గోవర్, డెరెక్‌రందర్, ఇయాన్ బోతం, ఫిలిప్‌ఎడ్మండ్, డెరెక్‌ఫ్రెంగ్లీ, జాక్ కేలర్, పారీ అలాట్‌లు ఆడుతున్నారు.

భారత జట్టులో సునీల్ గవాస్కర్, గుండప్పా విశ్వనాథ్, యశ్‌పాల్ శర్మ, కపిల్ దేవ్, అశోక్ మల్హోత్రా, కిర్మాని, మదన్ లాల్, రవి శాస్త్రి, దిలీప్‌దోషి ఆడుతున్నారు.

ఇంగ్లండ్ జట్టులో కుక్ 4 పరుగులు, టపర్ 4 పరుగులు, లాంచ్ 9 పరుగులు, గోవర్ 37 పరుగులు, బాతం 67 పరుగులు, ఫ్రెంగ్లీ 7 పరుగులు చేసి ఆవుటయ్యారు. ఆట ముగిసే సమయానికి రందర్ 84 పరుగులతోను, ఎడ్మండ్ 59 పరుగులతోను ఆడుతున్నారు.

భారత జట్టులో కపిల్‌దేవ్ 4 వికెట్లు, మదన్‌లాల్, దిలీప్‌దోషిలు చెరి ఒక వికెట్టు నష్టపోయారు.



ప్రజల బాగోగులు తెలుసుకోడానికి మనం ప్రజల దగ్గరకి వెళ్ళక్కర్లేదు - కష్టాలుంటే చెప్పుకోడానికి వాళ్ళే మన దగ్గరకొస్తారు!

బొంబాయి హైకోర్టు తీర్పు

అంతూలే సిమెంట్ కుంభకోణం నిజమే

బొంబాయి, జూన్ 10

మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎ. ఆర్. అంతూలే సిమెంటు కేటాయింపులో ఏయిమ విధి-ధినలను అతిక్రమించారంటూ బొంబాయి హైకోర్టు డివిజను బెంచి తీర్పు ఇచ్చింది.

జనవరి 12వ తేదీన హైకోర్టున్యాయమూర్తి శ్రీ లెంటిన్ ఇచ్చిన తీర్పుపై మహారాష్ట్ర ప్రభుత్వం, శ్రీ అంతూలే పెట్టుకున్న అప్పీలును డివిజన్ బెంచి త్రోసిపుచ్చింది. ముఖ్యమంత్రితోనే శ్రీ అంతూలే తాను ఏర్పాటు చేసిన ట్రస్టులకు విరాళాలిచ్చిన కవనాలు కిడ్నీ సంహరించుకోమని కోరినట్లు చెప్పారు.

అయితే గురువారంనాడు బాలల చలనచిత్ర సంఘం నిమాలు, విదేశ సినిమాలు కొన్నింటిని చూసినట్లు సెన్సార్ బోర్డు వర్గాలు తెలిపాయి. ఒక చిత్ర నిర్మాత దరిభాన్ను ఇచ్చినట్లుకూడా చెప్పారు. మరో నిర్మాత ప్రింటులను ఇచ్చారని ఈ వర్గాలు తెలియజేశాయి.

ఇది ఇలా వుండగా ఈ సమస్య పరిష్కారానికి తమిళనాడు సమాచార మంత్రి శ్రీ ఆర్. ఎం. వీరప్పన్ శుక్రవారంనాడొక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

వారికి అనుకూలంగా తన ఇష్టంవచ్చినట్లు నిరంకుశంగా సిమెంటు కేటాయించినట్లు శ్రీ లెంటన్ తన తీర్పులో పేర్కొన్నారు.

ఆ వెంటనే శ్రీ అంతూలే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు.

న్యాయమూర్తులు శ్రీ ఎస్. కె. దేశాయ్, శ్రీ బి. జె. రెనె ఈ అప్పీలును విచారించారు. వారు వేర్వేరుగా తీర్పు ఇచ్చినప్పటికీ శ్రీ అంతూలే నిబంధనలను అతిక్రమించారని, తన అధికారహోదాను దుర్వినియోగం చేశారని ఉభయులు స్థూలంగా ఏకాభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

శ్రీమతి దుర్గాబాయి గోరె, శ్రీ బి. సామంత్ తదితర ప్రతిపక్ష నాయకులు శ్రీ అంతూలేపై కేసు పెట్టారు. జనవరి 1వ తేదీన న్యాయమూర్తి శ్రీ లెంటన్ తీర్పు ఇస్తూ ముఖ్యమంత్రి హోదాలో శ్రీ అంతూలే ట్రస్టులు కిట్టేవారికి సిమెంటు కేటాయించడానికి, వారు ఆయన ట్రస్టులకు ఇచ్చిన విరాళాలకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సంబంధం ఉన్నట్లు ఋజువైందని పేర్కొన్నారు.

సిరియాకు తీవ్ర నష్టం

టీరూట్, జూన్ 10:

ఇస్రాయిలీ విమానాలు టీరూట్ నగరంపై బాంబుల దాడులు జరిపాయి.

మరో 8 సిరియన్ మిగ్ విమానాలను కూల్చివేశాయి.

యుద్ధం 5వ రోజు గురువారంనాడు సిరియా, ఇస్రాయిలీ దళాల మధ్య తీవ్ర సంగ్రామం జరిగింది. ఇస్రాయిలీ దళాలు క్రమక్రమంగా ముందుకు సాగుతున్నాయి.

ఇది ఇలా వుండగా యుద్ధాన్ని ఆపవలసిందిగా కోరుతూ ఇస్రాయిల్ ప్రధాని మెనకెం బెగిన్‌కు అమెరికా అధ్యక్షుడు రీగన్ ఒక అత్యవసర సందేశాన్ని పంపారు. అమెరికా విదేశాంగ మంత్రి అలెగ్జాండర్ హేగ్ రేపు బెరూనలెం వెళుతున్నారు. ఇస్రాయిల్ విమానాలు టీరూట్ అంతర్జాతీయ విమానాశ్రయం మీద దాడి చేశాయని, జనం వుండే ప్రాంతాలపై, ముఖ్యంగా ముస్లింలు వుండే ప్రాంతాలపై బాంబులు వేసినట్లు ప్రభుత్వ యాజమాన్యంలోని టీరూట్ రేడియో తెలిపింది.

ఆరబ్ విశ్వ విద్యాలయం పైన, పాలస్తీనా శరణార్థి శిబిరాలపైన దాడి చేయడం ఇస్రాయిలీ వారు ప్రధాన లక్ష్యంగా పెటుకున్నట్లు కనిపిస్తోందని ఈ రేడియో ప్రకటన తెలిపింది.

సిరియా హెలికాప్టర్ ఒకదానిని కూడా ఇస్రాయిల్ విమానాలు కూల్చివేశాయి. బుధవారంనాడు మొత్తం 29 సిరియా విమానాలు కూల్చినట్టు ఇస్రాయిలీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ యుద్ధంలో గాయపడిన పాలస్తీనా విమోచన సంఘం వారికి భారత దేశం మందులు వైద్య పరికరాలు పంపిస్తోంది, ప్రధాని శ్రీమతి గాంధీ ఆదేశంపై ఈ పథకం అందినేన్నవారు. వ్యవధదంగా వైద్య బృందాలలో పేరుమని ప్రభుత్వం ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది.

వర్తనము, దాక్టరను ఇతర సిబ్బందిని పంపిస్తారని భారత ఆరోగ్య శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

టీరూట్‌ను ఆక్రమించుకోదలచుకున్నట్లు తెలిపే కరపత్రాలను కూడా ఇస్రాయిల్ విమానాలు టీరూట్‌లో వదలేశాయి. ఇస్రాయిల్ దళాలు బుధవారం రాత్రికి టీరూట్ నగరం నుంచి 13 కిలోమీటర్ల దూరంలో వున్నాయి.

అన్ని కౌంటర్లలో బస్ టికెట్లు

హైదరాబాదు, జూన్ 10:

నగరంలో విద్యార్థులకు ఇస్తే జనరల్ బస్ టికెట్‌లు గతంలోవలె బస్ పాస్ కౌంటర్‌నుంచయినా తీసుకోవచ్చునని ఆర్. టి. సి. యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

కోటి, సికిందరాబాద్ సేషన్ బస్ పాస్ కౌంటర్‌లో మాత్రమే విద్యార్థులకు జనరల్ టికెట్లు ఇస్తారని ఇంతకుముందు ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్(ఐ) నిర్వహిస్తున్న గ్రామీణ క్రీడోత్సవాలను ముఖ్యమంత్రి శ్రీ భవనంవెంకట్రాం గురువారంనాడు హైదరాబాదులోని లాల్‌బహదూర్ స్టేడియంలో ప్రారంభించినప్పటి దృశ్యం. (వార్త 6 వ పేజీలో)

బ్రిటన్‌కు బారీ నష్టాలు

లండన్, జూన్ 10:

ఫాక్‌లాండ్స్‌లో బ్రిటిష్ సేనలను రక్షిస్తున్న రెండు యుద్ధనౌకలు ఆర్జెంటినా విమానదాడులకు గురై కాలిపోవడంలో వాటిని సైనికులు వదిలేశారు. బ్రిటిష్ వర్గాలు ఈ సంగతి తెలియచేశారు.

మరోదాడిలో మరోవడివ ము ని గిపోయింది. దాని సిబ్బంది కనిపించడంలేదని వారు చెప్పారు ఈ వార్తల గురించి వ్యాఖ్యానించడానికి రక్షణశాఖ నిరాకరించింది.

సర్‌గర్‌హార్డ్. సర్ ట్రిస్ట్రామ్ అనే ఆ రెండు ఓడలు పోర్టుస్టాన్లీవద్దనున్న అర్జెంటినాస్థావరాలకు 25 కిలోమీటర్ల దూరంలో వేసిన లంగరు దింపుతుండగా విమానదాడులకు గురైనాయి. ఆ దాడిలో చాలామంది మరణించడమో, గాయపడడమో జరిగింది. అయితే రక్షణశాఖ వివరాలేవీ బయటపెట్టడంలేదు. సర్‌గర్‌హార్డ్ అనే ఓడపై సైనికులందరే భాగం దెబ్బతినడమేగాక, ఇంధనం టాంకు పేలిపోయింది. సర్ ట్రిస్ట్రామ్ రాకెట్ దెబ్బకు గురైంది అని ఆ విలేఖరులు తెలిపారు.

బ్రిటిష్‌సేనలతో 8 గంటలు సాగిన పిరంగియుద్ధంలో బ్రిటిష్‌బాటరీలన్నీ దెబ్బతిన్నాయని అర్జెంటినా సైనికాధికారివర్గం వ్యాఖ్యానించింది. బుధవారం మధ్యాహ్నం 11 మధ్య ఆ బాటరీలు ఎనిచేయడం మానేశాయన్నారు. అయితే ఈ పోరాటం ఎక్కడ జరిగిందీ వారు తెలియచేయలేదు.

మౌంట్‌కెంట్ ప్రాంతంలోని బ్రిటిష్ దళాలు హెలికాప్టర్లు ఈ పిరంగుల దాడికి దెబ్బతిన్నాయి.

అర్జెంటినా సైనికులపై జరిపిన దాడిలో రాకెట్ దెబ్బకు గురై రెండు బ్రిటిష్ హారియర్ జెట్లు నష్టమైనాయని అర్జెంటినా వెల్లడించింది.

ఫాక్‌లాండ్స్‌లో తిష్ట: బ్రిటన్ వ్యూహం

లండన్, జూన్ 10:

ఫాక్‌లాండ్స్‌ను అర్జెంటినానుంచి తిరిగి స్వాధీనంచేసుకున్న తర్వాత తగినంత సైన్యాన్ని బ్రిటన్ ఫాక్‌లాండ్స్‌లో ఉంచగలదని ప్రధాని మార్గరెట్ థాచర్ చెప్పారు.

అమెరికా టి. వి. సంస్థకు మూడింటికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ సంగతి గత రాత్రి వెల్లడించారు. ఫాక్‌లాండ్స్ రాజధాని పోర్టుస్టాన్లీ యుద్ధానంతరం బ్రిటన్ కు దక్కే అర్జెంటినా వైఖరి విషయంలోను, అక్కడ సైన్యాన్ని నిలపడంలోను అమెరికా సహాయం తమకు లభించగలదన్నారు. అక్కడ సమితి శాంతిదళాన్ని నిలిపే విషయంకూడా ఆలోచనలో ఉందని శ్రీమతి థాచర్ అన్నారు. ఆదీవుల రక్షణను బ్రిటన్ పెద్ద మొత్తాలే ఖర్చుచేయాల్సి ఉంటుందని చెప్పారు.

పోర్టు స్టాన్లీ వద్ద విమానాశ్రయాన్ని పెద్ద పెద్ద భారీ విమానాలు వచ్చిపోవడానికి వీలుగా విస్తరించాల్సి ఉంటుందని చెప్పారు.

అక్కడ రాపియర్ విమాన విధ్వంసకమిసైలీలను, కొన్నిజంతువులాంతర్మాములను, కొన్ని యుద్ధనౌకలను అట్టే పెటాల్సి ఉంటుందన్నారు. యుద్ధానంతరం ఆ దీవులలోని వారెవరూ అర్జెంటినాలో ఎలాంటి సంబంధాలూ కోరరనే అనుకుంటున్నానన్నారు.

ఆ దీవులు చాలా కీలకమయినవని అంటార్కిటికాకు అవి "గేట్‌వే" లాంటివని అన్నారు.

14 నాటికి స్కూళ్ళకు సర్టిఫికేట్లు

హైదరాబాదు, జూన్ 10:

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ కేశవరావు గురువారం నాడు ప్రభుత్వ పరీక్షల కమీషనర్ కార్యాలయాన్ని సందర్శించి స్కూళ్ళకు, ఆయా విద్యార్థులకు 14వ తేదీ నాటికి సర్టిఫికేట్లు, మార్కుల మెమోలు పంపించే ఏర్పాటు జరగాలని ఆదేశించారు.

ఎలిగేషన్ పిటిషన్ దాఖలుచేసిన అభ్యర్థులకు ఇందుకు కారణాలు తెలియజేసే ఏర్పాట్లు కార్యాలయం వద్ద చేయాలని కూడా మంత్రి కోరారు.

మంత్రి అదేశాల ననుసరించి తగిన చర్యలు తైకొన్నట్టు కమీషనర్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

★ గొప్పవారి గోత్రాలు

విశాఖపట్టణం: ఆరీపురంప్రాంతంలో శనివారం 1వ తేదీన ఎద్దుపందాలు జరిగిన దోపిడీ సందర్భంగా ఐదుగురిని పోలీసులు అరెస్టుచేశారు. వారంతా విద్యావంతులు. సంపన్న కుటుంబంవారే. ఆనాడు జరిగిన దోపిడీలో 73 ఏండ్ల వృద్ధురాలిని హత్యచేసి రు. 160 వేల విలువచేసే బంగారునగలు దోచుకుపోయారు. దొంగిలించిన సొమ్ములు తిరిగి పోలీసులకు దొరికాయి.

నిందితులు ఐదుగురిలో ఒకరు యలమంచిలి సమీపాన గల ధిమిలి గ్రామమునకు చెందినవాడు. మరొకరు విశాఖపట్టణం పాలకవర్గం సభ్యుని పర్సనల్ అసిస్టెంట్. ఎ.ఎస్.పి శ్రీ రామచంద్రయ్య విలేకరులతో మాట్లాడుతూ ఈ నేరాన్ని బ్రోత్సహించి, వెనుకనుంచి నడిపించినది ఆపి. ఎ. అని చెప్పారు.

★ ఒకే కంచం ఒకే లంచం

లండన్‌లో కస్టమ్స్ అధికారిగా పనిచేస్తున్న శ్రీ పి హెచ్. శర్మ ఇంజక్షన్ మోల్డింగ్ మెషీన్ దిగుమతి చేసుకున్నాడు. ఆ వస్తువు బొంబాయిలో తీసుకోవలసిందిగా ఒకకంపెనీకి అప్పజెప్పాడు. రు 8500 ఇస్తే నేరాన్ని కస్టమ్స్ అధికారి ఆ వస్తువును విడుదల చెయ్యివున్నాడట. ఇందులో ఏదో లాలూచీఉందని శ్రీ శర్మ సి. బి. ఐ. వారికి రిపోర్టు చేశారు. వారు యదా ప్రకారం గురుపెట్టినారు. 2000 నోట్లను ఆ కస్టమ్స్ అధికారు చేతిలో పెట్టగానే లంచంఇచ్చినట్టు నిరయం అయింది. పోలీసులు ఆ లంచగొండిని అరెస్టుచేశారు.

★ రష్యా స్త్రీ జనాభా పురుషులకంటె 2 కోట్లు అధికం

మోస్కోలో స్త్రీలు అకాలమృత్యువుగా ఉండిపోయే ప్రమాదం మందుకొస్తోంది. ప్రస్తుతం స్త్రీల సంఖ్య పురుషులకన్నా రెండుకోటు అధికంగా ఉందని ఏ. ఐ. ఎన్. కథనం కాగా త్వరలో ఈస్థితిమారి పురుషుల సంఖ్య అధికమై పురుషులకు ఈ ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని శాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు.

★ అంధుల కొరకు కురాన్

సౌదీ అరేబియా నేశం అంధుల కొరకు కురాన్ మత గ్రంథాన్ని బ్రెయిలీ భాషలో ముద్రిస్తోంది.

అంధుల సంఘం సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో ఇందుకొరకై ఒక కంప్యూటర్‌ను స్థాపిస్తోంది. ఈ కంప్యూటర్ ఈ సంకల్పరాంతానికి బ్రెయిల్ కురాన్ ప్రచురణ పూర్తి అవుతుందని పాకిస్తాన్ ప్రెస్ ఇంటర్ నెషనల్ తెలియజేసింది.

(హి. స.)

★ పురుడుకో చెట్టు

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ శివచరణ్ మాథుర్ "ఒక సంతానం ఒక చెట్టు" అనే కొత్త సూక్తిని సృష్టించారు.

మన దేశంలో పిల్లలు పుట్టకపోయే కొదువ లేదు: అయితే వృక్షాలు మాత్రం ఉండి వలసినన్ని లేవని అంటూ సంతానం కలిగినప్పుడల్లా ఒక చెట్టును నాటి పుణ్యం కట్టుకోవలసిందిగా శ్రీ మాథుర్ "జలమహల్" అభివృద్ధి పథకానికి ప్రారంభోత్సవంచేస్తూ అన్నారు. (హి. స.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ వారి కార్యాలయం, హైదరాబాద్

నెం. 6/82 తేది 5—6—82

టెండరు నోటీసు

ఈ దిగువ తెలియచేసిన పనులకు వేర్వేరుగా సీలుచేసిన టెండర్లను, సిడబ్ల్యుడి, మార్కెటింగ్, జిల్లాపరిషత్‌ల నిర్మాణ కాంట్రాక్టర్లనుండి గ్రేడ్ 1 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, (మార్కెటింగ్) హైదరాబాద్‌వారిచే కోరబడుచున్నవి. టెండర్లను ఈ దిగువ 7వ కాలంలో సూచించిన అసిస్టెంట్ ఇంజినీర్ (మార్కెటింగ్) వారికి 28—6—1982 సా. 3 గంటలలోగా అందునట్లు దాఖలు చేసుకొనవలెను. సదరు టెండర్లను అదేదినమున సా.3—30 ఇండుకు సంబంధించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లచే, వారికార్యాలయంలో హాజరైన టెండరుదారులు, లేదా వారి ప్రతినిధులయెదుట, ఆయా సభ్యులలో తెరువబడును.

వరుస నెం.	పని పేరు	పని యొక్క సుమారు విలువ	ధరావతు సొమ్ము డిపాజిట్ 2½% వంతును	డిమాండ్‌డ్రాఫ్టు రూపంలో ఇ. ఎం. డి. ని చెల్లించవలసిన వర్క్స్—ఇన్ చార్జి పేరు	డి.డి. రూపంలో డిప్యూటీఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (మార్కెటింగ్) వారి పేర్న చెల్లించవలసిన టెండరు షెడ్యూలు ఫీజు	సంబంధిత అసిస్టెంట్ ఇంజినీర్ (మార్కెటింగ్)	పని పూర్తికి కాలం	కాంట్రాక్టు తరగతి	కాంట్రాక్టు స్వభావం
1	2	3	4	5	6	7	8	9	10
	కర్నూలు జిల్లా								
1)	కర్నూలువద్దగల మార్కెట్‌యార్డులో 100'X40' సైజుగల గోడౌన్ నెం. 1 నిర్మించుట.	79500	1990	అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, కర్నూలు	రూ. 52	డిప్యూటీఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (మార్కెటింగ్) బి.నెం.45/24.బి3 అశోక్‌నగర్. కర్నూలు	3 నెలలు	III తరగతి & అపైన	ఎల్.ఎస్
2)	కర్నూలు వద్దగల మార్కెట్ యార్డులో ఉత్తరం వైపున ప్రహరీగోడ నిర్మించుట.	95000	2375	డిటో	డిటో	డిటో	3 నెలలు	డిటో	డిటో
3)	కర్నూలు వద్దగల మార్కెట్‌యార్డులో పశ్చిమం వైపు ప్రహరీగోడ నిర్మించుట.	147000	3675	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
4)	ఆత్మకూరు వద్దగల మార్కెట్ యార్డులోని 80M X 12M సైజుగల గోడౌనుకు స్టీల్ ట్యూబులర్ ట్రస్సెస్ మరియు రోలింగ్ షట్టర్స్ సమకూర్చి బిగించుట.	—	1050	అగ్రికల్చరల్ మార్కెట్‌కమిటీ, ఆత్మకూరు	డిటో	డిటో	1 నెల	ప్రఖ్యాతిగల సంస్థలు	డిటో
5)	ఆదోనివద్దగలమార్కెట్‌యార్డులోని 30M X 12M సైజుగల తూకపు (వెయింగ్) షెడ్ నెం. 1 నకు స్టీల్ ట్యూబులర్ ట్రస్సెస్ మరియు ఆర్. ఎస్. జాయిస్ట్స్ కాలమ్స్ సమకూర్చి బిగించుట.	—	1090	అగ్రికల్చరల్ మార్కెట్‌కమిటీ ఆదోని	డిటో	డిటో	1 నెల		డిటో
6)	నంద్యాలవద్దగల మార్కెట్‌యార్డులో కైతా విశ్రాంతి గృహం నిర్మించుట.	115000	2900	అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, నంద్యాల	డిటో	డిటో	3 నెలలు	III వ తరగతి & అపైన.	డిటో
7)	ఆలూరువద్దగల మార్కెట్‌యార్డులోని గోడౌనుకు రోలింగ్ షట్టర్లు సమకూర్చి బిగించుట	10000	250	అగ్రికల్చరల్ మార్కెట్‌కమిటీ ఆలూరు	డిటో	డిటో	1 నెల	ప్రఖ్యాతిగల సంస్థలు	డి.2
8)	పత్తికొండవద్దగల మార్కెట్ యార్డులోని గోడౌనుకు రోలింగ్ షట్టర్లు సమకూర్చి బిగించుట.	10000	250	అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, పత్తికొండ	డిటో	డిటో	1 నెల	డిటో	డిటో
9)	నందికొట్కూరు వద్దగల మార్కెట్‌యార్డులోని గోడౌనుకు రోలింగ్ షట్టర్లు సమకూర్చి బిగించుట.	10000	250	అగ్రికల్చరల్ మార్కెట్‌కమిటీ నందికొట్కూరు	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
10)	కర్నూలు వద్దగల మార్కెట్ యార్డులోని గోడౌనుకు నెం. I కు రోలింగ్ షట్టర్లు సమకూర్చి బిగించుట.	10000	250	అగ్రికల్చరల్ మార్కెట్‌కమిటీ కర్నూలు	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
11)	కర్నూలు వద్దగల మార్కెట్ యార్డులోని గోడౌనుకు నెం. II కు రోలింగ్ షట్టర్లు సమకూర్చి బిగించుట.	10000	250	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
12)	కర్నూలు వద్దగల మార్కెట్ యార్డులోని గోడౌనుకు నెం. III కు రోలింగ్ షట్టర్లు సమకూర్చి బిగించుట.	10000	250	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
13)	కోయిలకుంట్ల మార్కెట్ యార్డులోని గోడౌనుకు రోలింగ్ షట్టర్లు సమకూర్చి బిగించుట	10000	250	అగ్రికల్చరల్ మార్కెట్‌కమిటీ కోయిలకుంట్ల	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
14)	బనగానపల్లి మార్కెట్ యార్డులోని గోడౌనుకు రోలింగ్ షట్టర్లు సమకూర్చి బిగించుట.	10000	250	అగ్రికల్చరల్ మార్కెట్‌కమిటీ బనగానపల్లి	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
15)	ఎమ్మిగనూరు వద్దగల మార్కెట్ యార్డులోని గోడౌనుకు రోలింగ్ షట్టర్లు సమకూర్చి బిగించుట.	10000	250	అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ఎమ్మిగనూరు	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
	అనంతపూరు జిల్లా								
16)	తుంకలపల్లి మార్కెట్ యార్డులో ఆఫీసు భవనం నిర్మించుట.	65000	1625	అగ్రికల్చరల్ మార్కెట్‌కమిటీ కదిరి.	డిటో	డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, (మార్కెటింగ్) ఇం. నెం. 7/66 ప్రకాశ్‌నగర్ అనంతపూర్.	5 నెలలు	III తరగతి & అపైన	డిటో
17)	తాడిపత్రివద్దగల మార్కెట్‌యార్డులో ప్రస్తుతం గల డబ్ల్యు.బి.ఎం రోడ్‌నకు 2 వరుసల మెటలింగ్ చేయుట.	10000	250	డిటో — తాడిపత్రి	డిటో	డిటో	2 నెలలు	డిటో	డిటో
18)	పురుషకొండవద్దగలమార్కెట్ యార్డులోని 100' X40' సైజుగల గోడౌనుకు ట్యూబులర్ ట్రస్సెస్, రోలింగ్ షట్టర్స్ సమకూర్చి, బిగించుట.	—	1050	డిటో — ఉరవకొండ	డిటో	డిటో	1 నెల	ప్రఖ్యాతి గల సంస్థలు	ఎల్.ఎస్
	చిత్తూరు జిల్లా								
19)	పుంగనూరు మార్కెట్‌యార్డువద్దగల అగ్రికల్చరల్ గోడౌనుకు ట్యూబులర్ ట్రస్సెస్ సమకూర్చి బిగించుట,	—	875	అగ్రికల్చరల్ మార్కెట్‌కమిటీ పుంగనూరు	డిటో	డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (మార్కెటింగ్) ఇం. నెం. 20 4.27 చిత్తూరు.	2 నెలలు	డిటో	డిటో
20)	రాయల్పేట్ మార్కెట్ యార్డ్ వద్దగల అగ్రికల్చరల్ గోడౌనుకు ట్యూబులర్ ట్రస్సెస్ సమకూర్చి బిగించుట.	—	875	డిటో — రాయలపేట్	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
21)	రాయలపేట్ మార్కెట్ యార్డు వద్దగల తూకపు (వెయింగ్) షెడ్‌నకు ట్యూబులర్ ట్రస్సెస్ సమకూర్చి బిగించుట.	—	1120	డిటో —	డిటో	డిటో	డిటో	డిటో	డిటో

1. టెండరు షెడ్యూళ్లకోసం దరఖాస్తులతోపాటు, టెండరు పెట్టుటకు తమకు గల అర్హతల రుజువుపత్రాలు ఇతమర్చి ఆయా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (మార్కెటింగ్) వారికి పైన (7వ కాలంలో తెలియజేసినవారికి) దాఖలు చేసుకొనవలెను. సదరు దరఖాస్తులోపాటు టెండరు డాక్యుమెంట్లు ఖరీదును పైన 7వ కాలంలో సూచించిన వారి పేర్న ఏదేని షెడ్యూలు బ్యాంకుపై డ్రా చేయబడిన డిమాండు డ్రాఫ్టును (తిరిగి ఇవ్వబడదు.) తప్పక జతపర్చవలెను.
2. టెండరు షెడ్యూలు సరఫరాకోసం దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది 19—6—1982.
3. టెండరు షెడ్యూళ్లను 7వ కాలంలో తెలిపిన ఆయా డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (మార్కెటింగ్)ల నుండి 22—6—1982 నుండి 23—6—1982 వరకు ఆఫీసు పనివేళలలో పొందవచ్చును. టెండరు షెడ్యూళ్ల పోస్టులో పంపబడవు.
4. సరతులలో కూడిన టెండర్లు ఆమోదించబడవు. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లను పూర్తిగా లేక పాక్షికంగా అంగీకరించుటకు లేదా నిరాకరించుటకును లేదా మరిని విభజించి వలసువారు ఏజన్సీలకు అప్పచెప్పుటకు డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ / ఎగ్జిక్యూటివ్ ఇంజినీరువారు హక్కుకలిగియుండరు.
5. ధరావతు చెల్లించుటకు, ప్రభుత్వపరిధిలో నిలకడొందించు పొందిన టెండరర్లు అనగా స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీ, నిరుద్యోగ ఇంజినీర్లు మొదలైనవారు కూడా ఈ పనులకు ధరావతు చెల్లించవలసి యుండుటుంది. కారణం ఇవి ప్రభుత్వానికి చెందిన పనులు కావు. వ్యవసాయ మార్కెట్ కమిటీకి చెందినవి మాత్రమే.
6. ధరావతు లేకుండా వచ్చిన టెండర్లు మరియు సక్రమంగా లేని టెండర్లు నిరాకరించబడును.

కె. సారంగపాణి, B.E. M.I.E.
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (మార్కెటింగ్)

దొంగతనానికి ఓ దారి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూన్10 : గుంటూరుకు చెందిన ఒక వ్యాపారి మోసగించబడి సుమారు 40 వేల రూపాయలు నష్టపడిన ఉదంతం తెలియవచ్చింది. శ్రీ చోబల్ల వెంకటేశ్వరరావు అనే వ్యాపారి తన మిత్రుడు, గుమాస్తాలతో కలసి వీరవల్లిలో సరుకు కొనుగోలు చేసేందుకు మంగళవారం సాయంత్రం 6 గంటలకు ముగ్గురు కలిసి ఒక జావా మోటారు సైకిలుపై గుంటూరులో బయలుదేరి 7.30 గంటలకు బెంజి కంపెనీ సెంటరుకు చేరారు. "ఎదర పోలీసు కానిస్టేబులు ఉన్నాడు. పట్టుకునే ప్రమాదం ఉంది. మీరిద్దరూ దిగి కొద్ది దూరం నడిచి రండి" అని మోటారు సైకిలు నడుపుతున్న గుమాస్తా చెప్పగానే వారిద్దరూ దిగారు. మోటారు సైకిలు ముందుకు వెళ్లింది. వారిద్దరు నడిచి ముందుకు వెళ్లారు. పాపం ఎంత దూరం వెళ్లినా మోటారు సైకిలు లేదు. గుమాస్తా లేడు. మోటారు సైకిలు సైడు బాక్సులో సుమారు రు. 36 వేల నగదు ఉన్నది. ఆ డబ్బుకు ఆశపడి మోటారు సైకిలుతో సహా ఆ గుమాస్తా ఉడాయించాడని అప్పటికి వారికి అర్థమయింది.

గత రాత్రి బాగా ప్రొద్దుపోయాక ఆ వ్యాపారి శ్రీ వెంకటేశ్వరరావు ఈ మేరకు క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు జరుగుతున్నది.

దేవరకొండ థియేటర్ కార్మికుల యూనియన్

దేవరకొండ జూన్ 10 : నల్గొండజిల్లా దేవరకొండ నియోజకవర్గ కార్మికుల యూనియన్ ఎన్నికలు కార్మికనాయకుడు శ్రీ ఎం ఎ, సమి అధ్యక్షతన ఇటీవల జరిగాయి.

ఈ క్రింది కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

గౌరవఅధ్యక్షులు శ్రీ పి రామచంద్రశర్మ, అధ్యక్షులు శ్రీ ఎయ్యిడి సాదిక్, అధ్యక్షులు శ్రీ వి. కనకయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్, కార్యదర్శి శ్రీ మహమ్మద్ విరంజన్, కోశాధికారి శ్రీ జి యాదగిరి, ప్రధాన సలహాదారుడు శ్రీ ఎం. ఎ. సమి, సభ్యులు శ్రీ ఎం వెంకయ్య, శ్రీ ఐ ఇద్దయ్య, ఎస్. హమీదుద్దీన్.

నోటీసు

వి. యస్. మంగయ్యశర్మ, అడ్వకేటు, 4-8-658/1 రామనుందిరం బిల్డింగు గోలిగూడ హైదరాబాద్‌గారి ఆఫీసునుండి అందరకు తెలియజేయడ మేమనగా, వాక్లింటిల్ల శ్రీమతి డి. ఎలోదాబాయి భర్త డి. అశోకకుమార్ మరియు శ్రీమతి లక్ష్మిబాయి గోలిగూడ హైద్రాబాదు నివాసులు శ్రీమతి ఎ. సర్వమ్మ భర్త వి. జగన్నాథరావు కర్నూలు నివాసుల వద్దనుండి వారి యిల్లు హైద్రాబాద్ గోలిగూడ సికింద్రాబాద్‌లో నెం. 5-1-355 & 5-1-356 గలవి కొనుటకు సంప్రదించి బయానా కూడ చెల్లించిరి. కావున ఈ ఇల్లు గురించి ఎవరికైన ఏలాంటి హక్కులున్నచో ఈ నోటీసు తేదినుండి మూడు దినములలోపల నా ఆఫీసుకు వారి హక్కు కాగితములతో రాగలరు. లేనిచో గడువు తర్వాత విక్రయపడ్డాక ఏజు రిజిస్ట్రి చేయించుకొనబడును. తేది : 9—6—1982.

ఇట్లు
వి. యస్. మంగయ్య శర్మ
అడ్వకేటు

నోటీసు

ఆర్టిల్లరీ సెంటర్, హైదరాబాద్-500031 నందు హైదరాబాద్—500008, గోల్కొండ పోస్టు హౌస్ నం 9—5—7 ఇబ్రహీంబాగ్ నివాసియైన శ్రీ వి. పోచయ్యను నం. 15295059 తాత్కాలిక వంటవానిగా నియమింపబడి, 1981 సెప్టెంబరు 1వ తేది (మధ్యాహ్నం) నుండి ఎటువంటి శెలవు లేకుండా డ్యూటీకి గైరు హాజరగుచున్నాడు. అతని నివాస చిరునామాకు పంపబడిన మెమొరాండమ్ అనే చార్జిషీటును "వెళ్లిపోయారు పంపినవారికి తిరిగి సంపడమైనది" అని వ్రాయబడి తపాలా అధికారులచే అందజేయ కనే తిరిగివేయబడింది. ఒకమోకాజు నోటీసును ఎంక్వైరీ రిపోర్టులోపల అతనికి రిజిస్టర్డ్ పోస్టు మరియు అక్నాలెజ్మెంటు డ్యు ద్వారా పంపినప్పటికి "ఈ చిరునామాదారు ఇక్కడ నివశించడం లేదు పంపినవారికి తిప్పిపంపబడింది." అని వ్రాసి తపాలా అధికారులు తిప్పి పంపినారు. శ్రీ వి. పోచయ్య తనను ఎందుకు ఉద్యోగంనుండి తొలగించరాదో కారణాలను తెలపవలసి వున్నది: ఈ నోటీసు ప్రచురించబడిన తేదీనుండి ఒక వెంగోజులలోగా శ్రీ వి. పోచయ్యనుండి జవాబురాని పక్షంలో అతని పరోక్షంలో నిర్ణయం తీసికోబడును.

(సం) కమాండెంట్
ఆర్టిలరీ సెంటర్
హైదరాబాద్-500031
eavp 686 (8 /82.

సంబంధించిన వారందరికి నోటీసు

రంగారెడ్డిజిల్లా, వికారాబాద్ తాలూకా. కొత్తపల్లి గ్రామంలో 123, 125 154, 183, 184, 185, 186· 188, 189, 196 & 199 సర్వే నెంబర్లు గల్గిన భూములు, విషయంలో శ్రీ రోషన్‌ఖాన్ S/o కరంఖాన్, నివాసం : వికారాబాద్ వారిని పూర్వధారులైన (1) శ్రీమతి బాలమ్మ w/o భీమ్ రెడ్డి (2) శ్రీ నారాయణరెడ్డి S/o భీమ్‌రెడ్డి (3) శ్రీ సుభాన్‌రెడ్డి S/o భీమ్‌రెడ్డి (వీరంతా రంగారెడ్డి జిల్లా, వికారాబాద్ తా., కొత్తపల్లి గ్రామ కాపు రస్తులు) గార్లనుండి దురుద్దేశంతో మోసపూరితంగా సంపాదించి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ పొందివున్నారు. ఇది డాక్యుమెంటు నెం. 3 తేది 1982 జనవరి 5 నరిజిస్టరైవున్నది. సదరు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ నందు మోసంగారద్దీకరించబడినది. మరియు తప్పుడుమెమోనగలదు. పై అస్తుల విషయంలో ఇకపై వీరిద్దరైనా లావాదేవీలు జరుపుటకు శ్రీ రోషన్‌ఖాన్‌కు ఎట్టి హక్కులు లేవు. పై అస్తుల విషయంలోగాని లేదా మోసపూరితంగా ఏదేని ఇతర అస్తుల విషయంలో ఎవరైన శ్రీ రోషన్‌ఖాన్ S/o కరంఖాన్. నివాసం: వికారాబాద్ వారితో లావాదేవీలు జరిపితే వారిచ్చుటకు హక్కులుండవు. ఎట్టి బాధ్యత వహించరు.

(సం) పి. కమల్‌రెడ్డి అడ్వకేటు
ఇంటి నెం. 3—4—216
కాచిగూడా క్రాస్‌రోడ్
హైదరాబాదు - 500 027

కావలెను

ఇండియన్ కమ్మర్షియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆంధ్రాబ్యాంక్ ఎదుట, పిలారు రోడ్. సీతారామపురం, విజయవాడ—4

డెవెలపింగ్ ఏజెంట్లు, బిల్‌కలెక్టరులుగా మూసంస్థలో పనిచేయుటకు తగిన ప్రదేశములలో యుండు స్థానికులు ఉత్సాహవంతులయిన యువతీ యువకులు కావలెను. 10వ తరగతి స్థాయి అయినను, తప్పనివారి నవసరములు. 1) చలసానినగరు, 2) రామకృష్ణాపేట, 3) కృష్ణలంక, 4) పడమట, 5) అలీనగర్, 6) బెంజికంపెనీ, 7) మారుతీనగర్, 8) గుణదల, 9) నిడమానూరు, 10) రామవరప్పాడు, 11) గన్నవరం, 12) పూర్ణానందంపేట, 13) పీతన్నపేట, 14) సత్యనారాయణపురం 15) కొత్తపేట, 16) భవానీపురం 17) సింగ్‌నగర్ 18) సాయికాపురం, 19) కాశేశ్వరరావు మార్కెటు, 20) గొల్లపూడి, 21) ఇబ్రహీంపట్నం, 22) రామవరపాడు, 23) విజ్జీనగర్ 24) గోసాల, 25) కానూరు, 26) పణుకూరు, 27) పెనమలూరు, ఎ) స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును. బి) ఏజెంటు-కమ్-బిల్ కలెక్టరుగా పనిచేయువారికి స్వంత సైకిలు యున్నవారికిమొదట ప్రాధాన్యతఇవ్వబడును. వెలవరితీతం రూ.200నుండి రు. 300లు వరకుగలదు. స్వంత అడ్రసుగల కవరు స్టాంపులు అతికించి తగిన చిరునామాకు ప్రకటించిన తేదీమొదలు 10 రోజులలోగా పంపవలెను. ఫీల్డ్ ఆఫీసర్

ఇండియన్ కమ్మర్షియల్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఆంధ్రా బ్యాంక్ ఎదుట, పిలారు రోడ్డు, సీతారామపురం, విజయవాడ4

తమాషా నిజాలు

పూర్తిగా ఎదిగిన ఓక్ చెట్టు ఆకులద్వారా రోజుకు ఏడు టన్నుల నీరు బయటికి విడిచిపెడుతుంది.

★ ★ ★

టాంకుల యుద్ధాలో కల్లా అతి గొప్పది 1943 లో రష్యన్-జర్మన్ సేనలమధ్య జరిగిన కర్స్క్, ఒర్లోవ్ యుద్ధం. ఇది 50 రోజులు జరిగింది 6300 టాంకులు యుద్ధంలో పాల్గొన్నాయి.

★ ★ ★

1880 ప్రాంతాలో ఇలినాయిస్‌లో ఒక అమెరికన్ కాంగ్రెస్ సభ్యుడు ఉండేవాడు. ఆయన ఎంతసేపుగట్టిగా మీటింగులో వేడిక ఇచ్చిన ఆయన విలువదానికి చిన్న గొయ్యి తవ్వేశారు.

రాష్ట్ర అరికటిక మహాసభలు

హైదరాబాదు జూన్ 10 : అఖిల ఆంధ్రప్రదేశ్ అరికటిక (సూర్యవంశ మహాసభలను రేపు శుక్రవారం సాయంకాలం 5 గంటలకు ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ ప్రారంభిస్తారు. ఎగిజిబిషన్ గ్రౌండ్స్‌లో యీ సభలు 13 వ తేదీవరకు జరుగుతాయి. రాష్ట్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, ఎలుపురు ప్రముఖులు పాల్గొంటారు.

వెనుకబడిన తరగతులలో తన కులమును డి గ్రూప్ నుండి ఏ గ్రూపు మార్చాలనీ, మాంసం విక్రయించడం సారాయి విక్రయం తమ కులవృత్తులనీ ఈ తమ హక్కును రద్దు చేయరాదనీ, మాంసం, సారా విక్రయాలకు సహకార సంఘాలను ఏర్పాటు చేయాలనీ వీరు కోరుతున్నారు. విద్యార్థుల ఉపకార వేతనాలు, వసతిగృహాల ఏర్పాటు, విద్యా సంస్థలలోను, ఉద్యోగాలలోను రిజర్వేషనులు ఇవ్వాలనీ కూడా విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ సభల సందర్భంగా కులవృత్తి సభ, మహిళల సభ, యాదవుల సభ, ఉద్యోగుల సభ జరుగుతాయని ప్రధాన కార్యదర్శి శ్రీ జి. ఆర్. వర్మింహారావు తెలిపారు.

మెడికల్

హోమియోపతి డాక్టరుగా రిజిస్ట్రేషనుకై వ్రాయండి. Board of Homeopathic Practitioners, Punjab Fazilka, (Punjab)

AUCTION SALE
వేలం ద్వారా అమ్మకం

డిప్యూటి డైరెక్టరీ జనరల్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సిత్ రీజియన్, హైదరాబాదువారి ఉత్తర్వు ప్రకారం (1) 1982 జూన్ 16 న ఉ. 11 గం. కు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, 6-3-1101, సోమాజిగూడ, హైదరాబాదువద్ద — 174 మోటారు సైకిళ్లు, 540 ట్యూబులు, 12 మరియు 6 వోల్టుల బ్యాటరీలు 61, 80 జత్ రిమ్‌లు, స్టీల్ వర్కింగ్, పెట్రోమాక్స్, బక్కెట్లు లాంతర్లు వగైరా మరియు 1.82 జూన్ 17 నాడు ఉ. 11 గం. కు స్టోర్ & వర్క్స్ బ్రాంచి 6-1-2 లకిడికాపూల్ హైదరాబాదువద్ద ఆటో విడిభాగాలు (పనికారు 2 మె.ట.) మెషిన్ స్క్రిప్ ప్రొడ్ వేలం వేయబడును. 14 మరియు 15 వ తేదీలనాడు ఉ. 11 నుండి మ. 2 గం.ల వరకు తనిఖీ చేసుకోవచ్చును.

ఎం. యూసుఫ్ (గవర్నమెంటు & పబ్లిక్ అథారిటీ) హైదరాబాదు—12.

భారత ప్రభుత్వము

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్

ఇండియన్ స్పేస్ రిసర్చి ఆర్గనైజేషన్

స్పేస్ అప్లికేషన్స్ సెంటరు, అహ్మదాబాద్-53

ప్రకటన నెం. 17/82

ఈ క్రింది వుద్యోగాలకై దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. సౌండ్ రికార్డిస్టు 'సి'

కనీస అర్హతలు : గుర్తింపబడిన సంస్థనుండి (ఎస్ టి ఐ, పూనా లేదా తత్సమానమైన మైనది) సౌండ్ రికార్డింగ్ నందు డిప్లమా/డిగ్రీ గల్గివుండి టివి/చలన చిత్రాలకు సౌండ్ రికార్డింగ్‌నందు 2 యేండ్ల అనుభవం. లేదా

ఇంటర్మీడియెట్ లేదా తత్సమానమైనది గల్గియుండి టివి / ఫిల్మ్‌లకు రికార్డింగ్ నందు 5 యేండ్ల అనుభవం.

కోరదగినది : సౌండ్ రికార్డింగ్ పరికరాలలో పనిచేయుట మరియు నిర్వహించుటలో పరిజ్ఞానం అవసరం.

2. ప్రొడక్షన్ అసిస్టెంట్ :

కనీస అర్హతలు : గుర్తింపబడిన యూనివర్శిటీ/సంస్థనుండి డ్రమాటిక్స్‌నందు డిప్లమా. ఈ డిప్లమా ఎస్ ఎస్ సి తర్వాత (3 యేండ్ల కాలపరిమితి గలది) పొంది (పూర్తి కాలం) వుండాలి, లేదా

గుర్తింపబడిన యూనివర్శిటీ లేదా తత్సమానమైన దానినుండి డిగ్రీ పొందియుండి, చలన చిత్రాలు / టెలివిజన్ / నాటక రంగం లేదా రేడియోనందు యూనిట్ మానేజర్ / ప్రొడక్షన్ అసిస్టెంట్‌గా ప్రోగ్రామ్స్ ప్రొడక్షన్‌నందు కనీసం 3 యేండ్ల అనుభవం. లేదా

హయర్ సెకండరీ / ఎస్ ఎస్ సి లేదా తత్సమాన దానితోపాటుగా చలన చిత్రాలు / టెలివిజన్ / నాటకరంగం లేదా రేడియోనందు యూనిట్ మానేజర్ / ప్రొడక్షన్ అసిస్టెంట్‌గా కనీసం 6 యేండ్ల అనుభవం.

కోరదగినవి : గుజరాతీ భాషనందు ప్రావీణ్యం అవసరం.

3. ఫ్లోరు మానేజరు :

కనీస అర్హతలు : నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామానందు డిప్లమా / డిగ్రీ లేదా (ప్రధానంగా స్టేజి క్రాఫ్ట్‌నందు స్పెషలైజేషన్‌తో) తత్సమానమైనది. లేదా

హయర్ సెకండరీ / ఎస్ ఎస్ సి లేదా తత్సమాన వైనవారి కల్గియుండి చలన చిత్రాలు / టివి స్టేజి ఫ్లోరు మానేజిమెంట్ నందు కనీసం 6 యేండ్ల అనుభవం.

పై ఉద్యోగాలకు జీతం స్కేలు :

రు. 550—25—750—ఇబి—30—900 (కనీస స్కేలువద్ద నెలకు రాగల రాబడు నెలకు రు. 1080)

సాధారణ సమాచారం

(1) పైన తెలిపిన డిగ్రీ/డిప్లమా అంటే మొదటి తరగతివనే అర్థం. తెలుపబడిన చోట్ల గల అనుభవం డిగ్రీ/డిప్లమా పొందిన తరువాత పొందిన అనుభవమై వుండాలి. (2) ఈ ఉద్యోగాలు తాత్కాలికమైనవి. ఎన్నికైన అభ్యర్థులు గుజరాత్ రాష్ట్రంలోని కేడిలా గ్రామాలకు కేరళ కేడ్ వేర్ సిస్టమ్స్ గ్రూపు యొక్క కేడి కమ్యూనికేషన్స్ ప్రాజక్టు కొరకై టి. వి. కార్యక్రమాలు నిర్మించుకై 1983 ఫిబ్రవరి 28 వ తేదీ వరకు అభ్యర్థులు తాత్కాలిక పద్ధతిలోనూ నియమింపబడుదురు. (3) పర్మనెంటు వుద్యోగులయందున్నవ్యక్తులు డెప్యుటేషన్ లేదా హక్కును (Lien) పొందుటకు తమ స్వంత గీర్నాట్లు చేసికోవలెను. (4) ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు రాను పోను II తరగతి రైలు చార్జీలను (తిరిగి ఇవ్వబడదు) ఆయా నివాస స్థానానికి చెల్లింపబడును. (5) వయోపరిమితి 35 యేండ్లు. అంటే షెడ్యూల్డ్ కులం మరియు షెడ్యూల్డ్ తెగల అభ్యర్థుల విషయంలో 5 యేండ్ల వరకు సడలింపబడును. (6) మాజీసైనికులకు దరఖాస్తు రూపం చెల్లింపులేకుండా మినహాయింపబడినది. వీరికినిబంధనల ప్రకారం తగిన విధంగా వయోపరిమితి కూడా సడలింపబడును. (7) ప్రస్తుతం అహ్మదాబాదులోనందు ఉద్యోగంనందు నియమింపబడుదురు. అంటే ఎన్నికైన అభ్యర్థులు అవసరమైతే భారతదేశంలో ఎక్కడైనను గల ఇండియన్ స్పేస్ రిసర్చి ఆర్గనైజేషన్/డిపార్టుమెంటు ఆఫ్ స్పేస్ యూనిట్లలో దేనియందైనను నియమింపబడవచ్చును. (8) ప్రభుత్వము/ప్రభుత్వ యాజమాన్య సంస్థలు/స్వయం గవర్నమెంటు/స్వతంత్ర సంస్థలయందు పనిచేస్తున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ దరఖాస్తులను సరియైన మార్గంలో పంపవలెను. ఒకవేళ సరియైన మార్గంలో పంపేటప్పుడు ఆలస్యమగునని భావిస్తే తమ దరఖాస్తు యొక్క అడ్వాన్సు కాపీ అవసరమైన పోస్టల్ ఆర్డరుతోపాటుగా గడువు తేదీకంటే కొంచెంగా దాఖలు చేయవలెను. (9) భారత పౌరులు మాత్రమే దరఖాస్తు చేయువలెను. (10) ప్రతి వుద్యోగానికి విడివిడిగా దరఖాస్తు పంపవలెను.

దరఖాస్తు చేయవలసిన విధానం

పైదా కాగితాలపై దరఖాస్తు నందుపూర్తి బయోడేటాను—పేరు, చిరునామా, పుట్టినతేది, ఎస్. ఎస్. సి. మొదలుకొని విద్యార్హతలు, పొందిన ప్రతి సంవత్సరంలో సాధించిన మార్కుల శాతం, మరియు తరగతి, షెడ్యూల్డ్ కులం/షెడ్యూల్డ్ తెగలకు చెందినవారు/లేదా, ఉద్యోగం పేరు మరియు సంస్థ, ప్రకటన నంబరు ఎగ్రేడులు తెలుపుచూ సర్టిఫికెట్లు (ట్రూకాపీలను జతపర్చి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్—II (రిక్రూట్‌మెంట్) స్పేస్ అప్లికేషన్స్ సెంటర్, జోధపూరు టెక్రి, అహ్మదాబాద్—380053 వారికి లేదా ప్రకటన తెలుపబడిన లేక లగయాడు 10 రోజులలోగా చేరునట్లు పంపవలెను. దరఖాస్తులతోపాటుగా అక్కౌంట్సు ఆఫీసర్—SAC వారికి అహ్మదాబాదు పోస్టు ఆఫీసునందు చెల్లింపబడునట్లు తిరిగి జమ చేయబడని రు. 2/— లకు క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరును (షెడ్యూల్డ్ కులం/షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు 0.50 పైసలు) జతపర్చి పంపవలెను. 1982 మార్చి 29 నకు వలెనుగా జారీ చేయబడిన పోస్టల్ ఆర్డరు అంగీకరించబడదు. ఆలస్యంగాను లేదా అసంపూర్తిగాను వున్నదరఖాస్తులు పరిశీలింపబడవు. eavp 643(36)/82

విమానాల పరిశీలనకు కొత్త పరీక్ష

విమానాలు తదితర ఇంజినీరింగ్ పరికరాల్లో ఏర్పడే పగుళ్లను గుర్తించడానికి పశ్చిమ జర్మనీ ఇంజినీర్లు కొత్త విధానాన్ని రూపొందించారు. దీనిని పోర్స్ అని పిలుస్తారు. పదార్థములో అణువుల మధ్య ఉండే అనుబంధం తొలగిపోయినప్పుడు పగుళ్లు ఏర్పడతాయి. కాంతిని చొరనిచ్చే అతి సన్నటి గాజు పీసు వంటి పదార్థాలను ఒక పెయింట్ ద్వారా పరికరానికి అతికిస్తారు. ఇవి వెంట్రుకం కంటే రెండు లేక మూడు రెట్లు మందంగా ఉంటాయి. పదార్థంలో పగుళ్లు ఏర్పడినప్పుడు ఇవి తెగిపోతాయి. దీనిని మామూలు కంటితో చూడవచ్చు. ఈ పద్ధతి వలన తొలి దశలోనే పగుళ్లను గుర్తించవచ్చు.

(గ్లోబల్)

★ డ్రగ్ ఎడ్యుకేషన్

పశ్చిమ జర్మనీలోని సొసైటీ ఫర్ ది ప్రివెంట్ ఆఫ్ క్రూయిల్టీ టు చిల్డ్రన్‌వారు జరిపిన సర్వే ప్రకారం యువకులు, చిన్న పిల్లల్లో ఐదు శాతం రోజూ మత్తు మందులు తీసుకుంటున్నారు. 12 నుండి 15 శాతం వరకు తాగుడుకు అలవాటైనారు. ఈ సర్వే జరిపిన ప్రొఫెసర్ వాల్టర్ బోర్స్ 1975 నుండి ఈ సమస్య క్రమంగా పెరుగుతున్నట్లు తెలియజేశారు. పెరుగైన జీవితం పొందాలనే కోరిక విఫలం కావడం ఈ అలవాటుకు దారి తీస్తున్నదని ఆయన తెలియజేశారు. అయితే వీని వలన వ్యక్తిగత సమస్యలు తీరతాయని భావించడం కేవలం భ్రమ. ఈ విషయాన్ని వివరించే విధంగా పాఠశాలలో "డ్రగ్ ఎడ్యుకేషన్న" ప్రవేశపెట్టాలని వీరు సూచించారు.

(గ్లోబల్)

★ సంతానభాగ్యం

పోర్ట్‌బ్లెయర్, జూన్ 8 : ఈ రోజులలో ఆడ పిల్లలు పుట్టడం మరీ భారంగా చాలమంది భావిస్తున్నారు. కాని యిక్కడ తరతరాలుగా పరిచుకుపోతున్న ఒక జాతిలో ఆడ సంతానం కలుగడం ఒక అదృష్టంగా మహా భాగ్యంగా భావిస్తున్నారు.

అండమాన్ దీవులలోని గ్రేట్ అండమాన్ అడవి జాతి వారిలో క్రమేపి ఆడ సంతానం తగ్గిపోతుండటంతో ఈ జాతి వారే త్వరలో మృగ్యం కానున్నారన్న భయం వీరిలో పూర్తిగా నెలకొన్నతరుణంలో ఒక మహిళ ఒక ఆడ పిల్లను కని వారిలో ఆశాకిరణాలను పొడుస్తోంది. అనాడు ఆ జాతి వారి ఆనందానికి అవధులు లేవు.

ఆసియా క్రీడలు: పతకాల విలువ 10 లక్షలు

న్యూఢిల్లీ, జూన్ 10: రాబోయే ఆసియా క్రీడలలో విజేత పోటీలలో క్రీడాకారులకు ఇచ్చే పతకాల విలువ మొత్తం 10 లక్షల రూపాయలు ఉండగలదు.

ఆసియా క్రీడల నిర్వహణ కమిటీ ప్రతినిధి ఈ విషయం తెలియజేస్తూ పతకాలను బొంబాయి బంకసాలలో తయారు చేసినట్లు చెప్పాడు.

క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు, ఇతర ప్రతినిధులకు ఆసియా క్రీడలకై ఇచ్చే టికెట్లను నాన్ ఫ్లిమ్ కెమ్యూనికేషన్ ప్రెస్‌లో ముద్రిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కొత్త సోలార్ వాటర్ హీటర్

ఢిల్లీ, జూన్ 10: కొత్త సోలార్ వాటర్ హీటర్ ఒకదానిని అలహాబాదులోని గ్రామీణ ప్రాంతాలకు అవసరమయ్యే సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి కేంద్రం రూపొందించింది. 5-6 మంది సభ్యులున్న కుటుంబానికి కావలసిన వేడినీటిని 50-60 శాతం వరకూ ఇది సమకూర్చగలదు.

ఈ హీటర్‌లో ఒక సోలార్ కలెక్టర్, సర్క్యులేషన్ సిస్టమ్, 70 లీటర్ల నీరు పట్టే ట్యాంకు ఉంటాయి. ఇది 5 సంవత్సరాలు పనిచేస్తుంది. ధర సుమారు 4 వేల రూపాయలు ఉంటుంది.

ఢిల్లీలో ఏ.పి.సి.సి (ఐ) మైనారిటీ విభాగం చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 10: ఏ.పి.సి.సి (ఐ) అల్పసంఖ్యాకుల విభాగానికి చెందిన ప్రతినిధి బృందం కేంద్ర పౌర విమానయాన సహాయ మంత్రి శ్రీ కర్నల్ అలీ మీర్జాతో, మైనారిటీల కమిషన్ అధ్యక్షుడు జస్టిస్ ఎం. ఎస్. హెగ్డేతో, అల్పసంఖ్యాక వర్గాల సమస్యలపై చర్చలు జరిపింది. తెలుగు దేశం అధికారప్రతినిధి అధ్యక్షుడు శ్రీ గోపాల్ సింగ్‌ను కలుసుకుని ఆంధ్రప్రదేశ్‌లో అల్పసంఖ్యాకవర్గాల సమస్యల గురించి చర్చించారు.



విజయవాడ రోడ్లమీద యుద్ధరంగంలో నడుస్తున్నట్లే వుంటుంది. "లో బ్రిడ్జి"లో ట్రాఫిక్ మరీజాస్తి. అలాంటిచోట యీ రోడ్డు మారిజన్ "దిమ్మ" ప్రక్కకి జారిపోయింది .... తస్మాత్ జాగ్రత్త జాగ్రత్త!

రాజధాని వార్తలు

యస్వీ. రంగారావు అవార్డు

జూలైనెలలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ యువజన సాంస్కృతికోత్సవాల సందర్భంగా మహానటులు, కీ॥ శే॥ యస్వీ. రంగారావు స్మారక అవార్డు, పతకము సన్మానము. ఒకనాటి హీరో, నిన్నటి విలన్. నేటి సాదుమూర్తిగా వివిధ్న పాత్రలో ఆంధ్రుల మన్ననలను అందుకున్న శ్రీ కైకాల సత్యనారాయణకు మూడు సంవత్సరాలకు ఒక మారు ఇవ్వబడుతున్న శ్రీ రంగారావు అవార్డును (ఇ) అరవిందకుమార్ అధ్యక్షతన ఏర్పడిన కమిటి నిర్ణయించి సిఫార్సు చేసింది.

'స్వరసుధ' ప్రారంభం

చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలో స్వరసుధ సాంస్కృతిక సెక్రటరీలు యూ.పి.యస్ ఈనెల 1 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారు. దీనితో నిరాహారదీక్షలు కూడా ప్రారంభించారు. అయిదవ క్యాడరు ఖాళీలను ఖచ్చితమైన సీనియారిటీ ప్రకారం భర్తీచేయాలని. "పెయిడ్ సెక్రటరీ" అనే బదులు "కార్యదర్శిగా"గా మార్చాలని ఫ్యామిలీ బెనిఫిట్, పండు, ప్రావిడెంటు ఫండు, బోనసు వంటి కల్పించాలని కోరుతున్నారు. పై కోర్కెల సాధన కొరకు ప్రభుత్వ మొండి వైఖరిపట్ల విరసన తెలుపుతూ అవసరమైతే రాష్ట్ర సహకార బ్యాంకు ఎదుట, రిజిస్ట్రారు ఆఫీసు ఎదుట, కేంద్ర సహకార బ్యాంకుల ఎదుట పికెటింగ్ చేస్తామని ప్రధాన కార్యదర్శి శ్రీ పి. గోవిందరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

'అర్సు' మృతికి గంగపుత్ర సంఘం సంతాపం

గంగపుత్ర సంఘము అత్యవసర సమావేశం శ్రీ ఎ. ఎల్. మల్లయ్య అధ్యక్షతన జరిగింది. స్వర్గస్థులైన శ్రీ దేవరాజ్ అర్స్ మృతిపట్ల గంగపుత్ర సంఘం కార్యవర్గం ప్రగాఢ సంతాపం వ్యక్తపరచింది. కర్ణాటక ముఖ్యమంత్రిగా వుండి చేసుకున్న తరతరాల వారికి 68 శాతం రిజర్వేషన్లు కేటాయించి అందులో పెట్టించిన నామం చరిత్రలో భారతదేశ చరిత్రలో దేవరాజ్ అర్స్ ఒక్కరే అని సంఘం సంతాపతీర్మానంలో పేర్కొంది.

ఒళ్ళు దాచుకోడానికి ఒప్పుకోని అమ్మాయిలు

శరీరం ప్రదర్శించే ఈత దుస్తులు స్త్రీలు వేసుకోరాదని సిడ్నీలో ఒక శాసనం ఉంది. అంటే బొమ్మలో అమ్మాయి వేసుకున్న బాపరు బట్టలు (?) వేసుకోరాదన్న మాట. శరీరాన్ని చాలా వరకు కప్పే ఈత దుస్తులున్నాయి. అవి వేసుకోవాలి. అయితే ఈ చట్టాన్ని ఎవరూ ఖాతరు చేయడం. ఇలా ఖాతరు చేయని వారిపై చర్యలు తీసుకోడానికి అధికారులు మొహమాటపడుతున్నారు. ఫలితంగా చాలా మందికి అక్కడ వదరు శాసనం ఒకటి ఉన్న సంగతే తెలీదు.

సిటీ జనతాపార్టీ కొత్త కార్యవర్గం

హైదరాబాదు నగర జనతా పార్టీకి కొత్తగా ఏర్పాటయిన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా శ్రీ యుతులు కె. దుర్గయ్య, ఖాజామొహిద్దీన్, ప్రధాన కార్యదర్శులుగా శ్రీ యుతులు వి. గోపాలరెడ్డి, టి. అంజయ్య, ఎ. క్రిష్ణ, కోశాధికారిగా శ్రీ ఎం. శ్రీశైలం ఎన్నికయినారని, కార్యవర్గంలో 24 సభ్యుల పేరు ప్రకటిస్తూ, ఇంకా సభ్యుల పేరు రాగలవని అధ్యక్షులు శ్రీ దుర్గా భిద్రప్ప పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

సెంట్ తామస్ చర్చి యువజన సంఘం

సికిందరాబాదు మడ్‌ఫోర్ట్ పద సెయింటు ఆంథోని చర్చి యువజన సంఘం సర్వసభ్య సమావేశంలో ఈ కింది వారు ఎన్నికయినారు. అధ్యక్షులు కుమారి షీలా. ఉపాధ్యక్షులు: కుమారి జూలియట్, కార్యదర్శి శ్రీ డానియల్. కోశాధికారి శ్రీ జూలియస్ జాషువా.

రెండో బ్రాహ్మణ మహాసభ

జంటనగరాల రెండవ బ్రాహ్మణ మహాసభ ఈనెల 27వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రారంభమయి రాత్రి 8 గంటలతో ముగుస్తుంది. జంటనగరాలలోనుండే కాక రాష్ట్రం నలుమూలలనుండి ప్రతినిధులు హాజరుకానున్నారని అఖిల బ్రాహ్మణ సమాజాభివృద్ధి సంస్థ కార్యదర్శి శ్రీ కె. కామేశ్వరరావు 1-1-336/27 (చిక్కడపల్లి) తెలియజేశారు.

23 నుంచి సంజయ స్మారక క్రీడోత్సవాలు

న్యూఢిల్లీ, జూన్ 10: సంజయగాంధీ స్మారకార్థం ఈ నెల 23వ అఖిల భారత యువజన కాంగ్రెస్ (ఐ) క్రీడావారోత్సవాలు నిర్వహిస్తుంది. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఈ వారోత్సవాలను ప్రారంభిస్తారు. దేశం నలుమూలలనుంచి యువ కాంగ్రెస్ సభ్యులు వచ్చి ఈ క్రీడలలో పాల్గొంటారు. 30వ తేదీన శ్రీ రాజీవ్ గాంధీ (ఎం. పి) బహుమతులు పంచి పెడుతారు. జగదీష్ టైటర్ ఈ సంగతి తెలియచేశారు.

23వ తేదీన శ్రీ సంజయ్ వర్ధంతి జరుపుతారని, శాంతి వనంలో ఆయన సమాధివద్ద ప్రార్థనలు చేస్తారని చెప్పాడు. రక్తదానం శిబిరం కూడ నిర్వహిస్తారు.



భారత నౌకాదళానికి చెందిన నౌకదుసగిరి ఇటీవల పోర్టుబ్లయిర్, విశాఖపట్టణాల మధ్య సముద్ర మధ్యంలో నిర్వహించిన శిక్షణ విన్యాసాలలో పైలట్ అవసరంలేని విమానం ప్రయోగించబడిన దృశ్యం.

ఇళ్ళ పంపిణీలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కడప, జూన్ 10: కడప జిల్లా, జమ్మలమడుగులో రెవెన్యూ అధికారుల నిరక్ష్యంమూలంగా బలహీనవర్గాలకు ఇళ్ళస్థలాల పంపిణీలో తీవ్ర జాప్యం ఎదురవుతున్నదని జమ్మలమడుగు తాలూకా కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. వి. కేశవరావు ముఖ్యమంత్రి శ్రీ వెంకట్ రాంకు, ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ దాస్‌కు ఫిర్యాదు చేశారు.

రెవెన్యూ అధికారుల వైఖరి మూలంగా తాలూకాలో ప్రధాని 20 సూత్రాల కార్యక్రమం అమలు కుంటు పడిందనికూడా ఆయన అన్నారు.

గత ఏడాది 12 రోజుల నిరాహార దీక్ష తర్వాత 69 మంది ఎదుకలకు ఇళ్ళస్థలాం పట్టాలు లభించాయి. ఈ ఏడాది బలహీనవర్గాలవారు ఇళ్ళస్థలాలకు అర్జీలు పెట్టుకొని ఏడు నెలలైనా, పార్టీ కార్యాలయాల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగినా నిత్యావసర వరుకుల సరఫరాలో, ఇళ్ళస్థలాల పంపిణీలో జాప్యం తగ్గడంలేదని ఆయన ఆవేదన వెలిబుచ్చారు.

ఈ విధంగా నని జరగకపోతే ప్రజలకు ప్రభుత్వంపట్ల, పార్టీపట్ల నమ్మకం పోతుందని ఆయన అన్నారు. ఇలాగే జరిగితే తాము మరోసారి సామూహిక నిరాహారదీక్షలు జరుపుతామని ఆయన హెచ్చరించారు.

కేంద్రమంత్రి శ్రీ వెంకటేంకటి వెంకటసుబ్బయ్య తప్ప, తాలూకాకు వచ్చే మంత్రులెవరూ పార్టీ వాయుకులకు తెలపడం లేదని ఆయన అన్నారు.

సినిమాహాలు కొంతభాగం కూలి 27 మందికి గాయాలు

ఖమ్మం, జూన్ 10: ఇక్కడికు సమీపంలోని కారేపెల్లి గ్రామంలో వర్షంపడినందువల్ల ఒకసినిమా హాలు కొంతభాగం కూలిపోగా 27 మంది గాయపడారు వీరిలో ఒకరిపరిస్థితి ఆందోళనకరంగా వున్నట్లు తెలిసింది.

భాగ్యలక్ష్మి మిమ్ములను భాగ్యవంతుల్ని చేయనీయుండి.

భాగ్యలక్ష్మి
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర లాటరీ
Bhagyalakshmi
ANDHRA PRADESH STATE LOTTERY

3 మొదటి బహుమతులు

రూ.1 లక్ష

మొత్తం బహుమతుల విలువ : రూ 6,00,000
మొత్తం బహుమతుల సంఖ్య : 33,504
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా బహుమతులు గ్యారంటీ చేయబడినవి.
ఈ రోజే మీ టికెట్ కొనండి!
టికెట్టు వెల రూ.1/-
పరిమిత సంఖ్యలో టికెట్లు మాత్రమే అమ్మబడును.
ప్రతి వెల 8 మరియు 28 తేదీలో డ్రా.

ఒక్కొక్కటి

ANDHRA PRADESH STATE LOTTERIES
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర లాటరీలు

నేటి రాత్రి 9-30 గం॥లకు ఆకాశవాణి వివిధ భారతి హైదరాబాద్ మరియు విజయవాడ కేంద్రాల నుండి "భాగ్యలక్ష్మి" రేడియో కార్యక్రమం "గాన మాధురి" చిత్ర సంగీతం వినండి.

శ్రీ గోగినేని కనకయ్య ఓరియంటల్ డిగ్రీ కళాశాల,
తాడికొండ (పోస్టు), గుంటూరు జిల్లా, పిన్: 522 236

పనివి పెలవుల అనంతరం కళాశాల తేది 30-6-1982 నుండి తిరిగి ప్రారంభమగుచున్నది. ఓరియంటల్ డిగ్రీ కోర్సులో చేరుటకు X Class కృతార్థులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

బాల బాలికలకు ప్రత్యేకంగా హాస్టలు సౌకర్యము గలదు. వివరములు, దరఖాస్తు ఫారములు కళాశాల ప్రిన్సిపాల్ నుండి 0-50 పైసల స్టాంపులుతంటించిన పాంత చిరునామా కవరు పంపి పొందవచ్చును.

తాడికొండ, 4-6-82 } (సం) సూరం శ్రీనివాసులు, ఎం ఏ.
ప్రిన్సిపాల్.

డీలర్లకు గమనిక! స్టెయిన్‌లెస్ స్టీల్, క్రాకరీ, జనరల్ కిరాణా వర్తకులకు, ఎలెక్ట్రికల్ మరియు డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ — ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో డిలర్‌షిప్ కొరకు అనక్తిగల వ్యక్తులు ఎంక్వయిరీలు పంపుకొనవచ్చును.

అంజలి శ్రేష్ఠంగా పనిచేస్తుంది
కొబ్బరి ఖరీదులో తగ్గింపు అవుతుంది

అంజలి ANJALI®
వంట పరికరాలలో అత్యధిక శ్రేణి
పెద్ద షాపులన్నింటిలో లభించును
ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు
మహావీర్ ఎంటర్‌ప్రైజెస్
తిలక్‌రోడ్, హైద్రాబాద్ - 1, PH : 221198, 34819

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
హైదరాబాద్ వారి

నోట్ పుస్తకములు కొనండి!

ఈ దిగువ తెలిపిన రకముల నోట్ పుస్తకములు ప్రభుత్వ కంట్రోల్డు ధరలకు హైదరాబాదు, రాజమండ్రి, గుంటూరు, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపూరు, వరంగల్ మరియు కాకినాడల లోని నోట్ బుక్ డిపోల రిటైల్ కౌంటర్‌లలో అమ్మకమునకు లభించును.

రకము		రేటు
192 పేజీల బౌండు నోట్ పుస్తకము	.... ఒక్కొక్క నోట్ పుస్తకము	రు. 1-75
96 పేజీల బౌండు నోట్ పుస్తకము	.... ,, ,,	రు. 1-00
96 పేజీల బౌండు చేయని నోట్ పుస్తకము	.... ,, ,,	రు. 0-70
48 పేజీల బౌండు చేయని నోట్ పుస్తకము	.... ,, ,,	రు. 0-40

ఎక్సయిజు నోట్ పుస్తకాల అమ్మకం గురించి 1982 జూన్ 10 నుండి 25వ తేదీ వరకు ఈ దిగువ తెలిపిన [57 రిటైల్ కౌంటర్లు ఉదయం 10-00 గంటల నుండి మ॥ 1-00 గం. వరకు మరియు మ॥ 1-30 గం॥ నుండి 3-30 గం॥ వరకు తెరచి యుంచబడును.

1] ఏ. పి. ఎస్. టి. సి. నోట్ పుస్తకాల రిటైల్ కౌంటరు—ప్రదేశం: చాదర్‌ఘాట్ హైస్కూల్, అబిడ్‌రోడ్, హైదరాబాదు. [14-6-1982 నుండి]
2] - డిటో - - డిటో - ,, మహబూబ్ కాలేజి, హైస్కూలు, సికిందరాబాద్
3] - డిటో - - డిటో - ,, సెయింట్ ప్యాట్రిక్ హైస్కూలు, సికిందరాబాద్
4] - డిటో - - డిటో - ,, లాల్ బహాదూర్ స్టేడియం,
5] - డిటో - - డిటో - ,, నోట్ బుక్ డిపో, అజామాబాద్
} ఈ రెండు రిటైల్ కౌంటర్‌లు సంవత్సరం పొడుగునా ఆఫీసు వేళల్లో పనిచేయును

మరియు తేది 10-7-1982 నుండి 25-7-1982 వరకు ఉ॥ 10-00 గం॥ నుండి మ॥ 1-00 గం॥ వరకు మరియు మ॥ 1-30 గం॥ నుండి 3-30 గం॥ వరకు ఈ దిగువ ప్రదేశములలో కూడా తెరచి యుంచబడును.

1] ఏ.పి.ఎస్.టి.సి. నోట్‌బుక్స్ రిటైల్ కౌంటర్, ప్రదేశం: గవర్నమెంటు సిటీ కాలేజి, హైదరాబాద్.
2] - డిటో - - డిటో - ,, సైన్స్ కాలేజి, సైఫాబాద్, హైదరాబాద్ (మాసాబ్‌ట్యాంక్)

ఏ. పి. స్టేట్ కన్‌స్యూమర్స్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ [FEDCON] వారిచే మరియు ఏ. పి. స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి రిటైల్ కౌంటర్లు, ఏ. పి. స్టేట్ ఎసెన్షియల్ కమడిటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ మరియు ది హైదరాబాద్ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్, ది హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ మరియు జిల్లా పరిషత్ లచే కూడా నోటు పుస్తకములు విక్రయించబడును.

వైస్ ఛేర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరు,
ఏ. పి. స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
ఫతే మైదాన్ రోడ్, హైదరాబాద్ - 4.

DIPR No. 159/Advt/C3/82

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. జ్యేష్ఠ బ చవితి : శుక్రవారం

1982 క్రీ. సం. జూన్ 11, శుక్రవారం, బ. చవితి : ఉ. 7.23 శ్రవణం: రా. 1.34, వర్జ్యం : లేదు

1982 క్రీ. సం. జూన్ 12, శనివారం, బ పంచమి : వ. 9.20, ధనిష్ఠ: రా. 3.46, వర్జ్యం : ఉ. 5.56 మొదలు 7.41 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా నొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్.

[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. జ్యేష్ఠ బ. చవితి : శుక్రవారం

శ్రీ రామ్‌కి ఆహ్వానమా ?

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఇటీవలే శ్రీ జగజీవన్‌రామ్‌ను కలుసుకున్నప్పుడు ఆయనని తమ పార్టీలోకి రమ్మని ఆహ్వానించినట్లు తెలుస్తోంది తిక్కిన విషయాలు ఎలాగ ఉన్నప్పటికి శ్రీ రామ్ మంచి పరిపాలకుడుగా పేరు పొందారు. ఆయన నిర్వహించిన మంత్రిత్వపుశాఖలలో తక్కువ పేచీలు వచ్చే పని కొందరు అంటూ ఉంటారు. శ్రీ జగజీవన్‌రామ్ ఆరోగ్యం అంత బాగా లేనప్పటికి ఆయన రాజకీయాలలో ఇంకా చురుకుగానే తిరుగుతున్నారు 1969 లో కాంగ్రెసు మొదటిసారిగా చీలిపోయినప్పుడు శ్రీ జగజీవన్‌రామ్ యదార్థాలని గుర్తించి శ్రీమతి గాంధినే ఆశ్రయించారు. ఆమె బాగా దెబ్బతిన్నప్పుడు మాత్రం ఆయన స్వతంత్రంగా వ్యవహరించడానికి వెనుదీయలేదు. శ్రీ జగజీవన్‌రామ్‌వలె శ్రీమతి గాంధికి దూరమయిన మాజీ కొత్త కాంగ్రెసు నాయకులు మరి కొందరు లేకపోలేదు. శ్రీమతి గాంధి విజయానికి అడవారి, హరిజనుల, మహమ్మదీయ మతానికి చెందిన వారి ఓటులే ఎక్కువ తోడుపడుతున్నట్లు రాజకీయ వ్యాఖ్యాతలు చెబుతున్నారు. శ్రీ జగజీవన్‌రామ్ కేవలం ఒక హరిజన నాయకుడు మాత్రమేకాదు కాని ఆయనకి హరిజనులలో మంచి పలుకుబడి ఉన్నదని అనుకోవాలి అయితే ఆయన శ్రీమతి గాంధి పలుకుబడికి అవరోధం కాలేకపోయారు. ఆమె కొన్ని ప్రాంతాలలో ఇంకా ఘనంగానే గెలువగలుగుతున్నారు. శ్రీమతి గాంధి పద్ధతి కలుపుకురావటం కాదు. ఆమె విభజించడంలోనే ఎక్కువ చాకచక్యం కలవారు. తమ ప్రయోజనాల కోసం కాంగ్రెసు పార్టిని చెడగొట్టటానికి ఆమె విమాత్రం సందేహించలేదు. ఇప్పుడు శ్రీ జగజీవన్‌రామ్ పట్ల కొంత సౌమ్యంగా ప్రవర్తిస్తున్నారంటె ఏదో ప్రయోజనం ఆశించే అయిఉండాలనిపిస్తుంది. శ్రీ యశ్వంతరావు బలవంతరావు చవాన్ తిరిగి శ్రీమతి గాంధి పార్టిలో చేరి రాజకీయాలలో ఇంచుమించు మూలపడిపోయారు. శ్రీ జగజీవన్‌రామ్ కాంగ్రెస్ (ఇందిర) పార్టి సభ్యులయితే ఆయనకి ఇంత దుర్గతి పట్టకపోవచ్చు గాని స్వాతంత్ర్యం అనదగినది కొంచెం కూడా ఉండదనవచ్చు. రాష్ట్రపతి ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని శ్రీమతి గాంధి శ్రీ జగజీవన్‌రామ్‌ని తమ పార్టిలో చేరమని అడుగుతున్నారేమో తెలియదు.

ఇస్రాయిల్ - లెబనాన్ యుద్ధం

ఇస్రాయిలవారు హఠాత్తుగా లెబనాన్‌యొక్క దక్షిణ ప్రాంతంమీద దాడి చేయడం ఆశ్చర్యం కలగించేట్టుగా ఉంది. కొన్ని లక్షల జనాభాతో ఈ దేశం అప్రమత్తతతో వ్యవహరించడం అవసరం, గెరిల్లాలతో యుద్ధం చేయటమూ తప్పదు కాని, యూరోపు నుంచి వచ్చి ఇస్రాయిల్‌లో స్థిరపడిన యూదులు కొంచెం దూరదృష్టిని అలవరచుకొనడం అవసరం. వారు కొంతకాలంపాటు కొన్ని యుద్ధాలు గెలువవచ్చుకాని ఎంత కాలమని అరబ్బులతో పోట్లాట పెట్టుకుంటారు? చరిత్రలో అతి సాధువులుగా పేరు పొందిన యూదులు ఒకప్పుడు ఒకనాడు సామ్రాజ్యాలు ఏలిన అరబ్బులని జయించటం ఒక విశేషం. చమురు లేక పెట్రోలు సంపదతో భారి ఎత్తున ఆయుధాలు కొనుక్కునే అరబ్బు దేశాలని వారు ఎల్లకాలమూ గెలవగలరనుకొనటం వారపాటే అవుతుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలవారు ఎన్నో విధాలుగా కొన్ని అరబ్బు దేశాలతో స్నేహంగాఉండవలసివస్తోంది కాని, అమెరికాలో యూదులు పలుకుబడికలవారు కనుక ఇస్రాయిలని కాదనిఉమూ వారికి పిలుకారుండా వుంది. అంతేకారుండా అరబ్బు. ఇస్రాయిలు తగాదాలలో రష్యా అరబ్బుల పక్షమే ఉన్నట్లు భావించాలి సూయజు కాలవ జాతీయం చెయ్యటంవలన వచ్చిన యుద్ధంలో రష్యా, అమెరికాలు రెండూ ఒకపక్కే ఉన్నప్పటికి నేటి పరిస్థితి వేరు. సుమారు యాభయి సంవత్సరాల కింద హిట్లరు యూదులకి వ్యతిరేకంగా యుద్ధం ప్రారంభించినప్పుడు కాని, నాజీలు యూదులని పెద్దఎత్తున హత్యచెయ్యటం మొదలు పెట్టినప్పుడు కాని పాశ్చాత్యదేశాల వారు కలిగించుకొనలేదు.

ఎప్పుడో ఒకప్పుడు అరబ్బులదే పయిచెయ్యి కాకతప్పదు. అందరితోనూ వైరం పెంచుకొని ఇస్రాయిలు చెయ్యగలిగినది ఏమీ ఉండదు ఈసత్యాన్ని ఆ దేశం నాయకులు తెలుసుకోవాలి. అరబ్బులలో తీవ్రవాదులు సయితం ఇస్రాయిలు ఉనికిని గుర్తించడం మంచిది. ఈ విషయంలో తటస్థదేశాలుగా పిలువబడేవి చెయ్యగలిగినది ఎంతోకొంత ఉంటుంది అతి త్వరలో ఇస్రాయిలు, లెబనాన్‌యుద్ధం ఆగిపోగలదని ఆశించాలి.

భారత్‌లో గోవధ నిషేధం ఎందుకు ?

1966లో గోవధ నిషేధించవలసినదిగా ప్రభుత్వం మీద ఒత్తిడినితెస్తూ పూరీ మఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్యులు ఆమరణ నిరాహార దీక్షను మొదలుపెట్టారు. ఆ ఆందోళనలో ఒకభాగంగా అత్యధికసంఖ్యలో వివిధ ప్రాంతాలలోని సాధువులు పార్లమెంటు భవనంవరకు పాదయాత్ర చేశారు. ఈ ఆందోళన ఫలితంగా గోవధ నిషేధించబడకపోయినా ఆనాటి గృహ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాగారు తన మంత్రి పదవిని కాపాడుకోలేకపోయారు.

తిరిగి ఎమర్జెన్సీ రోజులలో సర్వోదయనేత శ్రీ వినోభాభావే గారు అదే ప్రశ్నమీద నిరాహారదీక్ష పూనబోతున్నట్లు ప్రకటించారు. శ్రీమతి గాంధి వెంటనే ఒక ప్రకటన చేస్తూ పశ్చిమ బెంగాలు, కేరళ రాష్ట్రాలలో మినహాయించి తదితర ప్రాంతాలలో గోవధను సత్వరం నిషేధించే ప్రయత్నాలు చేస్తామని, ఈ రెండు రాష్ట్రాలలోను గోవధను ఒక ఏడాది కాలంలో నిషేధించే ప్రయత్నాలు చేయగలమని హామీ ఇచ్చారు. అయితే అక్కడ శాసనాధికారంగల మార్క్సిస్టు కమ్యూనిస్టు ప్రభుత్వాలు అందుకు లంగీకరించలేదు. ఆ తరువాత జనతాపార్టీ అధికారంలో ఉండగా తత్కాలీన ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి ఈ ప్రభుత్వాలను గోవధ నిషేధించవలసిందంటూ తిరిగి అభ్యర్థించారు. అయినా ఫలితం లేకపోయింది.

కేరళ, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలను మినహాయించి తదితరరాష్ట్రాలలో గోవధ నిషేధించబడినది. ఈ రెండు రాష్ట్రాలలో సహితం పశువులను చంపేందుకు కొన్ని ప్రతి బంధకాలు ఉన్నాయి. పశ్చిమ బెంగాలులో 14 సంవత్సరాలకన్నా తక్కువ వయస్సు కలిగి, ఆర్థికంగా ఉపయోగపడే పశువులను చంపరాదు అనే ఆంక్ష ఉంది. అదే విధంగా కేరళలో 10 సంవత్సరాల లోపు, ఆరోగ్యవంతమైన పశువులను చంపడం నేరంగా పరిగణించుతారు.

ఒకనాణేనికి రెండు పక్కలున్నట్లే, గోవధ నిషేధంకు సంబంధించిన వారిలోను రెండు వర్గాలున్నాయి. ఒకరు గోవధ నిషేధించాలని పట్టుబడితే వేరొకవర్గం నిషేధం అనవసరం అని వాదించుతారు, భారత ప్రభుత్వం తనకు తానుగా ఏ నిర్ణయం తీసుకునే స్థితిలో లేదు.

గోవధను నిరోధించాలని కోరుకునేవారిదృష్టిలో రాజ్యాంగం ప్రకారం గోవుల రక్షణ, ఉన్నతి ఆదిగా గల విషయాలు రాష్ట్రాల జాబితాలో ఉన్నాయి. రాజ్యాంగాన్ని సవరించకుండా కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం కలిగించుకోలేదు.

"అంచనాల ప్రకారం దేశంలోని 8 కోట్ల పశువుల ఉమ్మడి శక్తి 4 కోట్ల అశ్వశక్తికి సమానం. గ్రామ ప్రాంతాలలో ట్రక్కులు, ట్రాక్టరులు ఆర్థికంగా లాభదాయకం కావు. కేవలం పశువుల మీదనే మన వ్యవసాయరంగం ఆధారపడిఉంది. ముఖ్యంగా గ్రామాలలో ఈ స్థితి రానున్న 50 సంవత్సరాల వరకు కొనసాగుతూ ఉంటుంది అంటారు బెంగుళూరులోని ఇండియన్ మేనేజ్‌మెంట్ డైరెక్టరు డా. ఎన్. ఎస్. రావు స్వామిగారు.

దేశంలో రవాణా సౌకర్యాలు వానాటికి అధికమవుతున్నా, 22 శాతం సామానులు, నిత్యావసర వస్తువులు ఆహార ధాన్యాల రవాణా బళ్ళ మీదనే జరుగుతున్నది. అంటే రవాణా రంగంలో పశువులు కీలకమైన పాత్రను నిర్వహించుతున్నాయనేది నిర్వివాద అంశం.

"గోవధను నిషేధించాలని కోరుకొనడం అవ్యవహారికంకాదు. ఆర్థిక దృష్ట్యా ఇది అనివార్యం. రాష్ట్ర ఉన్నతికి ఇది ఎంతో అవసరం. భారత దేశంలో ప్రతి సంవత్సరం 90 కోట్ల టన్నుల పేడ లభిస్తుంది. టన్ను ధర మారు రూపాయలైనా ఈ పేడఖరీదు 9000 కోట్ల రూపాయలకు మించి ఉంటుంది. అందువలన గోవుల పేడవలనే దేశానికి బహు మూల్యమైన ఆర్థిక లాభం చేకూరుతున్నది అని గాంధి శాంతి ప్రతిష్ఠాన్ అధ్యక్షులు శ్రీ టి. సి. సరాఫ్‌గారు అంటారు.

ప్రముఖ అర్థశాస్త్రవేత్త డా. కె. ఎస్. రాజుగారు గోసంతతి అభ్యుదయాన్ని కాంక్షించుతు అతి స్పష్టంగా గోవధ నిషేధించడం ఎందుకు అవసరమో ఇలా తెలియజేస్తున్నారు. భారతదేశం ఆర్థికంగా వెనుకబడిన దేశం. ఇక్కడ పిడరికపు గీతకు క్రిందనున్నవారి సంఖ్య అధికం. పాలు, పాలలో తయారైన ఆహారాలు గోమాంసంకన్నా చవుక. మన దేశపు ప్రజలు గోమాంసం కొని తినే స్థితిలోలేరు. అందువలనే గోమాంసం అత్యధికంగా విదేశాలకు ఎగుమతి అవుతున్నది.

గోసంరక్షణ విషయంలో విదేశాల భూమికను ఉదహరిస్తూ "ఈ శతాబ్దపు మూడవ దశాబ్దంలో చైనాలోని హాంగ్‌స్టన్ క్షేత్రంలో ఆరోగ్యవంతమైన లేదా ఆర్థికంగా ఉపయోగపడే గోవులను వధించడం ప్రతిబంధించడం జరిగింది' అంటారు డా. కే. ఎస్. రాజు. "అక్కడ గోవులను చంపిన వారు బహిరంగంగా క్షమాభిక్ష అర్థించవలసి కూడా ఉంది" అంటారు.

మొగలు కాలంలో గోహత్యపై ప్రతి బంధకం ఉండేది. అశోకుని కాలంలోని గోరక్షణకు సంబంధించిన రాజాజ్ఞతోపాటు అక్బరు పాదుషా ఈ విధంగా ఫర్మానాను జారీచేసినట్లు చరిత్ర సాక్ష్యం చెప్తుంది. "భారత దేశంలో రైతులకు వెన్నెముక గోవు. అందువలన గోవులను రక్షించవలసిన పరమ కర్తవ్యం మనది' అని ఆ ఫర్మానా సారాంశం.

[ఇంకా వుంది]

— గుమ్మా నిత్యరత్నాభిరామ్

"కుతి ఎడమైతే పొరపాటే"

1174లో 'బొనానో' అనే శిల్పి, పైసా గోపురాన్ని ఇటలీలో నిర్మిస్తున్నప్పుడు నేల తీరును సరిగా అంచనా వేయలేక పోవటంవల్ల, పైసా గోపురపు పునాది పడదుగులు చాలంటూ తీర్మానించుకొని నిర్మాణం కొనసాగించాడు. నిర్మాణం పూర్తి కాకమునుపే భూమిలో సరైన గట్టితనం లేకపోవటంవల్ల అర్థాంతరంగా ఆ నిర్మాణం ఆపివేయవలసి వచ్చింది। ఇలా పని ఆగిపోవటంవల్ల ఆ నిర్మాణం ఆగిపోవటమే కాక, మరో కొత్త పద్ధతిలో దాన్ని నిర్మించవలసి వచ్చింది। ఫలితంగా కొన్ని కోట్లు నష్టాన్ని ఇటలీ భరించింది। 1350లో ఆ నిర్మాణం పూర్తయ్యేప్పటికి క్రింది మూడంతస్తులు ఒక రూపంలో పై అయిదంతస్తులు మరో రూపంలో కిట్టారు. ఇదంతా కేవలం ఆపైసా గోపురం వాలిపోకుండా ఉంచటానికి చేసిన ప్రయత్నమే। ఇన్ని బొరపాట్లు చేయవలసి వచ్చింది కేవలం మొదట్లో బొనానో చేసిన బొరపాటువల్లనే। ఇప్పటికీ ఈ గోపురం సంవత్సరానికి అంగుళంలో నాలుగో వంతు గరిమ నాభి స్థానం నుంచి ఒక ప్రక్కకు వొరుగుతూ ఉన్నది.

* * *

ప్రతి ఏడూ అమెరికా దేశం రాకెట్లనుఅంతరిక్షంలోకి ప్రయోగించటానికి కొన్ని వేల కోట్లు ఖర్చు పెడుతోంది। అలాంటి ప్రయోగాల్లో ఒకటి 22 జులై నెల 1962 లో చేసింది। ఆకాశంలో కొంత ఎత్తుపోయాక రాకెట్‌లో కొన్ని అరలు పాటంతట అవే విచ్చుకొని కొంత భాగం క్రిందకు పడిపోతే, మరికొంత భాగం భూమ్యాకర్షణ శక్తిని అధిగమించి అంతరిక్షంలో ముందుకు చొచ్చుకుపోతుంది।

రాకెట్లు ఇలా పనిచేయటానికి క్రింద భూమి మీద కొన్ని కంప్యూటర్లు పైన అంతరిక్షంలోకి ఎగిరే రాకెట్లకు సంకేతాలు అందిస్తుంటాయి. ఇలా జరుగుతుండగా క్రింద వున్న కంప్యూటర్ ఒక హైఫన్ గురు (చిన్న విరామ చిహ్నం) పొరపాటున మరచిపోయింది. ఈ చిన్న పొరపాటు వల్ల ఆ రాకెట్ పయనించవలసిన ఉద్దేశమార్గానికాక మరో తప్పు మార్గాన ప్రయాణం చేసింది. పర్యవసానంగా ఆ చిన్న పొరపాటువల్ల రెండున్నర కోట్ల డాలర్ల ఆర్థిక నష్టం జరిగిందట.

* * *

అమెరికాలోని పత్రికల్లో "న్యూయార్క్ టైమ్స్" అన్న పత్రికకు ఏ పత్రికకూ లేని ప్రత్యేకత వుంది. ఈ పత్రిక 1920 లో ప్రొఫెసర్ రాబర్ గొడార్డ్ అనే అంతరిక్ష పరిశోధనా శాస్త్రజ్ఞుణ్ణి చాలా హీనంగా ఎగతాళి చేసింది. ఇంతకీ జరిగిందేమిటంటే ప్రొఫెసర్‌గారు కొత్తగా ఒక విషయం చెప్పాడు. ఆ విషయ వివరణ ప్రకారం శూన్యములో ప్రాణవాయువులేని చోట కూడా రాకెట్‌లాంటిది ప్రయాణం చేయగలమా—అని।

అప్పటికున్న శాస్త్ర పరిజ్ఞానానికి అది పూర్తిగా భిన్నమైన విషయం కావటాన "ప్రొఫెసర్‌గారికి చిన్న ఎలిమెంటరీ స్కూలు విద్యారికి పున్న పాటి సైన్సు పరిజ్ఞానం లేకపోవటం సిగ్గుచేటు। అంటూ న్యూయార్క్" టైమ్స్ పత్రిక ఘాటుగా విమర్శిస్తూ ఎగతాళి చేసింది. అయితే అపోలో దిగ్విజయంగా 1969 లో శూన్యంలో ప్రాణవాయువులేని చోటు ప్రయాణించింది. వెంటనే (అరశతాబ్దానికైనా) ఆ పత్రిక ఆ ప్రొఫెసర్‌గారికి క్షమాపణ చెప్పుకుంది ఎంతో పేరు ప్రఖ్యాతులున్న ఒక అగ్రశ్రేణి పత్రిక అలా బహిరంగంగా క్షమాపణ చెప్పటం ఆ పత్రికకు ఇప్పటికీ అదే మొదటి సారి

టర్కీ ప్రభుత్వం భూమి లీరును సరిగా అంచనా వేయలేక కొన్ని కోట్ల ఖర్చుతో కొన్యా అనేచోట ఒక డ్యామ్ నిర్మాణం చేసి తమ దేశంలోని అనేక భూముల్ని సారవంతం చేయాలని నిర్ణయించుకుని పని పూర్తి చేసింది। అయితే ఈ డ్యామ్ నీరు నిలిచే చుట్టుపట్ల ఎక్కువగా నున్నపురాతి గనులు భూమిలో ఉండటంవల్ల ఈ డ్యామ్‌లోకి వచ్చిన నీళ్ళు వచ్చినట్లు ఈ సున్నపు రాతి గనులు పీల్చేస్తూ వుండటంవల్ల ఈ డ్యామ్ నిర్మాణం వృథా అయిపోయింది. ఫలితంగా కొన్ని వేల కోట్లు నష్టం।

—మిత్ర శ్రీ

విషేధం ఎత్తి వేయాలి

ఆర్యా ! ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాదాపు 5 సం. నుండి ఉపాధి కల్పనా కేంద్రాల ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయడం నిలిపివేసింది. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారు. దీనివలన ఉపాధి కల్పనా కేంద్రాలలో చాలా సం. రాల క్రితం తమ పేరు నమోదు చేసుకొన్న సీనియారిటీ కలిగియున్న నిరుద్యోగులకు అన్యాయం కలుగుతున్నది. దీనికి తోడు మన ప్రభుత్వం ఉద్యోగ వయః పరిమితి 55 సం. రాలనుండి 58 సం. రాలకు పొడిగించింది. దీనివలన చాలమంది నిరుద్యోగులు నష్టపడుతున్నారు. ఈ మధ్య సెన్సస్ లెక్కలలో పాల్గొన్న వారికి హెచ్చు ప్రాతినిధ్యం ఇస్తున్నారు. దీనివల్ల కూడా విద్యావంతులైన నిరుద్యోగులకు నష్టం కలుగుతుంది.

మన ఇరుగు పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, కేరళలలో విద్యావంతులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తున్నారు. 5 సం. రాలు గడుస్తూ ఎంప్లాయ్‌మెంటులో పేరు నమోదు అయివున్న వారికి "నిరుద్యోగ భృతి" చెల్లించాలని మరియు వెంటనే ఎంప్లాయ్‌మెంటు మీద నిషేధం ఎత్తివేసి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఎంప్లాయ్‌మెంట్ల ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతున్నాము.

—దాయెవార్ గంగాధర్, 1—1—82 జవహర్‌లాల్‌రోడ్, నిజామాబాద్—1.

గజేంద్రమోక్షంకోసం....

ఆర్యా, గ్రంథాలయాలసీబ్బంది కష్టాలని గమనించి వాటిని తొలగించే వారు కరువయ్యారు. వారు గజేంద్రునిలాగ మోక్షం కోసం ఎదురు చూస్తున్నారు కాని ఇంకా అది రావటంలేదు.

కె. వెంకటరాములు, బ్రాంచి లైబ్రేరియన్, గద్వాల (మ.న)

జిల్లా పేరు

ఆర్యా, ఆంధ్రపత్రిక 26.5.82లో హిందూపురం జిల్లా కేంద్రంగా,రాష్ట్రపతి పేరిట కొత్త జిల్లా ఏర్పాటు: కోరినారు. యిది సమంజసమే. మన ప్రకాశంగారి పేరిట ఒక జిల్లా ఏర్పాటు చేసినట్లుగానే, వీరి పేరిటనూ, మరియు మనకు రాష్ట్రపతిగా, ఆత్మార్పణచేసిన మహామనీషి, అయిన శ్రీపొట్టిశ్రీరాములు పేరిట ఒకజిల్లాను ఏర్పాటు చేసి, వారల ఋణము తీర్చుకుంటూ, వారిని స్మరణ చేసుకుంటూ, ముందు తరముల వారికి మార్గదర్శకులగునట్లుగా చేయటం చాలా అవసరం. ఈ విధంగా అయినా, మన భక్తి ప్రపత్తులు చూపటం మన కర్తవ్యం గనుక ప్రభుత్వంవారు వెంటనే తగు చర్య తీసుకొన ప్రార్థన.

—కోట వరప్రసాదరావు, కొత్తపేట, తెనాలి.

పట్టాభాయులు

ఆర్యా ! 'పట్టాభాయులు' అనువారు రాష్ట్రములో బహు కొద్దిచోట్ల మైనారిటీలుగా ఉంటున్నారు. వీరిలో ఎక్కువమంది కడు బీదవారు. వీరో కూలిపని చేసుకొని పొట్ట నింపుకుంటున్నారు. తక్షణం పట్టాభాయులను వెనుకబడిన తరగతిలో చేర్చాలి.

—చేరెడ్డి శ్రీరామిరెడ్డి, పాదలకొండపల్లె, గిద్దలూరు తాలూకా ((ప్రకాశం)

పరమత సహనం

ఆర్యా! 'పరమతసహనం' అనే లేఖకు "ఏదితప్పు" అని లేఖలు చదివిన తరువాత ఈ ఉత్తరము వ్రాయకుండ ఉండలేకపోతున్నాను. శ్రీ దానియల్ గారి వాదాన్ని చదివిన నేను క్రైస్తవుడిగాఆశ్చర్యపడిపోయాను. అనవసరంగా "విశ్వహిందూపరిషత్‌ని"ద్వేషించడము ఆయనగారి మత పిచ్చి ఎంతఉందో అర్థమవుతుంది. అసలు కన్యాకుమారి జిల్లాను, అధికశాతము క్రైస్తవులున్నంతమాత్రాన 'కన్నెమేరి'జిల్లాగా మార్చవలికోరడం, "ఏదితప్పు"ఉత్తరంలో వ్రాసిన విధంగా త్రాగిన రొమ్ముగుద్దె లక్షదాలే. అసలు డేనియల్‌గారి తాతముత్తాతలు హిందువులు కారా? పవిత్ర హిందూదేశం (భారతదేశం) లో జన్మించిన వ్యక్తి మధ్యలో క్రైస్తవమతాన్ని స్వీకరించినంతమాత్రాన వారి రక్తం హిందూ రక్తంకాదా? ఇక్కడ ఇంకోవిషయాన్ని గుర్తుచేస్తున్నాను. కేవలం ఆర్జల్లో స్వల్పమైన ఆనవరాలకు, "విదేశీయ క్రైస్తవ మిషనరీల" ఎరకు అలవెయ్యాలనాడు, నేను, నా స్వంతకులము "ఇది" అని చెప్పుకోలేని దుర్భాగ్యపు స్థితిలో వున్నాము. ఈరోజు నిజంగా నేను భారతీయుణ్ణి, నేను హరిజనుణ్ణి (మాల—మాదిగ)అనిగుండెమీద చెయ్యి వేసుకొని చెప్పే ధైర్యం ఎవ్వరికుంది? క్రైస్తవులు అనగానే కర్రికి కిరిటము పెట్టినట్లు అనుకుంటే పొరబాటు. నా తల్లిదండ్రులు క్రైస్తవులైనందుకు, నేను యీరోజు ధైర్యంగా హరిజణ్ణి అని చెప్పుకునే అర్హత కోల్పోయాను. నా స్వంత అభిప్రాయం ఏమనగా, అది ఆంధ్ర క్రైస్తవులు అంతా తిరిగి 'విశ్వ హిందూ పరిషత్'లో చేరి పునీతులు కావలెనని నా ఆకాంక్ష. విశ్వ హిందూ పరిషత్ కూడా సర్వలంగాఉన్న అంటరాని తనాన్ని నిర్మూలించాలని నా విజ్ఞప్తి.

—రాచపూడి జాన్ సుకుమార్, 36, 301, కుమ్మరివీధి, కర్నూలు.

మా గ్రామం పరిస్థితి

ఆర్యా! గుడ్డదపాళ్లలో బడిలేదు, వీధిదీపాలు లేవు, గ్రంథాలయం లేదు. కరెంటు కూడా లేదు. చెరువు కరువయింది. బస్‌రాదు.

— జి. వి. నాగిరెడ్డి, గుడ్డదపాళ్లి, మడకశిర తాలూకా (అనంతపురం)

ఒకపూట బడులకై మనవి

ఆర్యా, ఎండలు తీవ్రమై, పడగడ్డులు చిస్తున్న తరుణంలో ఈ నెల 14వ తేదీ నుండి రాష్ట్రంలోని పాఠశాలలు పున: ప్రారంభింపబడుచున్నవి. మండు టెండా నుండి, పిడుగడ్డుల నుండి బాలబాలికలకు తగి రక్షణ కల్పించు నిమిత్తమై రంజాన్ 14వ తేదీ నుండి నెలాఖరు వరకు పాఠశాలలు ఉదయం పూట మాత్రమే. (నేనే నెలవులకు ముందు ఏనినేనా గీతిగా) నిర్వహించబడునటుల సత్వరమే తగు ఉత్తర్వులు జారీ చేయగలందులకు గౌరవనీయులైన విద్యాశాఖా మంత్రిగారికి పత్రికా ప్రకటన ద్వారా మనవి చేయుచున్నాను.

—నిడుమోలు వెంకటేశ్వర ప్రసాద్, అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్, మచిలీపట్నం శాఖ.

ప్రమాదకరమైన వంతెన

ఆర్యా ! వందిగామనుండి మధిరకు వెళ్లే ఆర్. అండ్ బి. వారి రోడ్డు 12 వ కిలోమీటరులో మునిపటి మెయిన్ ఛానల్‌పై, పూర్వం నిర్మించిన చిన్న వంతెన వున్నది. వందిగామనుద్దా మునిపటి పై వంతెన ఏర్పడినది మొదలు, యీ రోడ్డుపై ప్రతిదినము అనేక బస్సులు, లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు రాకిలిబగళ్లు ప్రయాణం చేస్తున్నాయి. యీ వాహనాల అస్సీ 12 వ కిలో మీటరులో వున్న వానల్ వంతెన గీదుగా వెళ్లవలసి ఉన్నవి.

ఇది అతి పూరాతనమైనది. ఇరుకైనది, టర్నింగ్ చేసుకోడానికి తగినంత వసతి లేనిది అగుటవలన తరుచూ వాహనాలు దీని అంచులను (గోడ లేదు) గుద్దుతూ పోతుంటాయి. ఎప్పుడైనా, ఏదైనా ప్రమాదము వంతపించినట్లయితే కొన్ని నిండు ప్రాణాలు బలి అయిపోగలవు.

అసలు ఇది పి.డబ్ల్యు.డి.వారి అధ్వర్యములోనిది. కాని, దీనిని ఆర్. అండ్ బి. వారికి స్వాధీనపర్చినామని అంటున్నారు. మరి ఆర్. అండ్ బి. వారు యీ రోడ్డుకు సంబంధించిన, కల్వర్ట్స్ వగైరాలు పని చేయిస్తున్నారే కాని, యీ ప్రమాదభరితమైన బ్రిడ్జిని గురించి ఎందుకు ఆలోచించలో దురాగ్యాం కనుక, ఇప్పటికయినా ఆర్. అండ్ బి. వారు దీనిని పునరుద్ధరించి ప్రజల ప్రాణాలను కాపాడవలసిన అవసరం ఎంతైనా కలదని మనవి చేయుచున్నాను.

—యస్. హనుమంతరావు, వి. ఎస్. రామిరెడ్డిపల్లి (కృష్ణా)

యుద్ధకాండ

భూమిపోల సద్మనాభస్వామి

9వ సర్గ

యావత్పురీ పురా మహతీ
దుర్ధర్షా హరివాహినీ
నావస్కంధ తినోలంకాం
తావత్సీతా ప్రదీయతామ్ 18

చూడడానికీ దరిజేరడానికీ సాధ్యంకాని మహాంతమైన వానర సేన మనలంకను పాడుచెయ్యకముందే సీతను ధర్మవర్తనుడైన రామునకు అప్పగించడం మంచిది.

వినశ్యేద్ధి పురీలంకా
శూరాస్సర్వే చ రాక్షసాః
రామస్యేద యితాపత్నీ
స్వయంనయ విదీయతే 19

ధర్మప్రవర్తనుడైన రామునకు ధర్మపత్నియైనసీతను స్వయంగా తీసుకు వెళ్లి అప్పగించకపోతే పిరికి సింగపు గడ్డలాగు రాణిస్తున్న యీలంక, సింహాల్లాంటి రాక్షసులూ నాశనం అయిపోతారు.

ప్రసాదమ్త్వాం బంధుత్వాత్
కురుష్వ వచనంమమ
హితంపథ్య మహంబ్రూమి
దీయతామస్య మైథిలీ 20

నాకునువ్వు పితృసమానుడవైన పోదరుడవుకాబట్టి ఇంతగా చెబుతున్నాను. నామాట విను. నేను చెప్పేదిమంచిది, మంచినికలిగించేదిన్నీ. సీతను తీసుకుని వెళ్లి రామునకు అప్పగించు.

[పశేషం]

దినఫలం

11-6-1982 శుక్రవారం

శక సం. 1904 జ్యేష్ఠం— 21

* మేషం : వివిధ విషయాలలో జోక్యం కలుగజేసుకొనే దినం. వివిధ వనుసేకరణకు అవకాశమున్నది. ధనదాయంగల దినం. ఉద్యోగంలో అనుకూలమే.

* వృషభం : ధనలబ్ధికి అవకాశమున్నది. ప్రతివిషయంలో మీరు శ్రమిస్తే అనుకూలఫలం లభిస్తుంది. నలుగురిలో పేరుప్రతిష్ఠలకు అవకాశంగల దినం

* మిధునం : ఆదాయమున్నది. సులభంగా మీ ఆలోచనలు ఫలితానికిరాగలవు. రాజకీయంగా మీకు అనుకూలత చేకూరగలదు. కళారంగానుభవం గల దినం

* కర్కాటకం : శుభదాయకదినం. మంత్రసిద్ధులను కలిసికోగలరు. అనవసరమైన గొడవలకు దారితీయగలదినం. సాయంకాలానికి ఒకానొక విషయంలో మేలు చేకూరగలదని గ్రహించాలి.

* సింహం : అప్పులవారివత్తిడి అధికమవుతుంది. రాబడిలోవిశేషం ఏమి కనిపించదు. ఉద్యోగంలో పెద్దగా అనుకూలత చేకూరగలదు.

* కన్య : ధనలబ్ధిగల దినం. కార్మిక వర్గానికి, వైద్యవృత్తి యందున్నవారికి మేలుచేకూరగల దినం. అధికారుల అదరాభిమానాలుగల దినం

* తుల : మేలు కోరేవారు లాభం మీకు చేకూర్చేవారు, మాటమన్ననకు సహాయపడేవారు, మీకో అన్నివిధాలా సహాయపడేవారు ఈ దినం మీకు తటస్థపడుతారు.

* వృశ్చికం : సభాగౌరవం కొందరకు, నూతనాంశాలలో జోక్యం కొందరకు, రాజకీయంగా అనుకూలత చేకూరుట కొందరకు చెప్పదగినముఖ్యాంశాలు.

* ధనుస్సు : మీకోసహకరించి, మేలు చేయగలవారు మీ తెలివితేటలు రాణించుటకు అవకాశాలు కల్పించగలవారు నూతనవసుసేకరణకు సహాయపడేవారు తటస్థపడుతారు

* మకరం : అనుకూల పరిస్థితులు అన్నిరంగాలలో మీకు చెప్పదగిన అంశాలు. క్రియవిక్రియలలో లాభదాయక దినం, ఆప్రయత్నధనలబ్ధిగల దినం.

* కుంభం : నూతనవిషయాలు తెలుసుకొనుటకు, నూతన వస్తువేకరణకు, నూతనవ్యాపార ప్రారంభాన్నిగూర్చి యత్నించుటకు అనుకూలదినమే.

* మీనం : ప్రజారంగంలో, పత్రికారంగంలో మీకు పేరుప్రతిష్ఠలు అధికమగుదు శయింపగలవు. పోయిగా అనంతరం కించిత్తుధనలబ్ధితో దినం గడుపవలసి ప్రసిద్ధులతో సమాగమం చెప్పదగిన దినం.

విద్వాన్ కొటునిత్యరంగయ్యశాస్త్రి

మాఊరి సమస్య

(ఈక్రింది మాఊరిసమస్య పంపిన వారందరికి ఒకనెలరోజులపాటు ఆంధ్రపత్రికి పంపుతాము. నౌకర్యాన్ని బట్టి విజయవాడ, హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపుతాము. ఈ సమస్య పోస్టు కార్డులపై మాత్రమే వ

శివాజీ మహారాజ్

పురిపండా సుబ్బారావు

[విన్నటి సంచిక తరువాయి]

78

బ్రాహ్మలు! బ్రాహ్మలు!

రాయగడ్ అంతటా ఒకే కోలాహలం! ఒకటే సందడి!

ఎక్కడ చూసినా జనసముద్రం! అందులో సగం మంది బ్రాహ్మణులే

భారతదేశం నలుమూలల నుండీ వచ్చి చేరిన బ్రాహ్మణులు!

ఎన్ని భాషలు!

అయితే అందరికీ కాస్తోకూస్తో వచ్చిన సంస్కృతమే తెగ విన బడుతోంది.

ఉన్నవాళ్ళు చాలక కాబోలు, ఇంకా వస్తున్నారు. దుర్గంలోనికి రాక పోకలకు ఎవరికీ అంతరాయం లేదు. అయినా మరాఠీ సిపాయీలు ప్రతివాళ్ళనీ ఓ కంట కనిపెడుతూనే ఉన్నారు.

శివాజీ మహారాజుగారి రాజ్యాభిషేకం రేపేకావడంతో అలజడి పర్యవసానంగా ప్రబలిపోయింది.

అలాంటి రాయగఢ్ దుర్గప్రాంగణంలోనికి అడుగుపెట్టాడు పేరిశాస్త్రి. ఆంధ్రదేశంలోని కోనసీమనుండి శివ పట్టాభిషేకం చూడటానికై పనిగట్టుకుని వచ్చాడితడు. భారతావనిలోని వివిధ ప్రాంతాలకు చెందిన వేదపండితులందరికీ ఆహ్వానాలు వెళ్ళాయి. వాళ్ళంతా నాలుగు నెల్లకు ముందే పిల్లామేకల్తో రాయగఢ్ వచ్చి చేరారు.

పేరిశాస్త్రి, దక్షిణలకోసం కాకుండా, కేవలం దిదృక్షతో ఉత్సాహ భరితుడై చాలా వేగంగా ప్రయాణించి నేటికి రాయగఢ్‌లో పాదం మోపాడు.

వచ్చీరాగానే ద్వారం ప్రక్కన నిలుచున్న ఓ మరాఠీ సిపాయిని చూసి "ఆ బ్రాహ్మణాః కుత్ర వసంతి?" అని ప్రశ్నించాడు.

వాడు తల్లి మొహం వేసి సవినయంగా "మలా మాహీత నాహీ, బువా!" అన్నాడు.

మరే భాషలో మాట్లాడాలో తెలియలేదు పేరిశాస్త్రికి.

కోట అంతటా హడావిడిగా కలయతిరుగుతున్న వారిలో బ్రాహ్మణులను వసిగట్టి, వారి ముఖవర్చస్సులను బట్టి అంధ్రులా, కాదా అని పరీక్షిస్తూ ముందుకు సాగాడు.

"దుర్గ నిర్మాణం పరికిస్తూ, ఇంతటి దుర్భేద్యమైన కోట ఆంధ్రదేశంలో ఒక్కటి కూడా లేదు కదా!" అనుకున్నాడు. తనే గోల్కొండ దుర్గం విషయం స్ఫురించి నాలుకు కరచుకున్నాడు.

"నువ్వులోయ్ పేరిశాస్త్రీ! ఎప్పుడొచ్చావ్!"

పేరిశాస్త్రి ఒక్కమారుగా ఏనుగెక్కి నంత ఆహ్లాదం కలిగింది. తల త్రిప్పాడు. రామావధాన్లు తన వైపే ఎదురుగెత్తుకొచ్చాడు.

"ఇప్పుడే బావా మీరివరైనా కనబడతారేమోనని చూస్తున్నాను."

"వచ్చావు మంచిదే. కాని ఇప్పుడారావడం? అసలు తంతు ముగిసే వేళ!"

"అదేమిటి బావా, అలా అంటావు? రాజ్యాభిషేకం రేపు గదా!"

"ఓయి పేరిమోలోయ్! రేపు ఒక్కరోజు కాస్త దక్షిణ లభిస్తే ఏమి పోయే లాభం!"

పేరిశాస్త్రి నవ్వాడు. "బావా! నేను దక్షిణలకోసం రాలేదు. జాతి ఉద్ధరణకు, ధర్మరక్షణకు పంకణం కట్టుకుని, మ్లేచ్ఛుల్ని అహరహం చీల్చి చెండాడుతున్న ఆ అవతార పురుషుడు శివ ప్రభువులవారి రాజ్యాభిషేకం కళ్ళారా చూసి, ఈ జన్మను సఫలం చేసుకోవడానికే ఇంతదూరమూ వచ్చాను."

రామావధాన్లు పేరిశాస్త్రి భుజం తట్టాడు. "భేష్ నువ్వోయ్ అసలు బ్రాహ్మణుడంటే! నీలాగనికి మన తెలుగువాళ్ళకి డబ్బు దీది అంత ఆశ లేదులే. ఈ ఉత్తరాది బ్రాహ్మల్ని చూడాలి. దీళ్ళపీటలు కొయ్యా! ఇప్పటికి నాలుగు నెల్ల నుంచీ పొటలు పండలేదా రాజుగారి సొమ్ము అడగామే సేస్తున్నారు. పేతమాత్రమేనా? అదనీ ఇదనీ డబ్బు కొడేస్తున్నారు. సరేలే. ఇవన్నీ అనకి మాట్లాడుకుందాం. ముందు విడిదికి వెళ్దాం. రా. స్నానపానాదులు చేద్దువుగాని."

"విడిదా!?"

"అవును. తెలుగు బ్రాహ్మలకి పేరేపడిది ఏర్పాటు చేశారు. రాపోదాం."

విడిదికి వచ్చారు

అక్కడ వేరు వేరు గదుల్లోనూ, పంచపాళీల్లోనూ దిగివున్న బ్రాహ్మణ కుటుంబాలను చూసి కోనసీమలోనే ఉన్నట్లనిపించింది పేరిశాస్త్రికి

తెలుగు వినగానే ప్రాణం లేచివచ్చినట్లయింది చెవుల్తో అమృతం దిమ్మరించినట్లయింది.

స్నానపానాదులు ముగించి కాస్సేపు సేదదీర్చుకున్నాడు పేరిశాస్త్రి.

"చీకటి పడక మునుపే అలా కొంతంతా కలయజూసి వద్దామా?" అన్నాడు రామావధాన్లు.

"అంతకంటేనా?" దిగ్గున లేచాడు పేరిశాస్త్రి

ఇద్దరూ బ్రాహ్మణ విద్వదులన్నీ ఎరికిస్తూ సెడకసాగించారు.

వేరువేరు కట్లు వేరువేరు బొట్లు. వేరువేరు భాషల్తో ఆ కాస్త ప్రదేశంలో యావద్భారత దేశాన్ని సందర్శించాడు శాస్త్రి

"అబ్బో లెక్కకు మిక్కిలిగా వారే!" ఆశ్చర్యం వెలిబుచ్చాడు.

"మరేమిటనుకున్నావు? బహుశా కొన్ని వందల ఏండ్లుగా ఇంత మంది బ్రాహ్మణులు ఇలాంటి కార్య కోసం ఎక్కడా సమావేశం కాలేదు నుకుంటున్నారు ప్రొద్దుటికి పదుకొండువేల మంది వేదపండితులకు దక్షిణలివ్వడం జరిగింది. అదాట్టా పిల్లల్తో యీభై వేలమంది వచ్చి వుంటారని అంచనా వేశారోయ్!"

మహారాష్ట్రమంతా ఒకటే పండుగ. శివప్రభువు కలకాలం వర్ధిల్లాలని వెయ్యి దేవుళ్ళకి మ్రొక్కుకుంటున్నారు. రాజావారు కూడా ఇటీవలే మహారాష్ట్రంలో ముఖ్యమైన దేవాలయాలన్నింటా పూజలు జరిపివచ్చారు. ముఖ్యంగా ప్రతాప్‌గఢ్‌లో ఉన్న భవాని దేవళంలో ఘనంగా జరిగాయి అర్చనలు అదుగో కనిపిస్తుంటే అదీ జగదీశ్వరాలయం! దాన్లో వేదమంత్రఘోష నిరంతరం వినిపిస్తూనే ఉంది."

"ప్రధాన పురోహితులెవరు?"

"కులపురోహితులు బాంబ్‌భట్టు గారున్నారు వీరుగాక కాశీ నుంచి గాగాభట్టుల వారిని ప్రత్యేకంగా పిలిపించారు. గాగాభట్టుల వారంటే తెలుసుగా?"

"తెలియకేం? చతుర్వేద పారంగతులు, షట్శాస్త్రనిష్ణాతులు. సకల పురాణేతిహాసవేత్తలు, వారిని మించినవారు భరతఖండంలో ఎవరున్నారు బావా?"

"అలాంటి వారే పరిగట్టుకుని వేంచేశారు ఇక తక్కిన వాళ్ళ సంగతి చెప్పడం ఎందుకు? గాగాభట్టుగారు శివాజీ క్షత్రియుడని సోపపత్తికంగా నిరూపించి బ్రాహ్మణ సమాజం నోరు మూయించారు వారే రాజావారికిప్పుడు ఉపనయనం చేయించారు రాణులతో క్షత్రియోచితంగా మళ్ళీ వివాహం కూడా జరిపించారు కూడా. రాజావారు పాపప్రాయశ్చిత్తం కోసం సప్తలోహాలతో విడి విడిగా తులాభారం తూగి బ్రాహ్మణులకు పంచిపెట్టారు. మొత్తం మీద కోటి స్వర్ణహోన్నులు దక్షిణలుగా ఇచ్చారనుకుంటున్నారు మరి."

"బాప్రే! కోటిస్వర్ణ హోన్నులే!" పేరిశాస్త్రి ఆశ్చర్యానికి అంతు లేదు.

ఈ నాలుగు నెలలనుండీ రాయగఢ్‌లో తిష్ఠవేసి తెలుసుకున్న శివ రాయడి అద్భుత చరిత్రను వివరిస్తూనే రాయగఢ్‌కోట అంతా పేరిశాస్త్రిని త్రిప్పాడు రామావధాన్లు.

"ఇక విడిదికి వెళ్దాం తెల్లవారుజామున్న రాజ్యాభిషేకం జరగ బోతోంది. పెందలకడనే పడుకుందాం."

భూలోక స్వర్గంలో తేలియాడుతూ పేరిశాస్త్రి విడిదికి చేరి మేనువాల్చాడు.

| ఇంకా వుంది |

"ఇల్లాలి కోరికలు" జయసుధ

కొల్లేరు వ్యవసాయ పథకం

కైకలూరు, జూన్ 10: ఇక్కడకు 9 కి. మీ. దూరంలోని పునుగులూరు వద్ద రు. 10.5 లక్షల రూపాయలు వ్యయం కాగల కొల్లేరు వ్యవసాయ పథకంకు కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ రమాకాంతరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

విజయవాడ సోషల్ సర్వీసు సెంటర్ వారు ఈ పథకాన్ని ప్రోత్సహిస్తున్నారు. విజయవాడ ఇండియన్ నేషనల్ బ్యాంకు సహకరిస్తున్నది. కొల్లేరు ప్రాంతంలోని మూడు వేల ఎకరాల చిత్తడి నేల ఈ పథకం క్రింద సాగులోకి వస్తుంది. ఇంతవరకు ఈ భూమి బంజరుగా ఉండేది. చుట్టూ కరకట్టవేసి పంపు సెట్లు ఏర్పాటు చేయడంతో మంచి పంట పండే అవకాశం ఏర్పడుతున్నది.

మొదటి దశలో ఏడు అడుగుల ఎత్తున చుట్టూ కరకట్ట వేస్తారు. పొలాలలో త్రవ్విన మట్టితోనే ఈ కరకట్ట నిర్మాణం సాగుతుంది. కొల్లేరు నీరు పొలాలలోకి రాకుండా ఈ కట్ట కాపాడుతుంది.

రెండవ దశలో పంపు సెట్లను ఏర్పాటు చేసి, వర్షపు నీటిని అదనపు నీటిని తోడి వేస్తాయి.

ఈ కొత్త పథకానికి వ్యయం రు. 10.5 లక్షలు కాగలదని భావిస్తున్నారు. కరకట్ట నిర్మాణానికి ఆరు లక్షలు, మోటారు, పంపుసెట్ల నిర్మాణానికి 4.5 లక్షలు ఖర్చు కాగలదని భావిస్తున్నారు.

10 గ్రామాలలోని 1200ల కుటుంబాలు దీని వల్ల ప్రయోజనం పొందుతాయి. నీరు షెడ్యూల్డు కులాలకు చెందినవారు, భూములు లేని బీదలు.

గుడివాడ ఆర్. డి. ఒ. శ్రీ ఎ. కృష్ణయ్య, మండవల్లి తహసీల్దారు, శ్రీ సుబ్బారావు బి. డి. ఒ. శ్రీ బ్రహ్మయ్య తదితర రెవిన్యూ అధికారుల ఈ ప్రాజెక్టు పట్ల ఆసక్తిని ప్రదర్శించారు.

విజయవాడ ఐ. ఒ. బి. మేనేజరు శ్రీ ఎం. ఎం. కామేశ్వరరావు అహుతులకు స్వాగతం చెప్పారు.

స్వర్ణభారత సేవా సంస్థయ ప్రభుత్వ యంత్రాంగం కంటే పని చేస్తే అభివృద్ధి సాధ్యం కాగలదని తెలియజేశారు అన్నారు.

సోషల్ సర్వీసు సెంటరు డైరెక్టరు ఫాదర్ ఎం. జోజి క్రమంగించారు.

సర్పంచ్ శ్రీ లక్ష్మయ్య పథకం విజయవంతం కావడానికి కృషి చేస్తామన్నారు. శ్రీ బి.వి.ఎస్.ఎస్. ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

కొనకళ్ల హత్యకేసు: జామీనుపై ఒకరి విడుదల

బందరు, జూన్ 10: మే 10వ తారీఖున కృష్ణా జిల్లా వె. బ. తె. సంఘాధ్యక్షులు, లోకేదగ్ నాయకులు శ్రీ కొనకళ్ల గణపతి హత్యగావింపబడిన కేసులో అరెస్టు కాబడ్డ దేవసహాయిన వెంకటేశ్వరరావును కోర్టు జామీనుపై విడుదల చేసింది.

ఈ కేసులో నిందితులుగా ఆరోపించబడుతున్న తూమాటి బాలకోటేశ్వరరావు, ఆయన కుమారుడు డా. ప్రేమనాథ్‌లకు కోర్టువారు యాంటిసిపేటరీ బెయిల్ మంజూరు చేసారని, యింకా కేసులో ముద్దాయిలుగా ఆరోపించబడుతున్న వ్యక్తుల కొరకు గాలిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపారు.

ఈ కేసులో బోయిన వెంకట సత్యనారాయణ (ఎర్రసత్యం) అనే వ్యక్తిని అరెస్టు చేసి కోర్టుకు పంపగా 19వ తేదీ వరకు కోర్టు రిమాండుకు ఉత్తర్వు చేశారు. (వి)

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి

తూకు, జూన్ 10: ఆర్ అండ్ బి కంట్రాక్టర్ శ్రీ పి. వెంకటరమణరాజు ఆదివారం నాడు సైకిలుపై వస్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొని దుర్మరణం చెందారు.

పల్లిబరావుపాలెంలో లక్షన్నర ఆస్తిదగ్ధం

పామ్నూరు, జూన్ 10: ఇక్కడికి 2 మైళ్ల దూరంలోని పల్లిబరావుపాలెంలో మొన్న మధ్యాహ్నం సంభవించిన అగ్ని ప్రమాదంలో 20 పూరిళ్లు, 15 పశువుల పాకలు, 30 గడ్డి వాములు, రెండు ధాన్యపు గాదెలు దగ్ధమయ్యాయి. దాదాపు లక్షన్నర రూపాయల మేరకు నష్టం జరిగి వుంటుందని అంచనా.

దాదాపు 30 కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. నీరంతా చిన్నరైతులు బలహీన వర్గాల ప్రజలు. పామ్నూరుతహసీల్దారు శ్రీ బి. రాములు తమసిబ్బందితో వచ్చి అగ్ని బాధితులకు సహాయం పడుతున్నారు.

పామ్నూరు మున్సిపల్ మార్కెట్ ప్రాంతంలో 6 వ తేదీ ఉదయం మంటలో అగ్ని ప్రమాదం సంభవించింది. 36 పూరిళ్ళు ఒక పెంకుటిల్లు అగ్నికి ఆహుతియ్యాయి. దాదాపు 40 కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. దాదాపు లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగింది. అగ్ని బాధితులకు స్థానిక రైస్ మిల్లర్స్ సంఘం వారు భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తహసీల్దార్ చెప్పారు.

గుంటూరు అగ్ని మాపక దళాధికారి శ్రీ పేరిరెడ్డి తమ సిబ్బందితో వచ్చి మంటలను ఆర్పివేశారు. (కం)

బందరులో కార్మిక ప్రదర్శన

బందరు, జూన్ 10: "ఇందిరాకాంగ్రెసు ప్రభుత్వం తిరిగి కేంద్రంలో అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలయినా ప్రభుత్వ యంత్రాంగం సరిగా పనిచేయడంలేదని, ప్రజా సమస్యల పరిష్కరించలేని అసమర్థవంతంగా తయారైనదని, అన్ని రంగాల్లో అవినీతి పెరిగి పోయిందని, మంత్రులు—గ్రూపులంతో కూడి ప్రభుత్వాలు మాత్రం వున్నాయని, ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వం పరిపాలన పరిష్కరించలేదని, అందుచేత యువకులు, విద్యార్థులు, రైతులు, మహిళలు అందర కార్మికులు చెప్పిన ఉద్యమాలకు మద్దతు యివ్వాలని" 4 రాత్రి కోనేరు సెంటరులో జరిగిన బహిరంగ సభలో కార్మిక సంఘాల నాయకులు గట్టిగా కోరారు

పెరుగుతున్న అధిక ధరలు తగ్గించాలని, నిత్యావసర వస్తువుల సరఫరా సక్రమం చేయాలని, నిరుద్యోగసమస్య పరిష్కరించాలని కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, వివిధ ట్రేడ్ యూనియన్లు ప్రదర్శన నిర్వహించారు.

శ్రీ ఎల్ ఎన్ ఆర్. కృష్ణారావు అధ్యక్షత వహించిన బహిరంగ సభలో జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మినహా, ఇతర సంఘాలన్నీ పాల్గొన్నాయి. సర్వశ్రీ పోవూరి సుబ్బారావు, మజ్జి జనార్దనరావు, ఎం. రాధాకృష్ణ వర్మ, కె. మధుసూదనరావు, కె. ముత్యాలు ప్రభృతులు ప్రసంగించారు.

గతఏడాది జూన్ నెలలో కార్మికులు చేపట్టిన ఉద్యమం చాలా పురోగతిలో వుందని, అవినీతి, అసమర్థ ప్రభుత్వాన్ని ప్రజలంతా వ్యతిరేకించాలని కార్మిక నాయకులు విజ్ఞప్తి చేసారు.

పశ్చిమగోదావరి పోలీసు సిబ్బంది సంఘ అధ్యక్షుని కృతజ్ఞత

నరసాపురం, జూన్ 10: ప. గో. జిల్లా పోలీసు కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ సంక్షేమాన్ని, వారి బిడ్డల విద్యా సౌకర్యాలను, పెన్షనర్ల కష్ట నష్టాలను దృష్టిలో యుంచుకుని సుప్రీత్ భావంతో బదిలీ ఉత్తర్వులు జారీ చేసినందులకు జిల్లా అధ్యక్షుడు శ్రీ పూడుచూడి సత్యనారాయణరాజు ట్రాన్స్‌ఫర్డ్ యూనిట్ అధికారి శ్రీ ఎ. కె. మహాత్ (ఐ.పి.ఎస్.) కు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెల్పుకుంటున్నారు.

స్టేషన్ హౌస్ ఆఫీసర్ల బదిలీలు కూడా సక్రమంగా జరిపించవలసిందని శ్రీ రాజు కోరుతూ, సభ్యులు పరిపాలన, క్రమ శిక్షణ దృష్టిలో యుంచుకుని ప్రజాసేవయందు నిమగ్నులయి వ్యవస్థను మోడలు పోలీసు వ్యవస్థగా రూపొందించవలసిందని పేర్కొన్నారు. (కం)

మార్కాపురంలో 9 పాకలు దగ్ధం

మార్కాపురం, జూన్ 10: మార్కాపురం నాగుల పుట్ట సమీపంలో రజకులకు చెందిన ఆరు పూరి పాకలు మొన్న అగ్నికి ఆహుతి అయ్యాయి. భాతాదారుల విలువైన బట్టలు కూడా తగులబడి పోయాయి.

60 వేల రూపాయల ఆస్తి నష్టం జరిగివుంటుందని అంచనా.

ఆ రోజు సాయంత్రం కార్మికులకు చెందిన మూడు పాకలు వరశురామప్రీతి అయ్యాయి. (కం)

మీనాక్షి

* వరకట్నం: పుచ్చుకోవటానికి ఇష్టమైనది. ఇచ్చుకోవడానికి కష్టమైనది.
* వర్ణాంతర వివాహాలు: సంఘ సేవకులం అని చెప్పుకొనుటకు మాత్రమే.
* ప్రేమవివాహాలు: ఫాషన్ అనుకోకుండా కాషన్‌గా ఉంటే ఆశించిన ఫలాన్ని అందివ్వగలవు.
* నేటి సినిమాలు: నాస వికలకు దూరంగా ఉండి అశ్లీలతను అలంబన చేసుకున్న పాపులర్ బిజినెస్.
* నేటి రాజకీయాలు: ప్రతి అంగుళానా పండుతూన్న పుష్పలమైన పంట.
* నేటి విద్య: బ్రతుకు తెరువుకు ఏ మాత్రం ఉపయోగపడని పేపర్ టైగర్ వంటిది.

కుమారి వేదుల నిత్యకళ్యాణి.
అనవర్తి — 533342

* వరకట్నం: వరకట్నం తీసుకోవటం అనాదిగా వస్తున్న దురాచారము. ముఖ్యంగా చదువుకొన్న వాళ్ళు ముందుకు వచ్చి దీన్ని పారద్రోలి ఆడ పిల్లల తండ్రులు సంతోషిస్తారు.
* వర్ణాంతర వివాహాలు: కులమత బేధాలు కేవలం మానవ కల్పితాలు. కనుక మానవుల్లోని అజ్ఞానము పారద్రోలడానికి ఈ వర్ణాంతర వివాహాలు ఎంతో అవసరం.
* ప్రేమ వివాహాలు: నేటి ప్రేమ వివాహాల్ని నిలకడ లేనివే.
* మన నవలలు: నేటి సినిమాలను ఆదరముగా చేసుకుని వ్రాసే నవలలు కనుక సంకేతాత్మకమైనవి కావు.
* నేటి వెలలు: ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తగ్గించలేని విధంగా తయారయ్యాయి.
* నేటి విద్య: ఇది కూడా ఒక రకమైన వ్యాపారం..

వి. రజనీకుమారి, విజయవాడ.

దివిసీమలో గాంధీక్షేత్రం

కృష్ణాజిల్లా దివితాలూకా ఆవనిగడ్డలో 1969లో ఏర్పాటైన "గాంధీక్షేత్రం ఒక పుష్కరకాలంలో ఎంతో అభివృద్ధి చెంది రాష్ట్రీయులనే గాక రాష్ట్రేతరు ను సహితం ఆకర్షించబడటం, వివిధ విభాగాలకు విడివిడిగా బ్లాకులు ఏర్పాటు కావటం దీని ప్రత్యేకత.

10 వేల పుస్తకాలతో ఒక గ్రంథాలయం వుంది. దీనికి శ్రీ కోసూరి రత్తయ్య బ్లాకు. యిందులో పఠనాలయం కూడా ఏర్పాటైంది.

ఉచిత వైద్యశాల, పాకలసేరణ కేంద్రం. తపాలాఫీసు, గాంధీక్షేత్రంకు చెందిన కార్యాలయం. గిడ్డంగులున్న బ్లాకుకు పేరు శ్రీగొట్టిపాటిబ్రహ్మయ్య సప్తతి బ్లాక్. దివిసీమ మహిళా సేవాసంఘం, బాలికల విద్యాలయం శ్రీ సంక్షేమ కార్యక్రమాల నిర్వాహణకు సీతామహాలక్ష్మమ్మ మహిళా భవనం వుంది. రు 10వేల ఖర్చుతో ఒకసమూహగృహం (మోడల్‌హౌస్)

ఆశ్రమపాఠశాలల పిల్లలకు రెండు బ్లాకులు కేంద్రప్రభుత్వ ప్రింటింగ్. డయింగ్ కేంద్రాలకు మరో రెండు బ్లాక్‌లు. రు.50 వేల ఖర్చుతో నిర్మించబడిన అరుబయలు థియేటరు కూడా ఈ క్షేత్రంలో వుంది. 10లక్షల రూ॥ ఖర్చుతో ఉప్పెన-తుఫాను మ్యూజియం భవన నిర్మాణం పని చేపట్టారు. రెండున్నర లక్షల రూ॥ ఖర్చుతో పునాదులు వేయటం పూర్తి అయింది.

రు. 80 వేల ఖర్చుతో నిర్మాణం అయిన కస్తూరిబా భవనంలో హిందీ ప్రచారక విద్యాలయం కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ముందులో ఏర్పాటు చేసారు. 34 మంది విద్యార్థులు, 21 మందికి 10 వ తరగతి పరీక్షలకు ఉచితంగా ప్రైవేట్లు బోధన - రాష్ట్ర సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వీటిల్లో నిర్వహించబడుతున్నాయి.

280 మందికి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో సాంఘిక-సంక్షేమ, విద్యాశాఖల ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి పుస్తకాలు దుస్తులు కూడా యిచ్చి విద్యాబోధన చేస్తున్నారు.

ఉపకారవేతనాలిచ్చి 25మంది బాలికలకు బ్లాక్ ప్రింటింగు, డైయింగులో శిక్షణలు యివ్వబడుతున్నాయి. 10 కుట్టు మిషన్లతో సద్గురు మహిళా మండలి మరో 28 మందికి శిక్షణ కూడా ఈ విభాగంలో యివ్వబడుతున్నది.

జానపద కళలలో 20 మంది శిక్షణ పొందుతున్నారు దీనజన సంక్షేమ సమితి నిరాధారులయిన 150 మంది పిల్లలకు సేవాశ్రమంలోను, బాల్వాడిలో 30 మంది, మొత్తం 568 మంది ఈ గాంధీ క్షేత్రంలో వున్నారు.

గాంధీ క్షేత్రం కమిటీ. ప్రభాకర్‌జీ యువజనఫౌండేషన్, గాంధియన్ యునైటెడ్ యాక్షన్ ఫరీ రూరల్ డెవలప్‌మెంటు. గాంధియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సర్వీసు, దీనజన సంక్షేమ సమితి, హిందీ మహావిద్యాలయం. దివిసీమ లలితకళా సమితి, దీ వి సీ మ వైజ్ఞానిక సారస్వత సమితి, దివిసీమ వనమోజన విద్యా సమితి దివిసీమ మహిళా సేవా మండలి, గ్రామీణ యువజన వికాస సమితి దివిసీమ రైతు సేవా సంఘం, సాహితి సమితి, సద్గురు మహిళా సేవామండలి, ఆదర్శ వివాహ సంస్థ, గాంధీ క్షేత్రం పాలు ఉత్పత్తి దారుల సంఘం, బాలానంద సంఘం, జానపదకళల శిక్షణా కేంద్రం లాంటి వివిధ సంస్థలు యిందులో పని చేస్తున్నాయి.

సేవాశ్రమం

ఈ క్షేత్రానికి అనుబంధంగా శ్రీమతి ప్రభావతిదేవి యిచ్చిన 15 ఎకరాల భూమిలో ఏర్పాటైన సేవాశ్రమం ఎంతో అభివృద్ధి చెంది సంస్థలు, దాతల సహాయంతో భవనాలు కూడా ఆడిటోరియంతో సహా ఏర్పడినాయి. అయితే 1981 ఫిబ్రవరి 1 న యిచ్చి అగ్నికి ఆహుతి అయిన తిరిగి రెండున్నర లక్షల రూపాయల ఖర్చుతో భవనాలు నిర్మించటం జరిగింది

అనాథ శరణాలయం

1977 లో 40 మంది పిల్లలతో ఎప్పటి ప్రస్తుతం 150మంది వున్నారు. యిందులో నాంకేతికి విద్యాలయాల ఏర్పాటుకు విదేశీప్రముఖుల సంస్థలు ముందుకురావటంతో పశువులపెంపకం, కోళ్ల పరిశ్రమ, వ్యవసాయక్షేత్రం. చేపల పెంపకం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. గ్రామీణఅభివృద్ధి కార్యక్రమాల్లో యువకులకు రక్షణ యిచ్చేందుకు దీనినికేంద్రం చేయబోతున్నారు.

1977 ఉప్పెనలో భార్యలుపోయిన భర్తలు భర్తలుపోయిన భార్యలు తిరిగి పునర్వివాహాలు 150 మందికి జరిపి, వీరికికావలసినగృహావసరాలు, వస్త్రాలు ఉచితంగా మంగళసూత్రాలు బహూకరించటం యిందులోజరిగింది.

—పిడుగు రామలింగయ్య.

పరిచయం

శ్రీ కర్ణరాజ శేషగిరిరావు

ప్రముఖ హిందీ పండితుడు, ఆంధ్ర విశ్వ విద్యాలయంలో కొంత కాలం హిందీ విభాగం అధిపతిలయిన ప్రొ. కర్ణరాజశేషగిరి రావు రచించిన "ఆంధ్రా కే లోకగీత్" అనే హిందీ గ్రంథానికి బీహార్ రాష్ట్ర భాషా పరిషద్ (పాట్నా) వారు అత్యుత్తమ బహుమతిని అంద చేశారు. రూ 2500 నగదు బహుమతి, ఒక ప్రశంసా తామ్రపత్రం ప్రొ. రాజశేషగిరిరావుకి బహూకరించారు.

బీహార్ రాష్ట్ర భాషా పరిషత్ ప్రతినెటా హిందీయేతర, హిందీ రచయితలు వ్రాసిన హిందీ గ్రంథాలని పరిశీలించి వాటిలో ఒక ఉత్తమ గ్రంథానికి ఈ బహుమతి ఇస్తూ వుంటారు. ఈ పథకం క్రింద ప్రొ. రావు గ్రంథానికి బహుమతి వచ్చింది. తెలుగుపల్లె పదాలని సేకరించి ఈ "ఆంధ్రాకే లోకగీత్" అనే హిందీ గ్రంథాన్ని వ్రాశారు. విశాఖలోని "ఆంధ్రపత్రిక" ప్రతినిధి ప్రొ. రాజశేషగిరిరావుని కలిసినప్పుడు వారు ప్రసంగిస్తూ, ఈ హిందీ గ్రంథంలో తెలుగుపల్లె ప్రాంతాలలోని స్త్రీల పాటలు, బాలగేయాలు, జోల పాటలు, లాలిపాటలు, వ్రతగేయాలు వంటి గ్రామీణ ప్రాంతాల సామాజిక పాటలు, వ్రతగేయాలు వంటి గ్రామీణ ప్రాంతాల సామాజిక జీవితాన్ని తెలిపే గేయాలు ఈ గ్రంథంలో చేర్చబడినవని తెలియచేశారు. బీహార్ రాష్ట్ర భాషా

పరిషత్ నుంచి బహుమతి అందుకున్న మొట్టమొదటి తెలుగువాడు ప్రొ. రాజశేషగిరిరావే.

ప్రొ. రావు కేంద్ర ప్రభుత్వం వారి ఒక పథకం క్రింద 1950లో "ఆంధ్రకే లోక కథాయ్" అనే హిందీ గ్రంథానికి కూడా ఉత్తమ బహుమతిని అందుకున్నారు. ఈ గ్రంథంలో తెలుగు జానపద కథలు — అనగా ఒక రాజు, బాలనాగమ్మ, గంధారికథ, ఎల్మాటికథ, దేశింగురాజుకథ, లోకోక్తి కావ్యాలు "బొంగాడికి నుడిబట్టు" అడ్డు వంటి కథలు చేర్చబడ్డాయి. ఇదికాక 196 కేంద్ర ప్రభుత్వం హిందీయేతర హిందీ రచయితలకి ఏర్పరచిన ఒక పథకం క్రింద ప్రొ. రాజశేషగిరిరావు రచించిన "జలోంకా నహాన్" (తుమ్మెదల మెట్ట) గ్రంథాన్ని ఉత్తమ గ్రంథంగా ఎన్నిక చేసి బహుమానం ఈయడం జరిగింది. ఇందులో ఏకాంక నాటికలు సంగ్రహంగా చేర్చబడ్డాయి. తుమ్మెదల మెట్ట కథ, విశ్వనాథ నాయకికథ, కృష్ణదేవరాయుని కథ, తిమ్మరుసు కథ వంటి రచనలు ఈ గ్రంథంలో చేర్చబడ్డాయి.

పైని పేర్కొనిన బహుమతులు పొందిన రచనలుకాక, "తెలుగ నాటక్ అవుర్ రంగ్ లుంగ్" అనే ఒక గ్రంథాన్ని హిందీలో ఇటీవల ప్రచురించారు. ఇందులో తెలుగు నాటక రంగ వికాసంగురించి, కొందరు ప్రసిద్ధ తెలుగు రంగస్థలనటులసంక్షిప్తచరిత్రలుచేర్చబడ్డాయి. దీంట్లో యక్షగానాలు, కురవంజి, కోలాటం, తోలుబొమ్మలాట వంటిజానపదనాట్యరీతులు ఇందులో వివరించబడ్డాయి. ప్రొ. రావు ప్రస్తుతం "తెలుగు—హిందీలో కోశ్కోష్" అనే గ్రంథం హిందీలో రచిస్తున్నారు. ఈ గ్రంథంలోని విశిష్టత ఏమిటంటే, తెలుగులోని సూక్తులని చెప్తూ దానికి సరి అయిన హిందీ సూక్తిని కూడా చేరుస్తున్నారు. త్వరలోనే ఈ గ్రంథాన్ని ప్రచురిస్తారు. "తెలుగు జానపద సాహిత్యం అంతా హిందీ పాఠకులకి అందించడమే నాలక్ష్యం" అని ప్రొ. రాజశేషగిరిరావు "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో అన్నారు.

ప్రొ. కర్ణరాజశేషగిరిరావు హిందీ,తెలుగు, సంస్కృత భాషలలో సుప్రసిద్ధ పండితులు. సంస్కృతంలో "వాడి" అనే కావ్య సంపుటి ప్రచురించారు. శ్రీ రావుగారి తండ్రి గారు "సాహిత్య చక్రవర్తి". పండిత కర్ణవీర నాగేశ్వరరావు, ఈయన మహా పండితుడు, సంస్కృతంలో 35 గ్రంథాలు, హిందీలో 6 గ్రంథాలు, తెలుగులో 6 గ్రంథాలు, వ్రాసిన మహనీయుడు ప్రొ.రావు తండ్రిగారి వద్ద విశిష్ట సాహిత్య సాంప్రదాయాలని అలవర్చుకొని,ఉత్తమ సాహిత్య కృషి సాగిస్తున్నారు.

ఆంధ్రపత్రిక విశాఖ ప్రతినిధి

ఆంధ్రచిత్ర వారపత్రిక

25-6-'82 సంచిక

కథలు: కోరిక
సార్క్ యిమ్మిడియెట్లీ
గొలుసు
బోనులోపడ్డ ఎలుక
దేవుడా! చట్టానికి కళ్లాలు

సీరియల్సు: ఏడడుగులు
మనసు కథ
కాలం కరిచాక

నటి రాధిక

మామూలు శీర్షికలు అన్నింటితో.

గుప్తధనాన్ని శోధించిపట్టుకోండి: ఐ. టి. అధికారులకు ప్రణబ్ సలహా

బెంగళూరు, జూన్ 10:

గుప్త ధనాన్ని కనిపెట్టి పట్టుకోడంలో విస్తృతంగా కృషి చేయమని ఆదాయం పన్ను అధికారులను కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ కోరారు.

దక్షిణ, పశ్చిమ ప్రాంతాల ఆదాయం పన్ను కమీషనర్ల రెండు రోజుల సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. విరుదు గుప్త ధనాన్ని కనిపెట్టి దానికి కారకులైన వారిపై తీసుకున్న ప్రాసిక్యూషన్ చర్యల సంఖ్య ఇంకా ఇందులో చేయాల్సింది ఎంతో ఉందని శ్రీ ముఖర్జీ అన్నారు. 1980-81 లో మొతం 200 ప్రాసిక్యూషన్ కేసులు పెట్టగా, 1981-82 లో ఏటి సంఖ్య 396 కు పెరిగింది.

పన్నులు ఎగవేసేవారిని కఠినంగా శిక్షించే అవకాశం పన్నుల చట్టాలలో ఉంది. అయితే ఆర్థిక నేరాలు చేసే వారివల్ల ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తుందనే అభిప్రాయాన్ని అందరికీ కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందనిఆయన గుర్తుచేశారు.

ఉత్పాదక సంవత్సరంగా పాటిస్తున్న ఈ సంవత్సరంలో ఆదాయంపన్ను శాఖ ఎంతబాగా పనిచేస్తే దేశాభివృద్ధికి అంతమేలు జరుగగలదని ఆయన చెప్పారు.

తక్కువ మొత్తాలలో ఆదాయం పన్ను చెల్లించేవారిపట్ల అధికారులు కేవలం వెఖరి మార్చుకోవాలని సలహా ఇచ్చారు. ఒక సంవత్సరంలోగా మంచి ఫలితాలు సాధించమని వారిని ఆయన కోరారు.

పెద్ద మొత్తాలలో పన్నులు చెల్లించాల్సిన కంపెనీలు, ధనిక వర్గాలవారు అనేక గోల్‌మాలులు చేసి తప్పించుకోగలుగుతున్నారన్నారు. అలాంటి రీతి పట్టుకోడానికి కొత్త విధానాలను రూపొందించేప్పుడు చిన్న ఆదాయపన్ను దారులను గురికాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. (హి స)

టెలిగ్రాం వచ్చినా!

మచిలీపట్టణం జూన్ 10:

టెలిగ్రామ్ అనగానే ఎంతటివారికైనా వణుకు, తప్పదు టెలిగ్రామ్ తీసి చదివేదాకా భయంగానే ఉంటుంది కాని ఈ రోజు టెలిగ్రామ్‌లు ఉత్తరాలు తీసుకు రావడం ఆలస్యంగా చేరుతున్నాయ్ అన్న ఆరోపణ చూసినట్లయితే తంతి తపాలాశాఖవారు ఎటువంటి జాగ్రత్తలే కుండా ఉట్టాడా చేసేస్తున్నారా చూసుకోండి మచిలీపట్టణం లో గత కొద్ది మాసం జరిగిన ఉదంతం నేడిక్కడి తెలియవచ్చింది.

స్థానికులకు తెలిసినదేమంటే స్థానిక శ్రీ సత్యనారాయణమూర్తికి కాకినాడ నుండి ఒక టెలిగ్రామ్ వచ్చి తీసిన తరువాత ఒక టెలిగ్రాం అందింది. టెలిగ్రాం చూచి ఆయన ఆయోమయంలో పడినారు. ఇంతకు టెలిగ్రామ్‌లో ఏమీ లేదు. ఇదేమిటని తంతి తపాలా ఆఫీసు కెళ్ళి తనిఖీ చేయించి ఏమాత్రం మరోసారి పంపుకు అంటుకుండేమోనని చాలా తేలిగ్గా జవాబిచ్చారట.

కానీ ఆ టెలిగ్రామ్‌లో ఉన్న సారాంశం ఏమిటీ అన్నది శ్రీ సత్యనారాయణమూర్తి కాకినాడకు పోన్ చేసి తనిఖీ చేస్తున్నారు. (హి స)



అలంపురం తాలూకా జింకలపల్లి వద్ద మంగళవారం రాత్రి రెండు లారీలు ఢీకొన్న దృశ్యం. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం పాలయ్యారు.

శ్రీలంకలో బాంబు పేలుళ్లు: తమిళ నాయకుల హత్యకు కుట్ర

కొలంబో, జూన్ 10:

శ్రీలంకలో గత రెండు రోజులలో వరుసగా అనేక బాంబు పేలుళ్ళు జరిగి కనీసం ముగురు మరణించారు. ఈ పేలుళ్ళ ఉద్దేశం తమిళ ప్రాంతంలోని రాజకీయ నాయకుల హత్యకు పన్నిన ఒక కొత్త కుట్రలో భాగం కావచ్చునని అధికారులు భావిస్తున్నారు.

జాఫ్నా ప్రాంతంలో బాంబుపేలుళ్ళే కాకుండా పేలకుండా ఉండిపోయిన మరికొన్ని బాంబులు కూడా దొరికాయి.

మంగళవారం రాత్రి నడుస్తున్న ఒక రైలులో మెయిలీ తాళ్ళలో మూడు బాంబులు పేలి ఇద్దరు మరణించారు. ఏడుగురు గాయపడారు. జాఫ్నాలోని ఒక వీధిలో ఒక పార్సెల్ కన బడగా 13 ఏళ్ళ బాలుడు దానిని కైకి తీసుకోబోయా పార్సెల్‌లోని పన్నుపు పేలుళ్ళు మరణించాడు.

ఇతరచోట ప్రత్యేక పెనికిబృందాలు బాంబు ఉంచివచ్చునని అనుమానం తగిలిన ఉదంతాలు పార్సెళ్ళన్నిటినీ పరీక్షచేసి చూస్తున్నారు.

ఈ "ఉత్తరం బాంబులు" పోలక వక్రమైన యునైటెడ్ నేషనల్ పార్టీ నాయకులు, ప్రతిపక్షమైన శ్రీలంక ఫ్రీడమ్ పార్టీ నాయకులపేట త్రాయబడుతున్నట్టు ఇప్పుడు తెలుపబడింది.

శ్రీలంక పోలీసులు తమిళ యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్‌కు చెందిన ఎం. పి. కైన, ఆ ప్రాంతానికి చెందిన రాజకీయ నాయకులపైన తీవ్రవాదులు దాడులు జరిపే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. అనుమానంగా ఉన్న పార్సెళ్ళ జోలికిపోవద్దని పోలీసులు వారికి సూచించారు.

ఈ తమిళ ప్రాంతంలోని పోస్టాఫీసులకుకూడా హెచ్చరిక చేయబడింది.

ఈ మేయర్-బాంబు ఉద్యమాన్ని ఐ ఆర్, ఎ. తిరుపో ఉద్యమం అని పిలుస్తున్నారు. శ్రీలంకలోని తమిళ అల్పసంఖ్యాకులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాడుతున్న శ్రీలంక తీవ్రవాదుల బృందాల నాయకులు ఇరిరిని ఇటీవల మద్రాసులో అరెస్టు చేశారు. ఆ తర్వాతి కొత్త తీవ్రవాదుల బృందాలు తలెత్తుతూ ఉండడమే ఈ ఉద్యమానికి కారణమని పోలీసులు తెల్పారు.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో ప్రముఖ రచయిత, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ మానికొండ సత్యనారాయణశాస్త్రికి సన్మానం జరిగింది. ఆయన రచించిన రామాయణం (సుందరకాండ) గ్రంథాన్ని ఆర్థికశాఖామంత్రి శ్రీ కోన ప్రభాకరరావు ఆవిష్కరించి ప్రసంగిస్తున్న దృశ్యం. చిత్రంలో ఎడమనుంచి-సభాధ్యక్షులు డా॥ పి. తిరుమలరావు, శ్రీ మానికొండ సత్యనారాయణశాస్త్రి, భాషానిలయం కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు కూడా వున్నారు.

పాకిస్తాన్ కవాలీ బృందం మోసం

న్యూఢిల్లీ, జూన్ 10:

పాకిస్తాన్‌కు చెందిన సుప్రసిద్ధ సబ్రి సోదరుల కవాలీ బృందం మోసం చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై సెంట్రల్ ఢిల్లీ పోలీసులు ఒక కేసు నమోదు చేశారు.

రాంపూర్ జిల్లా మేజిస్ట్రేటు చేసిన ఫిర్యాదుపై కేసు నమోదు చేయబడినట్లు తాత్కాలిక డెప్యూటీ పోలీసు కమీషనరు (సెంట్రల్) శ్రీ జె. పి. సింగ్ తెల్పారు.

రాంపూర్‌లో సబ్రి సోదరులు కవాలీ కార్యక్రమం ఏర్పాటు చేయడానికి వారి మేనేజరుతో రు. 50 వేలకు కాంట్రాక్టు కుదుర్చుకోవడం జరిగిందని, వారి కార్యక్రమం మే 25 న ఏర్పాటు చేయబడిందని. మే 20 న కాంట్రాక్టు జరిగిందని శ్రీ సింగ్ చెప్పారు.

రు. 50 వేలలో నాలుగో వంతును అడ్వాన్సుగా ఇవ్వడం కూడా జరిగింది.

కాని ఈ బృందం మే 25 న రాంపూర్ రాలేదు. వారితో పోన్‌లో మాట్లాడగా మే 30 న రాంపూర్ రావడానికి ఒప్పుకున్నారు. కాని ఈసారి కూడా వారు రాలేదు.

జూన్ 4 న మళ్ళీ పోన్‌లో మాట్లాడగా తాము ఎటువంటి కంట్రాక్టు పనుకోవడంకాని అడ్వాన్సు తీసుకోవడం కాని జరగలేదని మేనేజరు చెప్పాడు.

దానిలో పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేయబడింది.

పోలీసులు సబ్రి సోదరులను ఈ విషయమై అడుగగా తమ మేనేజరు కంట్రాక్టు కుదుర్చుకుని ఉండివచ్చునని అయితే తాము రాంపూర్ వెళ్ళడానికి భారత ప్రభుత్వం వారి అనుమతిని తీసుకోవాల్సిందిఅయనేవనివారు చెప్పారు

దర్యాప్తు కొనసాగుతున్నదని ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదని శ్రీ సింగ్ తెల్పారు.

నల్గొండ జిల్లా రైతు కూలీల వలస

నల్గొండ జూన్ 10:

నడికుడి బీభత్సగిరి రైల్వే లైనులో కొత్త పనులు చేపట్టడంలో జాప్యం చేయవచ్చని నల్గొండ జిల్లాకు చెందిన శ్రీ గుత్తా మోహనరావులు ఇటీవల హైదరాబాదులో దక్షిణమధ్యరైల్వే చీఫ్ ఇంజనీర్ శ్రీ అనంతరామన్‌ను కలసి కలసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో జాతీయ గ్రామీణఉపాధి కల్పన పథకాలు చేపడుతుంటేనందున నల్గొండ జిల్లాలోని రైతు కూలీలు ఇతర జిల్లాలకు కూలి పనులకై వలస పోతున్నారన్నారు.

రైల్వే పనులు కూడాలపిడే నల్గొండ జిల్లాలోని కూలీలు దాదాపు యిప్పుడు లక్షగురి అవుతారని ఆయన చీఫ్ ఇంజనీర్‌కు తెలిపారు. (వి)

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, జూన్ 10.

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు ఈవిధంగా వున్నాయి.

బియ్యం:	
మసూరి పాతవి	రు. 315.00
కొత్తవి మొదటిరకం	రు. 235.00
హంస పాతవి	రు. 230.00
కొత్తవి	రు. 200.00
ఫాంబారు పాతవి	రు. 320.00
కొత్తవి	రు. 235.00
జొన్నలు పచ్చవి	రు. 156.00
జొన్నలు తెల్లవి	రు. 220.00
మొక్కజొన్నలు	
లోకల్	రు. 145.00
రాగులు	రు. 125.00
సజ్జలు	రు. 135.00
గోధుమ బన్సీ	రు. 250.00
శనగపప్పు	రు. 235.00
పెసలు	రు. 320.00
కందిగలు	రు. 270.00
ఉలవలు	రు. 175.00
అలసందలు	రు. 320.00
నువ్వులు	రు. 700.00
వనువుకొమ్ములు	
పొట్టివి	రు. 350.00
పొడుగువి	రు. 210.00
మిరపకాయలు	
పేలురకం	రు. 1050.00
దొడ్డని	రు. ——
ఉల్లిపాయలు	రు. 85.00
ధనియాలు	రు. 500.00
చింతపండు	రు. 780.00
బెల్లం అనకాపల్లి రకం	225.00
నిజామాబాదురకం	రు 160.00

కూరగాయలు మార్కెట్టులో 10 కిఫిరి

హిస్సాంగంజి—	
బంగాళాదుంపలు	రు. 16.00
టమాటోలు	రు. 12.50
బెండకాయలు	రు 13.00
వంకాయలు	రు. 10.00
పచ్చిమిర్చి	రు. 20.00
మీరాలం మండి :	
బంగాళాదుంపలు	రు. 15.00
టమాటోలు	రు. 13.00
బెండకాయలు	రు. 12.50
వంకాయలు	రు. 12.50
పచ్చిమిర్చి	రు. 27.00
సనిమండి—	
టమాటోలు	రు. 12.50
బెండకాయలు	రు. 11.00
వంకాయలు	రు. 12 50
పచ్చిమిర్చి	రు 22.00

పళ్ళమార్కెట్‌లో ధరలు :

అరటిపళ్ళు గెల	
లోకలు	రు. ——
పచ్చివి	రు. 22.00
ఆపిల్ 100	
మహారాజ	రు. 110.00
రాయల్ డెలీషిస్	రు. 180.00
మోసంబి	రు. 60.00
ప్రతి కిలోకు :	
అనంబోహి	6 00
గిలకి లేదని	8.00

ప్రధాని ఆదేశంపై మెదక్ జిల్లాలో మల్లికార్జున్ సర్వే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10:

మెదక్ జిల్లాలో నూటికి నూరుశాతం గ్రామాలకు విద్యుద్విద్యుత్ సరఫరా అయినదని అధికారులు యిచ్చిన నివేదికలు బూటకమని తేలిపోయింది. అంతేగాక వ్యవసాయావసరాలకు రైతులు పంపుసెట్లు ఏర్పాటు చేసుకున్నప్పటికీ, వారికి ఏడో పంపిణీ విద్యుత్ సరఫరా చేయడంలేదని ప్రధాన మంత్రికి కొందరు ఫిర్యాదు చేశారు.

మెదక్ పార్లమెంటరీ నియోజక వర్గానికి ప్రధాని సమితి ఇన్‌చార్జి గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నియోజక వర్గం బాగోగులపట్ల ఆమె ప్రత్యేకశ్రద్ధ చూపిస్తున్నప్పటికీ, జిల్లాలో వ్యవసాయరంగానికగాక, కనీసం మంచినీటి అవసరాలు తీర్చడానికి విద్యుత్ సరఫరా జరగడంలేదని తెలుస్తోంది.

ప్రధానికి ఈ సందర్భంగా అందిన నివేదికలను పరిశీలించుకొని, పరిస్థితి చూచి రావలసిందని, నేరేడి సమర్పించవలసిందని ఆమె రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ మల్లికార్జున నుఆదేశించారు. శ్రీ మల్లికార్జున్ బుధవారం ఇక్కడికి వచ్చారు. ఆయన లిగడ రెండు దినాలు మెదక్ పార్లమెంటరీ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించిన ద్విసభ్య అధ్యయన గ్రామాలలో ఆయనకు సన్నిహిత పరిచయం వుంది.

శ్రీ మల్లికార్జున్ నాలుగురోజులపాటు మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గంలో పర్యటించి మంచినీరు, విద్యుత్ సరఫరాల పరిస్థితి గురించి మదింపు చేస్తారు.

రాష్ట్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ ఎం. జగన్నాథరెడ్డి ఇటీవల జహీరాబాద్ (మెదక్ జిల్లా) పర్యటించగా, కారులో నీరు అయిపోయి తిప్పలు పడినట్టు కూడా వర్తమానం లేకపోయిన స్థితిని గురించి "ఆంధ్రపత్రిక" ఇంతకు ముందే వార్త ప్రచురించిన విషయం చదువరులకు విదితమే.

శ్రీ జగన్నాథరెడ్డి కూడా విద్యుత్ సరఫరా మెదక్ జిల్లాలో లోపభూయిష్టంగా వున్నట్టు ప్రభావికి ఫిర్యాదు చేసినట్టు తెలిసింది.

హైకోర్టులో జాళీల త్వరలో భర్తీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10:

రాష్ట్ర హైకోర్టులోని జాళీలను త్వరలో భర్తీ చేయనున్నట్లు తెలిసింది. హైకోర్టులోని 21 జడ్జీ స్థానాలలో ఆరు స్థానాలు ఖాళీగా వున్నాయి. వీటిలో మూడు స్థానాలు రెండేళ్ళుగా ఖాళీగా వున్నాయి.

ఈ మూడు ఖాళీలను ఈ నెలాఖరులోగా భర్తీ చేయవచ్చని భావిస్తున్నారు. ఈ ఖాళీలకు శ్రీ శ్రీరాములు (ఇన్‌కంటాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్), శ్రీ టి. ఎల్. ఎన్. రెడ్డి, పి. కోదండరామయ్య (అడ్వకేట్లు), శ్రీ రామస్వామి (ప్రభుత్వ న్యాయవాది) పేర్లు విన్పిస్తున్నాయి.



జంటనగరాలలో 17 వేల నల్లాలకు వాటర్ మీటర్లు లేవని వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 10:

జంట నగరాలలో మీటర్లు లేని 17 వేల నల్లాలకు మూడు నెలల్లో మీటర్లు ఏర్పాటు చేసుకోవలసిందిగా హైదరాబాదు మహానగర్ నీటి సరఫరా, మురికినీటి నిర్మూలన బోర్డు నివిమయదారులకు నోటీసు చేసింది.

బోర్డు అధ్యక్షులు శ్రీ నారం కృష్ణారావు బుధవారం ఇక్కడి పత్రికలవారితో మాట్లాడుతూ నగరంలో 12 వేలు నల్లాలకు మీటర్లు బిగించవలసి ఉన్నదనీ, 5 వేల ప్రభుత్వ నివాస గృహాలలోని నల్లాలకు మీటర్లు ఏర్పాటు చేయవలసి ఉన్నదని చెప్పారు. ప్రభుత్వ నివాస గృహాలకు మీటరు ఏర్పాటు చేసేందుకు రోడు, భవనాలశాఖ కార్యదర్శి అంగీకరించినట్లు అధ్యక్షుడు చెప్పారు. జంటనగరాలలో ప్రస్తుతం 1,30 000 నీటి సరఫరా కనెక్షన్లు ఉన్నాయి.

జంటనగరాల పౌరులకు సమృద్ధంగా నీరు అందేందుకు నీటి పన్నుల విభాగాన్ని 5 డివిజన్‌లుగా విభజించాలని ఈ నెల 7 వ తేదీన జరిగిన బోర్డు ప్రథమ సమావేశంలో తీర్మానించినట్లు శ్రీ కృష్ణారావు తెలిపారు. ప్రతి డివిజన్ ఎగిక్యూటివ్ ఇంజనీరు ఆధీనంలో పని చేస్తుంది. పాతబస్తీలో నీటిసరఫరా పనులు చూసేందుకు ప్రత్యేక డివిజన్ ఉండాలని బోర్డు నిర్ణయించింది.

వివిధ విషయాలను చర్చించి అవసరమైన నిర్ణయాలు తీసుకొనేందుకు బోర్డు ప్రతినెల మొదటి సోమవారం సమావేశం అవుతుంది.

భారీగా ఉన్న ఉద్యోగాలను నెల రోజుల్లో భర్తీ చేస్తామని, అప్పటి నుండి ప్రతినెల క్రమంగా నీటి సరఫరా బిల్లులు వినియోగదారులకు అందుతాయని శ్రీ కృష్ణారావు చెప్పారు.

ప్రణాళిక, ప్రణాళికేతరంగా ప్రస్తుతం సాలీనా ఈ శాఖకు ప్రభుత్వం రు. 10న్నర కోటు ఇస్తోందనీ, పన్నుల పాటు ఇదేవిధంగా నిధులను కేటాయించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆయన చెప్పారు. అప్పటికి బోర్డు స్వంత నిధులను వినియోగించుకొని గట్టెక్కగలదన్నారు.

బోర్డు ప్రథమ సమావేశంలో పుర అధ్యక్షులు పాలక శాఖ మంత్రి శ్రీమతి టి. సరోజినీ పుల్లారెడ్డి ప్రవేశపెట్టిన బోర్డు ఉద్దేశ్యాలను నెరవేర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా సూచించారు. భారీ పనులకు సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రపంచ బాంక్ ఇతర ఆర్థిక సంస్థల నుండి పొందవలసిందిగా ఆ బోర్డు సభ్యులకు సలహా ఇచ్చారు.

పత్రికా ప్రతినిధుల సమావేశానికి బోర్డు సభ్యులు కూడా హాజరయ్యారు.

ఔషధ పరిశోధనా కేంద్రం త్వరలో శ్రీశైలంలో ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 10:

శ్రీశైలంలో త్వరలో ఒక ఔషధ శాస్త్ర పరిశోధన కేంద్రం ప్రారంభించనున్నట్లు దేశీయ వైద్యశాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి తెలిపారు.

శ్రీశైలం ప్రాంతంలో వల్లమల కొండలపై విస్తారంగా ఔషధ విలువగల మనిషాలు, వనమూలికలు లభిస్తాయని మంత్రి బుధవారం ఇక్కడి విలేకరులకు చెప్పారు. ఈ మూలికల ధర్మాలు, రోగ నివారణ లక్షణాలు ఇక్కడి వెంచులు, కొండజాతులకు క్షుణ్ణంగా తెలుసని, ఈ కేంద్రం నిర్వహణలో వారు తోడ్పడగలరని ఆయన అన్నారు. లక్ష రూపాయలతో ఏడాదిలోగా ఈ కేంద్రం నిర్మాణం పూర్తి చేస్తారు.

కృష్ణా గోదావరి లోయ ప్రాంతంలో 500 రకాల వనమూలికలు లభిస్తాయని అన్నారు.

కర్నూలు జిల్లా బనగానపల్లెలో కేరళ తరహా ఆయుర్వేద ఆరోగ్య కేంద్రాన్ని వచ్చే నడపనలతో ప్రారంభించామని చెప్పారు. ఇలాంటివి మరో మూడు కేంద్రాలు ఏర్పాటు చేసామని మంత్రి తెలియచేశారు.

వనమూలికలలో పశువులు కూడా ఎన్నో అద్భుతాలున్నాయని అనుకునేవో నకిలీవేవో నిరూపించడం కష్టంగా వుందని చెప్పారు. నకిలీని గ్రహించడానికి ఐరోపాన జరుగుతున్నదని, ఆలోపతి విధానంలో మూలికా నకిలీ ఔషధులు ఆమ్మే వారికి శిక్షించాలని అన్నారు.

బంజారాహిల్స్ నుండి కోఠికి కొత్త బస్సు సర్వీసు

హైదరాబాద్, జూన్ 10:

జంట నగరాల ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర రోడు రవాణా సంస్థ బంజారాహిల్స్ రోడు నెం. 12 నుండి మసాబ్‌ట్యాంకు, అకిర్స్ మీదుగా కోఠికి కొత్త నీటి బస్సు సర్వీసును శుక్రవారం నుండి నడుపుతున్నారు.

రోజు నుండి ఈ బస్సు ఉదయం 8-55 గంటలకు, సాయంత్రం 3.15 గంటలకు, 4.35 గంటలకు బయలు దేరుతుంది. బంజారాహిల్స్ నుండి ఉదయం 8.20 గంటలకు, 9.30 గంటలకు, 3.50 గంటలకు, 5.10 గంటలకు బయలు దేరుతుంది.

వరంగల్లులో చోరీ

వరంగల్లు, జూన్ 10:

ఈ నెల 1 న రాత్రి గిర్మాజీపేట వీధిలో ఉన్న స్థానిక వార పత్రిక సంపాదకుడు శ్రీ దేవయ్య ఇంట్లో దొంగలుపడి రు. 1100 నగదు, ఒక రిస్టువాచీ, రు. 1.50లక్షల స్థాంపుకాగితాలు దొంగిలించారు. దొంగలు లేనివి ఆయన భార్య మాత్రం ఇంటి బయట నిద్రిస్తున్నదని. దొంగలు ఇంటి వెనుక నుండి ప్రవేశించారని శ్రీ దేవయ్య చెప్పారు. పోలీసు రిపోర్టు రాలేదు.

నగరంలో కొన్ని ప్రాంతాలకు 12న విద్యుత్ బంద్

హైదరాబాద్, జూన్ 10:

మెయింటెనెన్స్ నిమిత్తం 11 తేదీ కాల్లా గుడి మల్కాపూర్ ఫీడర్ కేంద్రాన్ని నిలుపు చేస్తున్నందున 12వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నగరంలో కొన్ని ప్రాంతాలకు విద్యుత్సరఫరా కాదని జోన్—1 డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యుత్ సరఫరా నిల్చిపోయే ప్రాంతాలు: బాగర్ బాగ్, కావలీ నగర్, సర్దార్ బాగ్, గుడ్డి మల్కాపూర్‌లో కొంత ప్రాంతం. లంగర్ హౌస్, తోలిమస్జిద్, పెంబాయ్, అల్వా, కారవాన్, నల్లమండి, ఖుల్సాంపురా, పురానాపూల్, ఇమామ్ పురా, జతి హనుమాన్, రహీమ్ పురా, జియాగూడా.

ఎల్క్ట్రో పోర్సెలైన్స్‌పై సదస్సు

హైదరాబాదు, జూన్ 10:

బి. హెచ్. ఇ. ఎల్. ఎల్క్ట్రో పోర్సెలైన్స్ డివిజన్ (ఇ. ఎ. డి.) వారు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ భవనంలో ఈ నెల 11 న ఎల్క్ట్రో పోర్సెలైన్స్ (విద్యుత్ సరఫరాలో పింగాణీ వస్తువుల వినియోగం)పై సదస్సు జరుపుతారు.

రాష్ట్ర విద్యుత్మండలి సాంకేతిక సభ్యుడు శ్రీ జెడ్. ఎ. ముర్రే ఈ సదస్సును ప్రారంభిస్తారు. మండలి మరో సాంకేతిక సభ్యుడు శ్రీ ఐ. బసవరాజు ప్రధానోపన్యాసమిస్తారు. బి. హెచ్. ఇ. ఎల్. (బెంగుళూరు) ఎగిక్యూటివ్ డైరెక్టరు శ్రీ కె. ఆర్. పరమేశ్వర్ అధ్యక్షత వహిస్తారు.

కాకినాడలో జూ. డాక్టర్ల పికెటింగ్

కాకినాడ, జూన్ 10:

కర్నూలు జనరల్ ఆస్పత్రిలో 802 మంది జూనియర్ డాక్టర్ల అరెస్టుకు అదిక్షేపణగా కాకినాడ ఆస్పత్రి ఆవరణలో 200 మంది జూనియర్ డాక్టర్ల పికెటింగ్ జరిపారు.

సభలు-సమావేశాలు

కాకతీయనగర్‌లో ఉదయం 6.21 నిముషాలకు రామాలయానికి కంకు స్థాపన.

కాకతీయనగర్‌లో ఉదయం 9.34 నిలకు కాకతీయ విద్యానికేతన్ స్కూలు భవనానికి విద్యాశాఖ సహాయ మంత్రి శ్రీ ఎస్. అల్లాబక్షు కంకుస్థాపన చేస్తారు. సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఐ. రామకృష్ణంరాజు ముఖ్య అతిథి విస్తారు. అశోకా కెంట్ జనరల్ శ్రీ ఎస్. సౌందరరాజన్ అధ్యక్షత వహిస్తారు.

సంగీత విభావరి

"రాగిమూడురి" తమ వార్షికోత్సవాన్ని రవీంద్రభారతిలో జూన్ 8 న జరుపుకున్నారు. (భాగ్యనగర్ అర్కెస్ట్రా) వారు సంగీత విభావరి జరిపారు.

అధునిక సంగీత క్రీడలు మాండలిన్, గిటార్, అకార్డిన్ వాద్యపరికరాలు వగైరాతో నూతన "స్టీరియో ఎఫెక్ట్ సౌండ్ సిస్టం" తో సుమధురంగా వెలువడు చుక్కలు తిరుగుటూ, వెనకటికి తెగవి రంగుల చిత్రమైన డిజైన్స్‌తో ఏదో ప్రపంచం కల్పించే స్వర్గలోకం లాగా రంగస్థలము కళకళలాడింది.

శ్రీయుతులు మూర్తి, ప్రభాకర్, మహేష్, విజయకుమార్, శ్రీమతులు మహేశ్, లక్ష్మి, జయలక్ష్మి మీర భక్తిగా గానంచేశారు.

"నవ్వవధి" "సత్యం శివం" "నాలుగు స్తంభాలాట". "సీతాకోక చిలుక" హిందీ చలన చిత్ర పాటలను వినిపించారు. శ్రీ కిషన్ ప్రసాద్ ద్వన్యనుకరణ ప్రదర్శించారు. శ్రీమతి లక్ష్మి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

శ్రీ వరేంద్ర లాహిరి (ఐ.ఏ.ఎస్.) అధ్యక్షత వహించారు. గిరిజనసంక్షేమ మంత్రి శ్రీ శ్యామలరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. శ్రీ సూర్యయ్య ఐ.ఏ.డి. కార్యదర్శి ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఆంధ్రజ్యోతి పౌర సంబంధాల అధికారి శ్రీ కె. వి. కామేశ్వరరావు ప్రసంగించారు.

సంస్థ కార్యదర్శి శ్రీ పి. ఎస్. ఎస్. ప్రసాదు తమ ఆహ్వాన ప్రసంగంలో "భక్తి - సంగీత శాఖ" ను ప్రారంభించనున్నారని తెలిపారు.

కృష్ణ వసంతి మ్యూజికల్ నైట్

"తెలుగు ఫిలిం నగర్ అసోసియేషన్" రవీంద్ర భారతిలో జూన్ 8 న ఒక ప్రత్యేక సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు గాయకుడు, నటుడుగా సంగీత దర్శకుడైన శ్రీ కృష్ణమూర్తి సహాయార్థం మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేశారు.

హైదరాబాద్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వహించారు. సభకు శ్రీ భారాజ్, శ్రీ కృష్ణమూర్తి, సమీర జ్యోతి, ప్రసాద్ నాయక్ అమరేంద్ర సినీ నటులు సహకరించారు. "గుడ్డి" చిత్రములోని ఈలపాటను శ్రీ ఉమామహేశ్వర రావు పాడినారు. "గృహప్రవేశం" "మౌనగీతం" "ప్రేమ పక్షులు" "మరో చరిత్ర" మొదలైన చిత్రాల పాటలను అద్భుతంగా పాడినారు.

తెనాలికాస్త సంగీత సహకారముతో కుమారి అనురాధ నాట్యమాడారు. అటు పిమ్మట శ్రీ కిషన్ ప్రసాద్ ద్వన్యనుకరణ చేశారు.

"కాకతీయ ద్వారం" మేమింటోను శ్రీ కృష్ణమూర్తి, న్యాయమూర్తి శ్రీ వేణుగోపాలరావు సహకరించారు. సినీనటుడు శ్రీ కె. జగయ్య ఆయనను మరొక మేమింటోను ఇచ్చారు.

పురపాలక శాఖామంత్రి శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి ముఖ్యఅతిథిగా వచ్చారు. మత్స్యశాఖామాత్యులు శ్రీ టి. సమ్మయ్య ప్రసంగించారు. రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధిసంస్థ అధ్యక్షులు శ్రీ టి. నాగభూషణం సభకు అధ్యక్షత వహించారు.

—వాసు.

రాష్ట్రపతి పదవికి ఒక నామినేషన్

న్యూఢిల్లీ, జూన్ 10:

గ్వాలియర్‌కు చెందిన దళిత ఎకిత్ మదన్‌లాల్ ఉరఫ్ మదన్‌లాల్ కిస్టయ్యా రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేయటానికి నామినేషను పత్రాన్ని దాఖలు చేసే ముందురోజు నామినేషను పత్రాన్ని తిరస్కరించారు. జూలై 12న రాష్ట్రపతి ఎన్నిక జరుగుతుంది.

నామినేషను పత్రాన్ని దాఖలు చేసిన మొదట అభ్యర్థి శ్రీ ధర్మపాల్. ఎన్నికల అధికారి శ్రీ సుదర్శన్ ఆయన నామినేషను పత్రాన్ని స్వీకరించిన తర్వాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆయనకు మద్దతునిచ్చే పార్లమెంట్ సభ్యులు లభించలేదన్నారు.

అయితే శ్రీ కిస్టయ్యా తన నామినేషను పత్రంతోపాటు రెండువేల ఐదువందల రూపాయల ధరావతును కూడా చెల్లించారు. ఈయన గ్వాలియర్‌లో ఒక న్యాయవాది. (హి.స.)

సోదరుని కోసం

త్రిపుర, జూన్ 10:

సోదరుడిని కాపాడటంకోసం ప్రయత్నించి, అతనితోపాటు ప్రాణాలు కోల్పోయిన ఒక సోదరుని కథ ఇది.

ఇక్కడికి సమీపంలోని చలకూడి రైల్వే బ్రిడ్జివద్ద స్లీపర్‌కింద ఇరుక్కుపోయిన తన సోదరుని కాలు తప్పించి అతడిని కాపాడటానికి ఒక వ్యక్తి పోను వారం రాత్రి శతధా ప్రయత్నించాడు. చివరకు కొచ్చిసి నుంచి కోయంబతూర్ వెళ్లే ఎక్స్‌ప్రెస్‌క్రింద పడి ఇరువురు మరణించారు.

కర్నూలులో కంటి అస్పత్రికి ప్రారంభోత్సవం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎ. మదన్‌మోహన్, వైద్య, ఆరోగ్య సేవల కార్యదర్శి శ్రీ గోపాల కృష్ణన్, ప్రముఖ నేత్రవైద్యుడు డాక్టర్ శివారెడ్డికూడా ఈ ఫోటోలో ఉన్నారు.

భారత్-పాకిస్తాన్ సత్సంబంధాల వృద్ధికి అమెరికా తోడ్పాటు

న్యూఢిల్లీ, జూన్ 10 : జూలై 29న వాషింగ్టన్‌లో అమెరికా అధ్యక్షుడు రీగన్‌తో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి జరపనున్న సమావేశం మన సంబంధాలను సుస్థిరం చేయడానికి, ప్రజాస్వామ్యం పట్ల, ఉభయులకు అంగీకారప్రదమయిన ఉమ్మడి విలువల పట్ల కట్టుబాట్లను వ్యక్తం చేస్తూ, సుహృద్భావంతో, నిర్మొహమాటంగా చర్చలు జరపడానికి అవకాశం కల్పిస్తుందని, భారత్‌లో అమెరికా రాయబారి హారజ్.బర్నేస్ నేడిక్కడ పేర్కొన్నారు.

శ్రీ బర్న్స్ నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

పాకిస్తాన్‌కు ఎఫ్—16 విమానాలు ఇతర ఆధునిక ఆయుధాల సప్లయిని గురించి, భారత్ పట్ల రీగన్ ప్రభుత్వం వైఖరిని గురించి తారాపూర్‌కు అణు ఇంధనం, దవుత్ పాక్షిక ఆర్థిక సంబంధాలను గురించి అయినను ప్రశ్నించడం జరిగింది.

ఎఫ్. 16 విమానాలతో సహా పాకిస్తాన్‌కు అమెరికా సహాయం ప్రయోజనాన్ని ఆసియాన్‌పై సోవియెట్ దండయాత్ర, ఆక్రమణను దృష్టిలో ఉంచుకుని చూడాలని శ్రీ బర్నేస్ అన్నారు.

తాము సహాయం చేయడంలో ఉద్దేశం యిదేనని పాకిస్తాన్‌కు విస్పష్టంగా చెప్పామని, పాకిస్తాన్ ఈ విషయం అవగాహన చేసుకోగలదని తాము ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

ఇతర ప్రయోజనాల కోసం పాకిస్తాన్ ఈ ఆయుధాలు వాడదని అమెరికాకునమ్మకం ఏమిటని ప్రశ్నించగా, అమెరికా, పాకిస్తాన్‌ల మధ్య గల మంచి అవగాహన ఈ హామీ ఇస్తుందని, సంబంధాలు బాగా లేకపోతే వ్రాత మూలక ఒప్పందాల వల్లనైనా మౌఖికమైన హామీల వల్లనైనా అంతగా ప్రయోజనం ఉండదని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ఇప్పుడు ఎదుర్కొంటున్న సమస్యల దృష్ట్యా, ఆ దేశంలో మంచి సంబంధాలు నెలకొల్పుకొనే విషయంలో కేంద్రీకరించడానికి అమెరికా ప్రయత్నిస్తోందని పాకిస్తాన్ తన సమస్యలను ఎదుర్కొనేందుకు సైనికంగానే కాక తగు మోతాదులో ఆర్థిక సహాయానికి కూడా హామీ యివ్వడం జరిగిందని ఆయన అన్నారు.

అమెరికా విధానం పాకిస్తాన్ వైపు మొగ్గలేదా? అని భారత్ పాత్రపై అమెరికా ఏమనుకుంటోందని శ్రీ బర్నేస్‌ను ప్రశ్నించగా, ఒండొరుల పట్ల సమస్యలు కలిగి ఉన్న భారత్—పాకిస్తాన్‌లు రెండింటితోను మంచి సంబంధాలు ఏర్పరచుకోడానికి అమెరికా ప్రయత్నిస్తోందని ఆయన సమాధానమిచ్చారు.

ఈ ప్రాంతంలో వీలయినంత మేరకు తన వలుకుబడిని చూపి సుస్థిరతను కల్పించడానికి అమెరికా ప్రయత్నిస్తోందని అమెరికా వైఖరి దోహదకరం కాదని ఇతరులు అనుకుంటూ ఉండవచ్చునని ఆయన అన్నారు.

"ఈ ప్రాంతంలో భారత్ పాత్రను ఎవరూ విస్మరించజాలరు. భారత్ పరిమాణం, ఆర్థిక శక్తి, ఇతర సామర్థ్యాల దృష్ట్యా మేము ఆ దేశం ప్రాముఖ్యతను అవగాహన చేసుకోవగలం. అదే సమయంలో చిన్నవైనా, పెద్దవైనా— ఈ ప్రాంతంలోని దేశాలన్నీ ఈ ప్రాంతంలో శాంతి సుస్థిరతలకు దోహదపడే విధంగా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని మేము ఆశిస్తున్నాము" అని శ్రీ బర్నేస్ అన్నారు.

భారత్, పాకిస్తాన్‌ల మధ్య సుహృద్భావ సంబంధాలను నెలకొల్పడంలో తాము ఏ విధంగా తోడ్పడగలమా? అన్న విషయాన్ని అమెరికా తీవ్రంగా యోచిస్తోందని అయితే ఆ దేశాలు చేయగలదానికైనా ప్రధానంగా ఈ సమస్య ఆధారపడి ఉందని ఆయన వివరించారు.

నిర్బంధ సంధి లేక సంయుక్త వంఘం వంటి ప్రతిపాదనలతో భారత్, పాకిస్తాన్‌ల మధ్య చర్చలు కొనసాగడానికి ప్రస్తుతం జరుగుతున్న ప్రయత్నాల పట్ల ఆయన హర్షం తెలిపారు. వచ్చేళ్ల క్రితం సిమ్లా ఒప్పందం కింద భారత, పాకిస్తాన్‌లు తీసుకున్న చర్యలకొంతఫలితాన్ని యిచ్చాయని, బయటపడ్డమైన మేము కోరితే సహాయపడడానికి సిద్ధమేనని, కాని మనలకు బాధ్యత ఆదేశాల పైనే ఉందని ఆయన అన్నారు.

శ్రీమతి గాంధి అమెరికా పర్యటన గురించి ఆయన ప్రస్తావిస్తూ ఈ పర్యటనకు సంబంధించినవివరాలురూపొందించబడుతున్నాయి అని అన్నారు. జూలై 28 వ తేదీ సాయంత్రం శ్రీమతి గాంధి వాషింగ్టన్ చేరుకుంటారని 29న అధ్యక్షుడు రీగన్‌తో చర్చలు జరుపుతారని, మరునాడు సీనియర్ అధికారులతోను, పార్లమెంటు సభ్యులతోను చర్చిస్తారని, పత్రికా గోష్ఠిలో పాల్గొంటారని ఆయన చెప్పారు.

శ్రీమతి గాంధి, రీగన్ మధ్య చర్చలకు అజెండా ఇంకా తయారు చేస్తున్నారని, అంతర్జాతీయ శాంతి, సుస్థిర చర్చకు వచ్చే ప్రధానాంశం కాగలదని ఆయన తెలిపారు.

"ఈ ఇద్దరు నాయకులు ఈ సమస్యపై కాన్‌కన్‌లో చర్చించారు. అప్పుడు ఈ సమస్యలపై సాధించబడిన ప్రగతిని వీరు సమీక్షిస్తారు" అని ఆయన అన్నారు.

నిబంధోద్యమం, 77 దేశాల సంఘం వంటి సంస్థలలో భారత్ కీలకపాత్ర వహిస్తోందని, అందువల్ల భారత అభిప్రాయాలు చాలా ప్రయోజనకరమయినవి, ప్రధానమైనవి కాగలవని శ్రీ బర్న్స్ అన్నారు. అలాగే అమెరికా నిర్వహిస్తున్న కీలక పాత్ర దృష్ట్యా ఆయుధాల తగ్గింపు నుంచి వివిధ సమస్యలపై మా అభిప్రాయాలు తెలుసుకోవడం శ్రీమతి గాంధికి ప్రయోజనకరం కాగలదని ఆయన అన్నారు.

కొమర్రాజు పై సిద్ధాంత గ్రంథానికి పి. హెచ్. డి.

హైదరాబాదు, జూన్ 10.

స్వర్గీయ కొమర్రాజు వెంకట లక్ష్మణరావు తెలుగు భాషాభివృద్ధికి చేసిన సేవపై శ్రీ పి. మదుసూదన రావు సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగులో పి హెచ్ డి. పట్టం ప్రసాదించింది.

కాకినాడలో గోదావరి ఎరువుల ఫాక్టరీ స్థాపన

కాకినాడ, జూన్ 10 :

కాకినాడలో గోదావరి ఎరువుల ఫాక్టరీ తప్పకుండా నెలకొల్పబడుతుంది కేంద్ర ఎలక్ట్రానిక్స్ శాఖ ఉపమంత్రి డా. ఎం. ఎస్. పంజీపరావు ఇక్కడ చెప్పారు.

ఈ ఫాక్టరీకి లైసెన్సు కుగాను పరిసరాల మండలి అవుడే ఆమోదం తెలియజేసిందన్నారు.

టీవీలో ఈరోజు

విజ్ఞాన సంచిక "పగడాల దీవులు" రెండోభాగం, పాలు — చేలు, ఇళ్లకు రోగాలు వస్తే ఏం చేయాలి, శ్రీరంగం. భాగ్యదర్శిని.

పౌరోహిత్యంలో హరిజనులకు శిక్షణ

తిరుపతి, జూన్ 10 : వేద మంత్రాల సారాన్ని, హిందూ ధర్మ స్వరూపాన్ని హరిజనులకు అందుబాటులోనికి తీసుకరావాలని హరిజనుల హిందూ ధర్మశిక్షణ కార్యక్రమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం (హిందూ ధర్మరక్షణ సంస్థ) వారు సజాతీయ ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని 16 జిల్లాల నుండి సుమారు 100 మంది ఈ శిక్షణా శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

సుప్రభాతం, వివిధ దేవతా ప్రార్థనలు, భగవద్గీత గురించి, వాటి వాటి ప్రత్యేకతలు, పౌరోహిత్య కార్యక్రమాలు, తదితర అంశాలన్నీ సమగ్రంగా ఈ శిబిరంలో శిక్షణ నిచ్చారు.

ఇవి కేవలం బోధించడమే కాక, ఆచరింపచేయడం కూడా ఈ శిక్షణలో ఒక విశేషం. దేవాలయాలలోని అర్చకత్వ విధానాలలో కూడా శిక్షణ నిచ్చారు.

ఆసనాలను యువకులకు, యోగాభ్యాసాన్ని పెద్దలకు, సమగ్ర వివరణతో బోధించి ఆచరింపచేశారు.

ప్రధానంగా హిందూ ధర్మ విశిష్టతను హిందూజీవన విధానం అవసరతను వీరికి తెలియ జెప్పడం కూడా వివిధ పురాణం, చరిత్రాత్మక గాథలలోని దృష్టాంతాలను వివరించడం, చర్చా కార్యక్రమాలు, ప్రముఖులు చేత ప్రవచనాలు నిర్వహించడం జరిగింది.

ఈ శిక్షణా శిబిరంలో హరిజన వాడలలోని 'దాసరి' లు ప్రధానంగా పాల్గొన్నారు.

మరొక అరు మాసములలోగా ప్రతి జిల్లానుండి 100 మంది వంతున, మొత్తం 2000 మందికి తక్కువకాకుండా హరిజనులకు జిల్లాల వారీగా ఇదేరకమైన శిక్షణా శిబిరాలను నిర్వహిస్తారు.

బిర్లా ఏర్పాటు చేస్తున్న "జన కల్యాణ ట్రస్టు" తిరుమల తిరుపతి దేవస్థానం తదితర సజాతీయ సంస్థల 'సహకారంతో ఇటువంటి శిక్షణా శిబిరాలను నిర్వహించటం జరుగుతుందని, ఇంతవరకూ ఏ పీఠాధిపతులూ వెళ్లలేని మారుమూల ప్రాంతాలకు సైతం హిందూధర్మ ప్రచార కార్యక్రమాన్ని విస్తరింప చేయడం ఈ శిబిర లక్ష్యమని ముగింపు సభలో విశ్వ హిందూ పరిషత్ సంఘటనా కార్యదర్శి శ్రీ కాండ్ల సత్యనారాయణ చెప్పారు.

దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వివిధ ధార్మిక సంస్థల సహకారంతో హిందూ ధర్మ ప్రచారానికి దేవస్థానం కృషి చేస్తుందని ఆయన చెప్పారు.

పినాకిని గ్రామీణ బ్యాంకు

పెన్నార్ నదీ తీరంలో
సౌభాగ్య సంపదలకు నిలయం

కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి
శ్రీ ప్రణాబ్ ముఖర్జీ
1982 జూన్ 11 న ఉ॥ 9.30 గంటలకు
నెల్లూరులో
బ్యాంకురు ప్రారంభోత్సవం చేస్తారు.
ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్
అధ్యక్షత వహిస్తారు.

ఆర్థిక, సమాచార శాఖల మంత్రి
శ్రీ కోన ప్రభాకరరావు,
రెవిన్యూ, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి
శ్రీ ఎస్. జనార్దనరెడ్డి,
సహకార శాఖ మంత్రి
శ్రీ ఎస్. అమర్‌నాథరెడ్డి,
మార్కెటింగు శాఖ మంత్రి
శ్రీ పాలడుగు వెంకట్రావ్,
కోస్తాంధ్ర ప్రణాళికాభివృద్ధి సంఘం అధ్యక్షులు
శ్రీ పి. రామచంద్రారెడ్డి
ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

వి. కె. శ్రీనివాసన్, ఐ.ఎ.ఎస్.
కమిషనర్,
(సంస్థాగత ఆర్థిక సహాయం)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

సిండికేట్ బ్యాంకు
(ప్రతిపాదకులు)

DIPR No. 094/Advt./C2/82

జూనియర్ కళాశాల, వెలుగోడు, కర్నూలు జిల్లా.

పై కళాశాలయందు ఈ క్రింది గ్రూపులకు అడ్మిషను కలదు.
M.P.C, Bi.P.C, C.E.C, H.E.C,
ప్రత్యేకతలు: 1. ఆత్యుత్తమ శిక్షణ, 2. వ్యక్తిగత శ్రద్ధ
3. చక్కని హాస్టలు వసతులు
4. గ్రామీణ వాతావరణము
రు. 2—00 లు ఎం. ఓ. ద్వారాగాని లేక వ్యయముగా గాని చెల్లించి అప్లికేషను పొందవచ్చును.

రాయసం రత్నస్వామి,
ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్.

రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్
విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టు

కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్, 2 వ అంతస్తు,
ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. కాంప్లెక్స్, విశాఖపట్నం—530 020

Telephone - 64370 (10 lines)
Telegrams-"VISTFFL"
Telex - No. 0495 334, 284

టెండరు నోటీసు నెం. V.S.P. 15 ఆఫ్ 1982-83 తేది 4-6-82

ఈదిగువ తెలియపరచునటువంటి మరియు ఇదే పరిమాణముగల పనులను నిర్వహించుటలో అనుభవముకలిగిన తగిన తరగతులకు చెందిన కంట్రాక్టరులు, భారతప్రభుత్వ యాజమాన్య సంస్థలు మరియు ప్రసిద్ధసంస్థలనుండి నిర్ణీతఫారముల సీలు వేసిన అయిటం రేట్లు టెండర్లు కోరబడుచున్నవి. టెండరులు తెరచు తేదీన సా. 3—00గంటలవరకు టెండరులు కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంటులో స్వీకరించి అదేరోజు సా. 3—00 గంటలకు హాజరైన టెండర్ల సమక్షములో తెరవబడును.

వ. నెం.	పని పేరు	ధరావతు డిపాజిట్	టెండరు డాక్యుమెంట్ వెల	పూర్తిచేయ వలసిన గడువు	టెండరు తెరచు తేదీ
1)	విశాఖపట్నం స్టీలుప్లాంటు కన్‌స్ట్రక్షన్‌యార్డు సమీపంలో సీడ్ డ్రయిన్ మరియు బాక్స్ డ్రెయిన్ నిర్మించుట. (Spec No VSP/C-27-001)	టెండరు విలువలో 1%(ఒక శాతం)	రు. 51లు (యాభైఒక్క రూ.లుమాత్రం)	6 (ఆరు) మాసములు	24.6.82
2)	విశాఖపట్నం స్టీల్ ప్లాంటు— కాంపస్ అభివృద్ధిలో వాటర్ సిస్టమ్స్ నిర్మాణము. (Spec. No VSP/C-50)	—డిటో—	రు. 25 (ఇరవైయైదు రూపాయలుమాత్రం)	4(నాలుగు) మాసములు	—డిటో—

టెండరు డాక్యుమెంట్లు (ఇతరులకుమార్చుకోవలెను) కన్‌స్ట్రక్షన్‌డిపార్ట్‌మెంటునుంచి 9—6—82నుంచి ఆఫీసు పనివేళలలో పొందవచ్చును. ఇందు నిమిత్తము రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్, విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టు పేర్న విశాఖపట్నంలో ఏదేని షెడ్యూలు బ్యాంకుపై డ్రాచేసిన అకౌంట్ పే యీ డిమాండుడ్రాఫ్టుగాని లేదా అసిస్టెంట్ మేనేజర్ (ఫైనాన్స్) రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్‌లిమిటెడ్, విశాఖపట్నం స్టీల్‌ప్రాజెక్టు వారికి టెండరు డాక్యుమెంటు ఖరీదు చెల్లించి క్యాష్‌రసీదు జతపరచిన దరఖాస్తు ఫారములు రెండు ప్రతులు దాఖలు చేసి పొందవచ్చును.

పోస్టుద్వారా టెండరుఫారంకోసం అభ్యర్థనలతో అదనంగా రు. 15(పదిహేను రూపాయలుమాత్రం) చెల్లించివుండు అని పరిశీలించబడుతుంది. అట్టి ఉత్తరాలు రెండు ప్రతులను డిప్యూటీ చీఫ్‌ఇంజినీర్ (కాంట్రాక్ట్స్) రాష్ట్రీయ ఇస్పాట్‌నిగమ్ లిమిటెడ్,విశాఖపట్నం స్టీల్‌ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్‌డిపార్ట్‌మెంట్‌వారికి పై అడ్రసుకు పంపవలెను. పోస్టులో టెండరుడాక్యుమెంట్లు పంపినప్పుడు అని తెలపకపోయినను, ఆలస్యంగా చేరినను, రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్, విశాఖపట్నంకు ఎంతమాత్రం బాధ్యత లేదు.

టెండర్లు స్వీకరించులేదీ అపాధారణమైన సెలవులోజు అయినప్పుడు ఆ మరునటి పనిరోజు సా. 3—00 గంటల వరకు స్వీకరించి అదేరోజున సా. 3—30 గంటలకు తెరువబడును.

నిర్ణీతపారములో టెండర్లు సీలువేసినకవరులో కవరుపై న పనిపేరును,వారి అందునిమిత్తం ఉంచబడిన టెండరుపెట్టెలో పడవేయవలెను. టెండరులు రిజిష్టరుపోస్టులోకూడా డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ (కాంట్రాక్ట్స్) కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్ రాష్ట్రీయ ఇస్పాట్‌నిగమ్ లిమిటెడ్, విశాఖపట్నం స్టీలు ప్రాజెక్టు పై అడ్రసుకు పంపవచ్చును. టెండరులు రిజిష్టరు పోస్టుద్వారా కూడా డిప్యూటీ ఇంజినీర్ (కాంట్రాక్ట్స్) కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్, రాష్ట్రీయఇస్పాట్‌నిగమ్ లిమిటెడ్, విశాఖపట్నం స్టీలు ప్రాజెక్టుపై చిరునామాకు పంపవచ్చును. ఆలస్యంగా అందిన టెండరులు పరిశీలించకుండా నిరాకరించబడును.

టెండరుడాక్యుమెంటు విలువ వాపసు చేయకనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించుటకులేక ఏదేని టెండరు పూర్తిగా లేక పాక్షికంగా అంగీకరించుటకు లేదా టెండర్లు తీసుకొను ప్రతిపాదనలను ఏ సమయములోనైనా వివారమించుకొనే హక్కు టెండరు డాక్యుమెంట్లఖరీదు కూడా తిరిగి ఇవ్వకుండా ఉండే హక్కు రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్, విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టు రిజర్వు చేసుకొని ఉన్నది.

వనితలకి మంచి అవకాశం!

జంట నగరాలలో

వనితల సమస్యలు

హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో వనితా లోకం ఎన్నో రకాల సమస్యలు ఎదురు కుంటోంది.

వీటిని నలుగురి దృష్టికి తీసుకువస్తే అవి పరిష్కారం అయ్యే అవకాశాలు అధికం అవుతాయి.

ఇప్పటికే ఆంధ్రపత్రికలో వనితావాణి, విద్యారంగం —నేటి సమస్య, నూగారి సమస్య వంటి శీర్షికలద్వారా ఎన్నో రకాల సమస్యలకి చర్చావేదికలు ఏర్పాటు చేశాము.

దాదాపు ఇరవయి లక్షల జనాభా గల జంట నగరాలలో నివసించే వనితల కోసం ఒక ప్రత్యేకమైన శీర్షిక ప్రారంభిస్తే బాగా ఉంటుందని **జంట నగరాలలో వనితాలోకం సమస్యలు** అన్న శీర్షికని మొదలు పెట్టాము.

ఈ కొత్త శీర్షిక హైదరాబాదు, సికింద్రాబాదులలో నివసించే వనితలకి మాత్రం పరిమితం అయి ఉంటుంది.

జంట నగరాలలో వనితలు ఎన్నో సమస్యలు ఎదురుకుంటున్నారు.

ఏ సమస్యని గురించి అయినా సరే వనితలు తమకు తోచినది రాసంపాలని మా కోరిక.

రచనలు 500 నుంచి 1000 అక్షరాల దాకా ఉంటే బాగా ఉంటుంది. ఇంతకు మించిన వాటిని వెయ్యటం కష్టం.

రాజధానిలోని వనితా లోకం ఈ కొత్త శీర్షికలో ఉత్సాహంతో పాలుగొని దానిని విజయవంతం చేయగలరని ఆశిస్తున్నాము.

ప్రచురించిన ప్రతి రచనకీ రు. 20 లు పారితోషికం పంపుతాము.

రచయిత్రులు తమ రచనలతో తమ ఫోటోలు కూడా పంపితే గనుక లో బాటు వాటిని వెయ్యగలము. ఫోటోకి వెనుక రచయిత్రి సంతకం ఉండాలి.

నిబంధనలు:

★ రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే, కాగితానికి ఒక వైపు మాత్రమే సిరాతో రాసి ఉండాలి.

★ రచనలు సంపాదకుడు, ఆంధ్రపత్రిక,బషీర్‌బాగ్,హైదరాబాదు—29కి పంపాలి. వ్యక్తుల పేర పంపరాదు.

★ రచనలతో బాటు తమ స్వంత చిరునామా, తగు మాత్రం పోస్టేజీ కలిగిన కవరును జతపరచినవారికి ప్రచురణకి స్వీకరింపబడని రచనలూ, ఫోటోలూ తిప్పి పంపగలము.

★ తాది నిర్ణయాలూ సంపాదకునివే. ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపటానికి వీలు ఉండదు.

★ రచనలు పంపే కవరు మీద స్పష్టంగా "జంట నగరాలలో వనితాలోకం సమస్యలు" అని రాసి ఉండాలి.

★ ప్రతి రచనతోనూ ఈ క్రింది కూపను జతపరచాలి. కూపను జతపరచని రచనలు ప్రచురణకి పరిశీలించడం జరుగదు. వాటి ప్రతిమీద సంపూర్ణం రచయిత్రి పేరు, పూర్తి చిరునామా రాసి ఉండాలి.

పేరు _____
పూర్తి చిరునామా _____
_____
_____
_____
తా. వ. వ.



కదిరిలో నిర్మించిన భారీ నీటి వడపోత కేంద్రము

కదిరిలో భారీ నీటి వడపోత కేంద్రం నిర్మాణం

కదిరి, జూన్ 10 :

కదిరి మునిసిపాలిటీలో నిర్మించిన భారీ తరహా నీటి వడపోత కేంద్రాన్ని, నీటిమండి ఫ్లోరిన్ తొలగించే యంత్రాన్ని ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల కమిషనర్ శ్రీ వి. నారాయణరావు అనంతపురం జిల్లా కలెక్టరు శ్రీ యస్. లక్ష్మీనారాయణ ఇటీలల సందర్శించి యంత్రపు పనితీరు, నీటి సరఫరా గూర్చి వివరాలు చూశారు.

కదిరి పరిసర ప్రాంతాల్లోనున్న త్రాగునీటిలో 3 5 శాతమునుండి 6.1 శాతమువరకు ఫ్లోరిన్ అనబడే విషం ఉన్నందున అది మానవ ఆరోగ్యానికి హానికరమైనందున త్రాగు నీటిలో దాన్ని తగ్గించుటకై ఇక్కడ వడపోత యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. నాగపూర్‌లోని జాతీయ పరిశోధన సంస్థ వారిచే అంతర్జాతీయ నిపుణుల సహకారంతో రూపొందించబడిన ప్రత్యేక భారీ తరహా ఫ్లోరిన్ వడపోత యంత్రాన్ని కదిరి మునిసిపాలిటీకి కేటాయించడం జరిగింది. పట్టణానికి రోజు 1 కి కావలసిన 5 లక్షల గ్యాలన్ల నీటిని యంత్రం వడపోసి అందులోనుండి ఫ్లోరిన్ తొలగించగలదు. వడపోతకు ముందుగా నీటిలో వటికి ద్రావణం కలపవలసి వుంటుంది. వడపోతయ్యే అప్పుడు గ్యాలను 1 కి మూడు పైసల చొప్పున తేలికే.

కదిరి మునిసిపాలిటీ వాటర్‌వర్క్సుకి రు. 22 లక్షలు ఫ్లోరిన్ వడపోత యంత్రానికి ఈ 3 65 లక్షలు వ్యయమయినవి, పారిశుద్ధ్య నీటి పరఫరాకై మునిసిపాలిటికి సాలీనా రు. 7 లక్షలు ఖర్చు అవుతుందని, రు. 3.7 లక్షల అంచనాతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం చురుకుగా సాగుతున్నదని. అయితే నీరు మాత్రము 1½ సం. మండి వడపోత యంత్రంమండి నేరుగా ప్రజలకు అందివ్వబడుచున్నదని ముని సిపల్ చేర్మన్ శ్రీ ఎ. సి. రసూల్ పేర్కొన్నారు. కదిరి మునిసిపాలిటీలో ప్రస్తుతం మంచినీటి సమస్యలేదని. అదనపు నీటి సౌలభ్యానికై మరొక బావి కూడా త్రవ్విస్తున్నామని ఆయన తెలిపారు. మునిసిపాలిటీలో నీటిధరల కొరతపై అయిదవివాదాంశాన్ని స్థగించేశారు.

రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్
విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టు

కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్, 2 వ అంతస్తు,
ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. కాంప్లెక్స్, విశాఖపట్నం—530 020

Telephone - 64370 (10 lines)
Telegrams-"VISTFFL"
Telex - No. 0495 334, 284

టెండరు నోటీసు నెం. V.S.P. 15 ఆఫ్ 1982-83 తేది 4-6-82

ఈదిగువ తెలియపరచునటువంటి మరియు ఇదే పరిమాణముగల పనులను నిర్వహించుటలో అనుభవముకలిగిన తగిన తరగతులకు చెందిన కంట్రాక్టరులు, భారతప్రభుత్వ యాజమాన్య సంస్థలు మరియు ప్రసిద్ధసంస్థలనుండి నిర్ణీతఫారముల సీలు వేసిన అయిటం రేట్లు టెండర్లు కోరబడుచున్నవి. టెండరులు తెరచు తేదీన సా. 3—00గంటలవరకు టెండరులు కన్‌స్ట్రక్షన్ డిపార్

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

శ్రీ లక్ష్మీ నిలయం — ప్యారడైజ్
ఈరుకొక్కడు — కోదండ్రా 70, శోభన రీగల్
యమగోల — సత్యం 70
విద్యాలవారి కయ్యాలు — అనంత్
జస్టిస్ చౌదరి — తారకరామా, రాజేశ్వర్.
కలహాల కాపురం — సుదర్శన్ 35,
బాలగు సంధ్యాలాట — దేవి 70, అంజలి
ఇంట్లో రామయ్య—
వీధిలో కృష్ణయ్య — శాంతి,
విష్ణుపరాక్రమం — సంధ్య 70,
అదివిరాముడు — సంగం
పేదగాడు — స్వామిటాకీస్
శ్రీకృష్ణావతారం — సరస్వతి
కలియుగ పాండవులు — సాగర్
తండ్రికొడుకుల సవాలు—సుదర్శన్ 70 శేషమహల్ కిమురి
శుభలేఖ — సంధ్య 35, అలంకార్, మీరాడీలక్స్ శ్రీదేవి, శోభన
రాధమ్మ మొగుడు — వెంకటేశ్వర, మీరా, తిరుపతి. చిత్రాణి

హిందీ:

రాజ్‌పుత్ — పరమేశ్వరి, జమ్మూద్, సిమర్, తిరుపతి, పటరాజ్, సుధా 35.
బదలే కి ఆగ్ — ప్రభాత్ 70 మీరా, విక్రాంతి, అల్కా, ఆనంద్.
నాగిన్ — శ్రీరమణ
త్రిశూల్ — మినిపాలెస్
దూరి కా దూర్ — లత
దోనే ప్యారీ కా — సత్య
నయా హాలాలి — మహేశ్వరి, మంజు సురాజ్
షాకిన్ — వర్ హీరో 70
అంగూరి — నవ్ రంగ్
దేశ్ ప్రేమీ—వెంకటరమణ — 70
నసీబ్ తేరా నసీబ్ — రాయల్,
ఉమ్రావ్ జాన్ — దిలీప్
యారానా — యశోధర్ 70
హాత్ కి సఫాయి — అశోక్
ఖోటా పైసా — జమ్మూద్
రజియా — రాజాడీలక్స్
లవ్‌గన్ కి కాలి — రామకృష్ణ 35
అశాంతి — రామకృష్ణ 70, ప్రభాత్ 35, ప్రశాంత్, అశ్వ, స్కైలైన్, అంబ, గౌరి
మజ్దూర్ జిందాబాద్ — పద్మావతి
హమ్ నే జన్‌కర్ కౌన్ — నవోదయ్
ఉస్తాది ఉస్తాద్ సే — సుభాష్

ఇంగ్లీషు:

ది మాన్ విత్ ది గోల్డెన్ గన్ — అమరావతి (ప్రతి రాత్రి 9—15 గం.)
రాకీ — సత్య 35
జులిదాన్ — టివోలి
సూపర్‌మాన్ II — సంతోష్-70
విస్ట్ అప్ ఫ్యూరీ — కళాధర్
ఐ లవ్ యు — లెట్ హవుస్
ఐ యామ్ ఫార్ హిప్పోపొటమస్— ప్లాజా
డెలాప్పింగ్ — శ్రీనివాస-35
కిల్లర్ స్పై 009 — లిబర్టీ
కేట్ ప్రమ్ టెంపర్ స్పేస్— అమరావతి
ది మాన్ విత్ బోగర్ట్ ఫేస్ — స్టెర్లింగ్ 35
జస్టీలవ్ — షాహిన్
జాస్ — సంగీత్ (3.45)
ది బుటర్‌ఫ్లైస్ — సంగీత (1.45 P.M.)

ఉదయం సినిమాలు

తెలుగు:

తలియుగ పాండవులు—సంధ్య70 మినర్వా.
అండమాన్ —
అమ్మాయి — మనోహర్
మానవుడు దానవుడు — కిల్పన
గుడిగంటలు — పద్మావతి
జయభేరి — అంబ 0
శ్రీ లక్ష్మీనిలయం — సంధ్య 70
పట్నం మొగుడు
పల్లెటూరి పేళ్ళాం — వెంకటరమణ 70
ఈరుకొక్కడు — సుదర్శన్ 0, రాజేశ్వర్
రంగూన్ రౌడీ — దేవి 70, సత్య
బందిపోటుసింహం — పారడైజ్
మువలోడికి దనరా వండుగ — కిశోర్
ఇంట్లో రామయ్య—
వీధిలో కృష్ణయ్య — లత
గృహప్రవేశం — సంగం, అంజలి, నర్తకి.
తలేతమ్ముడు — శాంతి
మల్లెనందిరి — సుదర్శన్ 35
దేవదాసు మళ్ళీ పుట్టాడు — సుభాష్
ప్రేమాభిషేకం — శ్రీనివాస35
బాలనాగమ్మ — అలంకార్
దొంగల దోపిడి — బసంత్
జై సంతోషి మాత — సంధ్య 35, అమరావతి
మగాడు — విక్రాంతి
సెక్రటరీ — సత్యం 70
డా॥ చక్రవర్తి — కోదండ్రా 70

హిందీ:

మజ్దూర్ జిందాబాద్ — నవరంగ్, సంగీత్
జై సంతోషిమా — మహేశ్వర్ 70
అజనబీ — జమ్మూద్
ఏక్ బార్ ఫిర్ — ఆనంద్
చంబలి కి రాణి — మీరా డీలక్స్
ఆంఖియోంకే జరూరోంనీ — సంగీత్
దో అవుర్ దో పాంచ్ — ప్రశాంత్
బాబార్ — సంతోష్ 70, నటరాజ్
అంగూర్ — మంజు
పాయల్ కి ఝంకార్ — దిలీప్
జీవన్‌ధారా — రాయల్
అర్మాన్ — నవ్య
ఘుబుండీ — అశోక్
అనంధ్ — వర్ హీరో 70
అనురాగ్ — నవరంగ్
మిలన్ — గోకుల్
మేరాగావ్ మేరాదేశ్ — లిబర్టీ
చేతన — ప్రభాత్ 35
బళుళ భగత్ — ప్రభాత్ 70

తమిళం:

వడుమెయిన్ విరం శివప్పు—ఆనంద్
అమర కావియం — ప్లాజా

అంతపెద్ద హోటలుముందు యింత చిన్న డ్రయినేజీ 'గొయ్యి' వుంటే ఏం? అనుకోకండి... అదో అక్కడున్న ఆటోరిక్షా ప్రయాణీకులతోనహా అందులో దిగడిందంటే మరిలేవదు....విజయవాడలో యిలాంటి గోతులు "కప్పే" నాథుడే లేడా?

'తెలుగు దేశం'కు ప్రత్యేక గుర్తు తిరస్కృతి

హైదరాబాదు, జూన్ 10:

వచ్చే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీకి "త్రాసు" ను ఎన్నికల గుర్తుగా కేటాయించాలని తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ యన్. టి. రామారావు చేసిన విజ్ఞప్తిని ఎన్నికల కమిషన్ తిరస్కరించింది. తెలుగు దేశం పార్టీ ఒక పత్రికా ప్రకటనలో ఈ విషయం తెలిపింది.

అయితే తెలుగు దేశం పార్టీ అభ్యర్థులు వ్యక్తిగతంగా "త్రాసు" గుర్తు కోసం, దరఖాస్తు చేసుకోవచ్చునని ఎన్నికల కమిషన్ సూచించింది.

ఎన్నికలో ఇంతకుముందు పార్టీ పని కొత్తపార్టీకి ప్రత్యేకించి ఎన్నికల గుర్తు కేటాయించడానికి ప్రస్తుతం అమల్లో వున్న నిబంధనలు అనుమతించవు. ఈ విషయం ఎన్నికల కమీషన్ తెలుగుదేశం అధ్యక్షుడికి త్రాసిన లేఖలో తెలిపింది.

తప్పెవరిది?

హైదరాబాద్, జూన్ 10:

విద్యుచ్ఛక్తిలో వోల్టేజి కారణంగా రిఫ్రిజిరేషన్ ఇతర కార్యకలాపాలకు అంతరాయం కలిగినట్లు పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

మా తప్పు ఏమీ లేదంటూ బుధవారం నాడు విద్యుచ్ఛక్తి బోర్డు సిటీ సర్కిల్ యస్.ఇ. ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. గ్రిడ్ సిస్టమ్‌లో కొన్ని సమస్యల వల్ల వోల్టేజి తక్కువగా వున్నమాట నిజమని, అయితే ఈ సమస్య అధిగమించేందుకు తమ ట్రాన్స్ ఫార్మర్ల టాప్‌రెజ్ చేయవలసిందిగా పాడి సంస్థకు సలహా ఇచ్చామని, ఈ సలహా పాటిస్తే ఇబ్బంది వుండేది కాదని యస్.ఇ. అన్నారు.

అడిగిన వెంటనే టెలిఫోను

మద్రాసు, జూన్ 10:

ఈ దశాబ్దాంతానికి అడిగిందే తడవుగా టెలిఫోన్ సంపాదించగలవని ఆశించవచ్చు. కమ్యూనికేషన్ల ఉపమంత్రి శ్రీ వి. ఎన్. పాటిల్ ఈ మాట అన్నారు.

1990 నాటికి ఇప్పుడున్న 25 లక్షల లైన్లకు అదనంగా మరో 50 లక్షల లైన్లు చేర్చే కార్యక్రమం ఒక దానిని తమశాఖ రూపొందించిందని మంత్రి విలేకరులకు చెప్పారు. ఈ యేడాది 3 లక్షల టెలిఫోన్ లైనును 1985 నాటికి మరో 14 లక్షల లైన్లను అదనంగా చేర్చడం జరుగుతుందని ఆయన చెప్పారు.

దేశంలో ఇప్పుడు వెయ్యిమంది జనాభాకు 5 లైన్లు ఉండగా 1990 నాటికి ఇది పదిలైన్లకు పెరుగుతుందని అన్నారు. పంపిన్నదేశాలలోకన్నా ఇది కూడా చాలా తక్కువే కాగలదని చెప్పారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల!

'అశాంతి'

టా. రజేష్ ఖన్నా, జీతేంద్ర, పర్వీన్ బాబి, పద్మినీ అజ్మీ, మిథున్ చక్రవర్తి.

రామకృష్ణ 70mm
ప్రభాత్ 35mm
ప్రశాంత్ ఆషా
అంబ స్కైలైన్ గౌరీ

నేడు, రేపు & ఆదివారం 4 ఆటలు: 11.30 2.45 6.00 9.00

విగా సీట్లు ముందుగా రిజర్వ్ చేసుకోండి.

— శ్రీ శివశక్తి ఎంటర్‌ప్రైజెస్ రిలీజ్

నేడే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల!

నేటి నుండి 13 వ తేది ఆదివారం వరకు రోజూ 4 ఆటలు:
11—15 2—30 6—00 9—00
అలంకార్, మీరా డీలక్స్: 11.00 2.00 6.00 9.00
శ్రీదేవి, శోభన: 11—45 2—45 6—30 9—30

కె.విశ్వనాథ్



సంధ్య 35ఎంఎం అలంకార్ మీరా డీలక్స్
ఎ/సి—హైదరాబాద్ ఎ/సి—సికింద్రాబాద్ ఎ/సి—హైదరాబాద్
శ్రీదేవి ఎ/సి—చిలకలగూడ శోభన—బాలానగర్
నవీన్ అశోక్ (హనుమకొండ) నర్తకి
పరంగల్ (రోజూ ఉదయం ఆటలు) ఏ/సి ఖమ్మం

అడ్వాన్స్ బుకింగ్:— అన్ని థియేటర్లలోను రోజూ ఉ. 11 నుండి 1 గం. వరకు & సా. 4 నుండి 5 గం. వరకు గలదు.

— వైజాం: శ్రీ శాంతికృష్ణా ఫిలింస్ రిలీజ్.

నేడే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల!

శుక్ర, శని, ఆదివారాలలో రోజూ 4 ఆటలు

శ్రీ వినయలక్ష్మీ ప్రొడక్షన్స్ సమర్పించు జెమిని ఆర్ట్ పిక్చర్స్

రాధమ్మ మొగుడు కలర్

దర్శకత్వం: సి.యస్.రావు. నిర్మాత: పాలిశెట్టి రామమోహన్

వెంకటేశ 70ఎంఎం ఎ/సి—హైదరాబాద్ మీరా ఎ/సి—హైదరాబాద్
ఉ. 11—00 2—15 6—00 9—00
తిరుపతి ఎ/సి—చార్మినార్ చిత్రాణి సికింద్రాబాద్
ఉ. 11—45 3—00 6—45 9—45
14—6—82 నుండి లత ఎ/సి—నాంపల్లి (రోజూ ఉ. 11 గంటలకు)
కాకతీయ 35ఎంఎం రాఘవ మహల్
వరంగల్ ఖమ్మం

అడ్వాన్స్ బుకింగ్:— ప్రతి ఆటకు ఒక గంట ముందుగా అన్ని థియేటర్లలోను టిక్కెట్లు ఇవ్వబడును.

నేటి నుండి ఈ క్రింది థియేటర్లలో

విజయవాడ .... శాంతి థియేటర్
గుంటూరు .... శ్రీ విజయ టాకీస్
కాకినాడ .... శ్రీ వెంకటేశ్వర టాకీస్
నెల్లూరు .... మాధవ్ థియేటర్
తెనాలి .... వీనస్ పిక్చర్ ప్యాలెస్‌లో

ప్రతి రోజు 11 గంటల ఆటలకు అమ్మిన టిక్కెట్ల డ్రాలో గెల్చినవారికి ఒక చీరె బహుమతిగా ఇవ్వబడును.

తమ టిక్కెట్ నుక్కలను భద్రపరుచుకోవలెను.



—సత్యమ గోదావరి జిల్లా: ఉషా పిక్చర్స్, ఏలూరు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29.
Editor; S. Radha Krishna. - Phones; 36992, 35861

విడుదలయిన అన్ని కేంద్రాలలో విజయపరంపరలతో

50 వ, రోజు



శ్రీ ప్రతాప్ ఆర్ట్‌ప్రొడక్షన్స్

నిర్మాత కె.రాఘవ
కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
కోడి రామకృష్ణ
మాటలు: పాటలు
గొల్లపూడి మారుతీనారాయణరెడ్డి
సంగీతం: కీరవాణి
ఈవిరాఘవులు యస్.యస్.లాల్
ఎడిటింగ్: కళ:
కె.బాలు కె.యల్.దేవి

PRATAP ADS